





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 154, పేజీలు : 12 వెల : 6.50



అజిత్ వర్గం ఎన్సీపి అధ్యక్షుడుగా సునీల్ తత్కారే 9లో

పెళ్లికాని వారికి పింఛన్: హర్యానాలో కొత్తపథకం


## సత్వరమే అత్యవసర చికిత్సలు

### కొత్త '108' వాహనాలను ప్రారంభించిన సిఎం జగన్

### గ్రామీణ వైద్యసేవలు మరింత విస్తృతం

### ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు పెంపు


సోమవారం అత్యవసర వైద్యసేవల నూతన 108 అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,జులై3 ప్రభాతవార్తప్రతినిధి:**వైద్యఆరోగ్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అత్యంత దగ్గరగా వెళ్తున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. కీలకంగా అత్యవసర సమయాల్లో ప్రాథమిక వైద్యసేవలు అందించడంతో పాటుగా ప్రమాదంలో ఉన్నవారిని 108 సర్వీసులు ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన 108 సర్వీసులను తమ ప్రభుత్వం అత్యంత ఉపయుక్తంగా మార్చిందన్నారు. 108 అంబులెన్స్ మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య పరికరాలున్న వాహనాలను అదనంగా వినియోగంలోకి తీసుకుని వచ్చింది. సీఎం వైఎస్ జగన్ కొత్తగా అదనంగా అందుబాటు లోకి వచ్చిన 108 అత్యావసర వైద్యసేవలందించే 146 వాహనాలను పరిశీలించారు. వైద్యపరికరాలు సౌకర్యాలు సరిగా ఉన్నది లేనిది పరిశీలించారు.అనంతరం ఆయన ఈ వాహనాలను తన కార్యాలయానికి సమీపం నుంచి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు.సీఎం జగన్ కొత్తగా ప్రారంభించిన వాహనాల కోసం ప్రభుత్వం రూ.34.79 కోట్లు వ్యయం చేసింది.ఏపీలో 108 సేవల కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.188.56 కోట్లు వెచ్చిస్తుంది.2020లో ఏపీ ప్రభుత్వం రూ.96.50కోట్లుతో 412 అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.అప్పటికి ఉన్న వారికి రిపేర్లు చేయించింది. తద్వారా వాటి సంఖ్య 748కి పెరిగింది.2022లో అక్టోబరులో గిరిజన ప్రాంతాల కోసం మరో 20 అంబులెన్స్‌లను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. తద్వారా మొత్తం అంబులెన్స్‌ల సంఖ్య 768కి పెరిగింది. ఇప్పుడు కొత్తవాటితో కలిపి ఈ సంఖ్య 914కి చేరనుంది.ఫలితంగా రాష్ట్రంలో ప్రతి 74,609 మందికి అంబులెన్స్ సేవలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నూతన అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించిన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ కొత్తగాఅందుబాటులోకి తీసుకుని వచ్చిన అంబులెన్స్ వలన గ్రామీణ వైద్యసేవలు విస్తృతమవుతాయన్నారు. రాష్ట్రంలో 10 అంబులెన్స్‌లతోపాటు 104 సంచార వైద్యశాలల సంఖ్యను విస్తృతం చేస్తున్నామన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు ≫2

## తాడిపత్రి సిఐ ఆత్మహత్య

### పోలీసు శాఖలో అలజడిరేపిన ఘటన

### తక్షణమే వచ్చిన ఎమ్మెల్యే, ఎస్పీ


సిఐ ఆనందరావు(ఫైల్)

**తాడిపత్రి,జులై3,ప్రభాతవార్త:** కానిస్టేబుల్ నుంచి ఎస్సైల వరకు అందరినీ ఏం మిస్టర్ అంటూ అభిమానంగా పిలిచే తాడిపత్రి పట్టణ సిఐ పిలుపు సోమవారం శాశ్వతంగా దూరమైంది. గత 10 నెలలుగా ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆనందరావు ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడటం జిల్లా పోలీసువర్గాల్లో అలజడి రేపింది. రాత్రి విధులు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన ఆయన అర్ధరాత్రిపడక గదిలోకి వెళ్లి తలుపులు మూసుకొని పైకప్పు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనకు ముందు ఆయన భార్యతో గొడవ ≫2

## పేదలకు తీరిన సొంతింటికల

### సకల సదుపాయాలతో టిడ్కో ఇళ్లు పంపిణి

### రిజిస్ట్రేషన్ల ఖర్చు లబ్ధిదారులకు లేకుండా ప్రభుత్వానిదే భారం: మంత్రి ఆదిమూలపు సురేష్


సోమవారం యలమంచిలి మున్సిపాలిటీలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణి చేస్తున్న మంత్రి సురేష్

**విశాఖపట్నం, జులై 3, ప్రభాతవార్త:** పట్టణ పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అనకాపల్లిజిల్లా యలమంచిలి మున్సిపాలిటీలో నిర్మించిన టిడ్కో వాణిజ్య సముదాయం ఇల్లు ≫2

## విజయవాడ, చెన్నై మధ్య కొత్త వందేభారత్



**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో మరో వందేభారత్ ట్రైన్ అందుబాటులోకి రానుంది. విజయవాడ-చెన్నయిల మధ్య ఈ నెల 7నుంచి రాకపోకలు ఆరంభమవుతాయి. ప్రధాని నరేంద్ర మోడీ అదేరోజున ఈ ట్రైన్‌తో పాటువైదు వందేభారత్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. విజయవాడ డివిజన్ రైల్వే అధికారులు ఆ మేరకు సమాచారాన్ని మీడియాకు అం ≫2

## అద్దంకి వాసి అమెరికాలో మృతి


పొట్టి రాజేష్ కుమార్ (ఫైల్)

**అద్దంకి, జులై3,ప్రభాతవార్త** : అద్దంకికి చెందిన పొట్టి రాజేష్ కుమార్ (42) ప్రమాదవ శాత్తు అమెరికాలో జరిగిన సంఘటనలో మృతిచెందారు. అందిన వివరాల ప్రకారం బాపట్లజిల్లా అద్దంకి పట్టణంలోని అభ్యుదయనగర్‌లో నివసించే పొట్టి రాజేష్ కుమార్ ఉద్యోగ రీత్యా సుమారు 10 నెలలు క్రితం కంపెనీ తరుపున అమెరికాలో ఉద్యోగంకొరకు కుటుంబంతో వెళ్ళారు. ఫ్లోరిడా రాష్ట్రంలో నివాసముంటున్నారు. అయితే రాజేష్ కుటుంబసభ్యు ≫2






నూతన 108 అంబులెన్స్‌లు

# సత్వరమే అత్యవసర చికిత్సలు

≫ అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు. సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు. భారీ మార్పులను ఆశించి, దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య, వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు. అనుభవం. సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు. ఒర ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారువాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్ళుగా స్వీకరించాలన్నారు. ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు. ఆస్పత్రుల్లో నాడు, నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు. రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు. ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. వైఎస్సాఆర్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు. ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు. గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సీఎం జగన్ అన్నారు. అవి నాసిరకంగా ఉండేవన్నారు, ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు, అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు. కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సి న పనిలేదన్నారు. రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు, నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు, దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. జాతీయ స్థాయిలోనే ఎంతో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఫ్యామిటీ డాక్టర్ కాన్సెప్ట్ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖా మం త్రి విడదల రజని, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషాచరణ్, రహదారుల, భవనాల శాఖ మం త్రి దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా), ఎంపీ నందిగాం, సురేష్, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముమ్వా తిరుమల కృష్ణబాబు పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచమంతటికి ఆదర్శనీయం

## డల్లాస్‌లో జరుగుతున్న 'నాటా' తెలుగు మహాసభల సందర్భంగా సీఎం జగన్ సందేశం

## ప్రవాసాంధ్రులు రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి

విజయవాడ, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచమంతటికి ఆదర్శనీయమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు, అమెరికాలోని డాల్లాస్‌లో జరుగుతున్న "నాటా" తెలుగు మహాసభలను ఉద్దేశించి సీఎం జగన్ కీలక సందేశాన్ని పంపించారు. ఈ సందేశాన్ని మహాసభల్లో అక్కడి తెలుగు ప్రజలకు వేదికపై ప్రదర్శించారు. వేరే దేశంలో ఉన్నా మిమ మ్మల్ని చూసి గర్వపడుతున్నాను. ఇంత మంది తెలుగువారు, గొప్పవైన సంస్కృతి, సాంప్రదాయాల్ని కాపాడుకుంటూ చక్కటి ఐక్యమత్యాన్ని చాటటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మిమ్మల్ని అందరికి తలుచుకుంతటే ఎంతో గర్వంగా ఉందన్నారు. అక్కడ పెద్ద, పెద్ద కంపెనీల్లో సీఈవోలుగా ఐటీ నిపుణులుగా, నాసా వంటి సంస్థల్లో కుడా సైంటిస్టులుగాను, అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రొపెసర్లుగా, అమెరికా ప్రభుత్వంలో ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, మంచి డాక్టర్లుగా రాణిస్తున్న తీరుకు మిమ్మల్ని చూసి మేమంతా ఇక్కడ గర్వపడుతున్నాం. మీలో అనేక మంది మూలాలు. మన గ్రామాల్లోనే కాకుండా మన మట్టిలో ఉన్నాయన్నారు. మీలో అనేకమంది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో నుంచి వచ్చినా, అక్కడి వెళ్ళి ఇలా రాణించడానికి , మీ కఠోరమైన కమిటిమెంట , ఫోకస్ ఈ రెండు మిమ్మల్ని ఆ గడ్డ మీద నిలబెట్టాయి. నిజంగా మిమ్మల్ని చూసినపడు స్పూర్తి మాలో ప్రతి ఒక్కరికి వస్తుందన్నారు. అటువంటి కమిట్‌మెంట్, ఫోకస్ మన రాష్ట్ర ంలోని మన పిల్లల్లో ఎంతగానో ఉండటం నేను నా కళ్ళారా చూసాను. ఆకాశమే హద్దుగా ఆకాశాన్ని దాటి వెళ్ళాన్న కోరికతో ఉన్నవారు ఎదగాలంటే, అందుకు వారికి కావాల్సి న సదుపాయాలు కల్పించాలన్న తపనతో ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తేగలిగామన్నారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెష్టర్ల సదస్సు తరువాత అనుహ్యంగా మన రాష్ట్రానికి రూ.13లక్షల కోట్లు పెట్టుబడులుకు ఒప్పందాలు కుది రాయన్నారు. అమెరికాలోను మన తెలుగువారు సాధిస్తున్న ప్రగతి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రానికి మీ సహకారాన్ని అందించాలన్నారు.

# ప్రక్షాళన ఊసేలేని కేబినెట్ భేటీ

## నాలుగు గంటలుపైగా సమావేశం, కీలకమంత్రిత్వశాఖల ప్రగతినివేదికలు

**న్యూఢిల్లీ, జులై 3:** కేంద్రకేబినెట్‌లో ప్రక్షాళన ఉంటుందని, నేతలను కొందరిని ఢిల్లీకి రావాలని పిలుపులు పంపించడం ఆపై ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం అత్యంత ఉత్కంఠను రేకెత్తిస్తూ కొనసాగినప్పటికీ మంత్రిపదవుల అంశం ఎంతమాత్రం ప్రస్తావనకు రాలేదు. సరికదా సమావేశం వివరాలు కూడా బయటకు పొక్కలేదు. రాజధానిలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్‌సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో వివిధకీలక శాఖల మంత్రులు తమతమ శాఖలపరంగా ప్రగతినివేదికలను వినిపించారు. విభిన్నమైన పాలసీలకు సంబంధించిన అంశాలపై మంత్రులనుంచి అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది. అలాగే సెప్టెంబరులో జరిగే జి20 సమావేశాలను విజయవంతంచేయడం, ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న పార్లమెంటు వర్షాకాల అంశాల్లో ప్రవేశపెడుతున్న బిల్లులు, వాటిపై మంత్రులు తీసుకోవాల్సి న కార్యాచరణ వంటివి చర్చించారని తెలుస్తోంది. సమావేశం తర్వాత ఫలవంతమైన అర్థవంతమైన చర్చాసమావేశంజరిగిందని ప్రధానిమోడీ సమావేశం ఫోటోలతోపాటు ట్వీట్‌చేసారు. గడచిన వారం రోజులుగా కేంద్ర కేబినెట్‌లో పూర్తిస్థాయి ప్రక్షాళన ఉంటుందని, మహారాష్ట్ర తిరుగుబాటుతో డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్, ఎన్సీపినుంచి వచ్చిన సీనియర్‌నాయకుడు మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌లకు కేంద్రమంత్రిపదవులు ఉంటాయని అందరూ పెద్ద ఎత్తున అంచనాలువేసారు. అలాగే ఎన్సీపీలో శరద్‌పవార్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సునీల్ తత్కారేకుకూడా కేంద్రంలో బెర్త్ లభిస్తుందని భారీ ఎత్తున అంచనాలువేసారు. కానీ ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమగ్ర సమావేశంలో ఈ అంశాలేమీ ప్రస్తావనకు వచ్చింది లేనిదీ కూడా తెలియదు. మరోపక్క పార్టీ సీనియర్ నేతలనుసైతం ఢిల్లీకి రావాలని పిలుపు ఇవ్వడంతో పార్టీపరంగా కూడా కొన్ని రాష్ట్రాల్లో మర్పులుచేర్పులు ఉంటాయని భావించారు. సోమవారం అర్థరాత్రివరకూ ఎలాంటిసమాచారం బయటకు రాకుండా బిజెపి హైకమాండ్ జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం.



సోమవారం బెంగళూరు విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

# అద్దంకి వాసి అమెరికాలో మృతి

≫లతో కలిసి జాక్సన్ విట్లర్ బీచ్‌కి వెళ్ళారు. బీచ్‌లో తను ఇరువురు పిల్లలు ఆడుకుంటూ శ్రీరామ్, సాత్విక్‌లు నీటి ప్రవాహానికి కొట్టుపోయే పరిస్థితిని గమనించిన రాజేష్, బీచ్ సిబ్బంది పాపను కాపాడారు. కుమారుడుని కాపాడేందుకు రాజేష్ తీవ్రంగా ప్రయత్నించి కుమారుడుని కాపాడి తాను నీటిలో మునిగి పోయారు. ఈ ప్రమాదంలో రాజేష్ మృతి చెందారు. కుమారుడుకు మాత్రం వైద్యసేవలు అందటంతో ఆయన ప్రమాదం నుండి బయట పడ్డారు. ఈ సమాచారం తెలియడంతో అద్దంకిలో నివాసముంటున్న వారి కుటుంబ సభ్యులు, బంధువులు, తీవ్రదుఃఖ సాగరంలో మునిగి పోయారు. అద్దంకి శాసనసభ్యులు ఈ సమాచారాన్ని తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి రాజేష్ మృత దేహానికి స్వదేశానికి తీసుకోచ్చేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడగా ఆయన కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖమంత్రి జయశంకర్‌కు లేఖ రాయడం, ఫోన్‌లో సంప్రదించడం జరిగిందని గొట్టిపాటి రవికుమార్ కుటుంబ సభ్యులకు తెలియజేసారు. అభ్యుదయ నగర్‌లో నివాసముంటున్న కుటుంబసభ్యులను సోమవారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ స్వయంగా వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. మృత దేహాన్ని త్వరితగతిన స్వదేశానికి తెప్పించేందుకు తానా ప్రతినిధులతో కూడా మాట్లాడినట్లు గొట్టిపాటి రవికుమార్ కుటుంబసభ్యులకు వివరించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం నాయకులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, మాగులూరి గోపి, అత్తులూరి రమేష్, చుండూరి మురళీ సుధాకర్, చిన్ని హనుమా, భోజనపల్లి సత్యనారాయణ తదితరులు వున్నారు.

# పేదలకు తీరిన సొంతింటికల

≫పంపిణీ కార్యక్రమాన్ని వేలాదిమంది లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు డ్వాక్రా మహిళలు సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. మంత్రి సురేష్‌తో పాటు ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్, స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు. చైర్ పర్సన్ రమాకుమారి తదితర నేతల సమక్షంలో మంత్రి టిడ్కోకి ఇళ్ల సముదాయం వద్ద నీటి శుద్ధి ప్లాంటును ప్రారంభించారు. అనంతరం గంటన్నర పోటు వర్షం అంతరాయం కలిగించడంతో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు తరలిం చారు. క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు తాళాలను అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండాలని ముఖ్యమంత్రి మహోన్నత ఆశయంతో ముందడుగు వేసి ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చారన్నారు. అన్ని మౌలిక వసతులతో సకల సదుపాయాలను కల్పించి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. విప్లవాత్మకమైన మార్పుతో టిడ్కో ఇళ్ళను ఆధునికరించి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. పేదలైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్‌ల భారం కూడా పడకూడదని సదుద్దేశంతో ప్రభుత్వమే రిజిస్ట్రేషన్‌లో ఖర్చు పెట్టుకుని లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ పంపిణీ చేస్తున్న ఇళ్ల పంపిణీలో ప్రతిపక్షం ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజా రంజక పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి పాలనా తీరును కొనియాడారు. అనంతరం టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్. ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి. గవర కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్. చైర్ పర్సన్‌రమాకుమారి. జగన్నాథం, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ తదితరులంతా పాల్గొన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:03/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 279979
2nd Prize Rs.7000/- 76674
3rd Prize Rs.3500/-
04440 18476 26455 42247 48005
60322 60378 80298 86414 87789
4th Prize Rs.200/-
0250 0806 3822 5047 5077 5976 8201
8571 9277 9931
5th Prize Rs.100/-
0730 1012 1579 3794 4572 5102 6004
6098 8809 9660
6th Prize Rs.50/-
0029 1618 4176 5629 6478 7832 9008
0092 1640 4340 5635 6849 7995 9018
0267 1877 4350 5695 6998 8054 9236
0558 2170 4441 5740 7021 8065 9411
0617 2184 4583 5771 7244 8093 9716
0640 2389 4611 5849 7366 8149 9769
0728 2502 4801 5888 7374 8506 9774
0786 2637 4819 5921 7377 8612 9862
0842 2702 4911 5964 7380 8644 9924
0862 3280 5045 6000 7494 8652 9972
0896 3419 5065 6117 7552 8732
0902 3770 5308 6121 7668 8753
1152 3788 5374 6126 7683 8781
1484 3877 5467 6130 7715 8861
1535 4095 5623 6391 7780 8896

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 652539
2nd Prize Rs.7000/- 13827
3rd Prize Rs.3500/-
11126 14625 35973 45106 46540
67285 77660 84906 85347 91170
4th Prize Rs.200/-
1120 1185 2326 2489 5300 6650 7956
8111 8452 8924
5th Prize Rs.100/-
0785 2050 3065 6229 6238 6368 7588
7857 9260 9836
6th Prize Rs.50/-
0106 1663 3142 4684 5936 7390 9027
0151 1750 3220 4723 5965 7463 9121
0153 1870 3254 4865 5970 7577 9170
0171 2081 3407 4909 6008 7718 9316
0201 2264 3454 5008 6131 7734 9507
0216 2275 3509 5097 6395 7772 9691
0422 2282 3512 5212 6403 8113 9698
0451 2303 3520 5217 6666 8257 9714
0647 2316 3567 5277 6680 8326 9776
0697 2430 3767 5312 6708 8346 9801
0854 2529 3793 5516 6833 8351
1174 2648 3803 5543 6855 8371
1373 2797 3960 5625 6862 8408
1377 2962 4089 5642 6880 8641
1410 3044 4176 5770 7263 8850

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:03/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 879285
2nd Prize Rs.7000/- 25313
3rd Prize Rs.3500/-
05806 11976 23512 33417 35961
49353 56895 76646 82348 89930
4th Prize Rs.200/-
1036 1980 2792 3025 3162 5508 8786
8832 8887 9771
5th Prize Rs.100/-
0329 0459 2627 2767 4063 7484 7634
7713 8542 8587
6th Prize Rs.50/-
0087 1779 2922 4897 6266 7137 9026
0370 1908 2969 5050 6284 7343 9035
0487 1993 3034 5524 6329 7365 9139
0563 2014 3043 5660 6386 7371 9268
0575 2105 3215 5668 6428 7563 9316
0920 2106 3340 5733 6444 7570 9381
0974 2190 3352 5754 6454 8023 9510
1114 2209 3537 5830 6457 8074 9671
1141 2227 3701 6014 6484 8190 9843
1201 2230 3842 6015 6505 8209 9945
1207 2278 3892 6078 6520 8465
1239 2369 4268 6085 6769 8594
1292 2503 4298 6104 6783 8723
1658 2684 4468 6165 6968 8768
1707 2787 4672 6190 7087 8942

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 669634
2nd Prize Rs.7000/- 75723
3rd Prize Rs.3500/-
09916 19631 28115 52246 62159
67019 70023 80149 87613 96456
4th Prize Rs.200/-
0247 0723 2952 3496 3757 5366 6016
7529 9227 9341
5th Prize Rs.100/-
0253 0684 1311 3389 4140 4170 4681
5246 7867 9056
6th Prize Rs.50/-
0060 1874 3399 5136 6183 7863 9456
0080 2012 3432 5221 6186 8158 9513
0189 2100 3471 5237 6252 8196 9569
0205 2163 3666 5268 6262 8330 9761
0209 2196 3774 5287 6407 8396 9772
0250 2484 3777 5349 6561 8543 9773
0574 2492 4410 5360 6589 8624 9802
0583 2543 4493 5423 6677 8666 9865
0790 2621 4524 5459 6937 8668 9931
0833 2739 4637 5487 6987 9028 9938
1160 2763 4710 5696 7381 9179
1185 2843 4719 5822 7444 9239
1262 2999 4862 5927 7546 9288
1283 3085 4957 6132 7665 9294
1580 3372 5095 6152 7745 9362

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:03/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 486646
2nd Prize Rs.7000/- 24786
3rd Prize Rs.3500/-
03259 14753 19990 25369 49874
59123 71188 82448 84759 89929
4th Prize Rs.200/-
1749 3392 3429 3786 3842 7368 7558
7931 8964 9352
5th Prize Rs.100/-
0197 2129 2799 3257 3323 6172 7812
8032 8531 9956
6th Prize Rs.50/-
0032 1652 2704 4641 6188 8007 9191
0082 1709 2735 4727 6268 8017 9284
0115 1725 2778 4919 6554 8110 9340
0258 1781 2780 5131 6701 8129 9441
0360 1949 2883 5240 6880 8134 9656
0398 2029 3083 5293 7075 8179 9660
0427 2076 3526 5394 7091 8220 9713
0506 2173 3895 5437 7168 8267 9737
0628 2279 3988 5464 7212 8362 9764
0693 2292 4010 5556 7288 8433 9835
0738 2437 4124 5747 7438 8636
1039 2438 4357 5845 7614 8711
1051 2484 4369 6020 7848 8716
1238 2615 4615 6087 7895 8902
1408 2618 4617 6117 7905 9116

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 373562
2nd Prize Rs.7000/- 19362
3rd Prize Rs.3500/-
13205 17662 18469 37064 45965
48033 52936 76246 93110 96852
4th Prize Rs.200/-
0834 1869 1954 2363 3058 5504 5831
7056 7103 9615
5th Prize Rs.100/-
0330 2360 4257 4630 5121 5522 5672
6279 7097 8097
6th Prize Rs.50/-
0253 1957 2867 5056 6481 7388 9431
0401 1964 2968 5106 6496 7421 9485
0457 1992 3009 5157 6501 7474 9665
0803 1998 3337 5168 6555 7558 9714
0821 2021 3648 5320 6573 7621 9727
0842 2034 3677 5459 6719 7708 9734
0892 2122 3702 5912 6728 8265 9844
0981 2138 3956 5913 6892 8355 9942
1186 2160 4028 5935 6962 8389 9960
1238 2207 4224 5982 6983 8861 9968
1245 2257 4302 5991 7021 8876
1289 2300 4663 6033 7076 8906
1295 2465 4719 6058 7137 9006
1357 2528 4786 6197 7207 9167
1492 2546 4962 6446 7304 9322

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:03/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 229476
2nd Prize Rs.7000/- 12225
3rd Prize Rs.3500/-
09837 18863 20306 36648 39747
61310 65896 66925 72919 75473
4th Prize Rs.200/-
0313 2564 3601 4473 5772 6177 6929
7170 8466 9683
5th Prize Rs.100/-
2229 2293 2524 3194 3482 5792 6015
6838 9008 9977
6th Prize Rs.50/-
0110 2039 3049 4311 6103 7559 9120
0143 2128 3120 4771 6168 7808 9351
0217 2154 3138 4773 6508 7906 9478
0331 2167 3326 4975 6686 8056 9554
0799 2255 3357 5150 6765 8075 9607
0949 2267 3430 5277 6785 8085 9610
1015 2438 3481 5326 6790 8257 9684
1043 2602 3513 5341 6806 8280 9706
1119 2608 3618 5400 6827 8411 9943
1736 2621 3738 5453 6835 8424 9994
1778 2627 3775 5494 7016 8438
1842 2665 3856 5531 7028 8644
1854 2719 3926 5609 7051 8698
1887 2897 4061 5710 7124 8712
1957 3013 4189 5853 7251 8897

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 581707
2nd Prize Rs.7000/- 17038
3rd Prize Rs.3500/-
00613 02216 03486 06334 06736
39504 56740 57528 58763 72676
4th Prize Rs.200/-
0082 0276 0843 1182 2187 2779 3637
5709 6369 8805
5th Prize Rs.100/-
0149 2182 3448 3613 4745 5788 6153
6270 8293 9551
6th Prize Rs.50/-
0023 1212 2773 3542 5119 7302 9180
0217 1286 3032 3567 5131 7334 9228
0258 1393 3045 3597 5312 7695 9256
0340 1424 3224 3601 5475 7712 9295
0409 1582 3231 3863 5553 7886 9323
0537 1656 3247 4065 5847 8070 9486
0546 1747 3281 4073 5890 8231 9530
0553 1868 3288 4119 6028 8294 9574
0659 2060 3346 4376 6345 8329 9609
0823 2226 3348 4426 6436 8577 9725
0851 2367 3354 4618 6763 8623
0928 2530 3399 4714 6893 8721
0964 2571 3417 4761 6897 8874
1003 2740 3469 5040 7177 8935
1198 2743 3498 5051 7182 9103

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:03/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 448207
2nd Prize Rs.7000/- 32781
3rd Prize Rs.3500/-
16293 24952 40533 48661 60858
62039 66122 82045 85168 94087
4th Prize Rs.200/-
2248 3364 3457 3590 4427 6121 7104
8466 8629 8652
5th Prize Rs.100/-
0377 0764 1380 2631 3061 3255 3409
4097 9059 9888
6th Prize Rs.50/-
0030 1958 2865 4220 5906 7047 8255
0092 1996 2894 4420 5916 7090 8432
0416 2071 2919 4543 5924 7127 8484
0526 2127 2989 4662 5934 7133 8685
0685 2141 3023 4972 5942 7270 8772
0717 2160 3118 5089 6189 7309 9015
0731 2181 3234 5237 6283 7402 9489
0739 2182 3338 5355 6433 7493 9577
0878 2321 3473 5679 6483 7508 9818
1040 2502 3495 5694 6542 7557 9909
1041 2518 3812 5718 6638 7672
1196 2577 3945 5733 6715 7706
1325 2615 3949 5785 6790 7935
1847 2824 3978 5849 6963 8094
1948 2859 4078 5852 7023 8216

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 246968
2nd Prize Rs.7000/- 35237
3rd Prize Rs.3500/-
04631 26719 31076 35795 39987
41341 51190 60958 71991 97813
4th Prize Rs.200/-
0778 1178 1638 2915 2999 4580 4999
5011 7402 8485
5th Prize Rs.100/-
0008 0042 0945 1551 1559 2358 5209
5926 6638 7906
6th Prize Rs.50/-
0182 1865 3200 4181 5487 7191 8653
0246 1893 3227 4218 5716 7659 8833
0372 1947 3249 4456 5725 7770 8983
0399 1985 3397 4460 5937 7844 9096
0439 2063 3420 4499 6026 8050 9117
0440 2208 3624 4635 6215 8054 9272
0550 2215 3759 4728 6317 8137 9309
0729 2265 3858 4908 6430 8222 9398
1330 2370 3866 4951 6466 8288 9694
1389 2488 3898 4992 6534 8293 9934
1641 2524 3951 5102 6562 8322
1649 2632 4072 5190 6877 8326
1707 2836 4114 5205 6895 8436
1806 2872 4118 5233 7025 8533
1837 2990 4126 5444 7042 8557

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:03/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 258913
2nd Prize Rs.7000/- 71814
3rd Prize Rs.3500/-
14220 25312 25940 36718 47150
58450 69725 71505 82733 93996
4th Prize Rs.200/-
0682 0997 1364 1715 2064 3228 3783
3846 4312 7258
5th Prize Rs.100/-
0384 0726 0755 0805 1251 2797 3499
7509 7707 8815
6th Prize Rs.50/-
0208 1773 3368 4322 5934 7898 9052
0264 2283 3389 4336 5945 8110 9268
0357 2384 3395 4387 6071 8189 9309
0374 2448 3618 4449 6093 8195 9480
0453 2469 3625 4485 6115 8291 9498
0498 2515 3638 4605 6128 8302 9667
0550 2582 3680 4758 6553 8305 9755
0569 2584 3689 5061 6592 8404 9877
0750 2592 3698 5138 6656 8479 9929
0904 2607 3754 5163 6753 8683 9938
0943 2719 3830 5375 6847 8715
1462 3037 3876 5507 7017 8732
1524 3215 3967 5568 7198 8818
1536 3255 4061 5644 7611 8922
1638 3297 4263 5761 7808 9016

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 357316
2nd Prize Rs.7000/- 81697
3rd Prize Rs.3500/-
13262 13861 24779 35936 46394
57638 68395 79823 81197 92878
4th Prize Rs.200/-
0480 1054 2345 3846 5609 5612 7541
7975 8049 9624
5th Prize Rs.100/-
0098 0121 0969 4315 4379 5022 5880
7202 7854 8045
6th Prize Rs.50/-
0061 1477 2443 4170 5867 7402 8389
0339 1577 2741 4183 5912 7498 8670
0421 1696 2851 4286 6046 7545 8995
0525 1732 3126 4420 6158 7547 9163
0556 1832 3182 4519 6299 7585 9237
0672 1879 3346 4531 6376 7669 9276
1035 1914 3365 4621 6391 7787 9318
1285 1999 3521 4739 6888 7791 9396
1304 2034 3568 4812 6911 7997 9809
1341 2042 3594 4899 7066 8009 9941
1388 2227 3630 4935 7106 8080
1425 2252 3705 5153 7120 8185
1440 2324 3766 5338 7265 8195
1445 2340 3833 5702 7267 8282
1446 2394 4128 5753 7363 8379

# కొత్త వందేభారత్

≫ దించారు. ఇప్పటికే వందేభారత్ ట్రైన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు. అయితే ఈ రైలు పూర్తిస్థాయి రాకపోకలు ఈ నెల 8వ తేదీ నుంచి జరుగు తాయని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమా చారాన్ని అనుసరించి విజయవాడ నుంచి గూడురు, కాట్పాడి మీదుగా చెన్నయి వెళ్ళి, తిరిగి అదే మార్గంలో వస్తుంది. అయితే ఈ ట్రైన్ రేణిగుం టపై ఆగుతుందా? లేదా అనే అంశంపై స్పష్టత రావాల్సి వుంది. విజయవాడ-తిరుపతి మధ్య రాక పోకలు సాగించే రద్దీని దృష్టిలో ఉంచుకుని వందేభారత్‌ను రేణిగుంట మీదు నడపాలని రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ప్రయాణికులు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. విజయవాడ నుం చి చెన్నయి నగరాల మధ్య ఏయే స్టేషన్లలో స్టాపేజీ ఉంటుంది. రాకపోకల షెడ్యూల్, టిక్కె ట్ ధరలు తదితరాలు ఒకటి, రెండు రోజుల్లో రైల్వే అధికారులు ప్రకటించనున్నారు.

# తాడిపత్రి సిఐ ఆత్మహత్య

≫ పడినట్లు కూడా వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన ఉరివేసుకున్న విషయం తెలిసిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని కిందికి దించి తెల్లవారు జామున 3 గంటలకు పోలీసులకు సమాచారమందించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య హుటాహుటిన సీఐ ఇంటికి చేరుకొని సంఘటన జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. సమాచారమందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, వైకాపా రాష్ట్రకార్యదర్శి రమేష్‌రెడ్డి తదితరులు సీఐ మృతదేహాన్ని సందర్శించి, వివాదరహితుడిగా పేరొందిన మంచి అధికారిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

**విషాదం నింపిన సీఐ ఆత్మహత్య:** చిత్తూరు జిల్లాకు చెందిన సీఐ ఆనందరావు 1996 బ్యాచ్‌కు చెందిన ఎస్సైగా పోలీసు శాఖలో ప్రవేశించారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఆయన తిరుపతి, పులివెందుల, వేముల ఎస్సైగా, రైల్వే కోడూరు సీఐగా విధులు నిర్వహించి మంచిపేరు తెచ్చుకున్నారు. 10 నెలల కిందట తాడిపత్రి పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన నంద్యాల రోడ్డులో నివాసం ఉంటున్నారు. కడప జిల్లాకు చెందిన ఏఆర్ ఎస్సై కూతురును ఆయన వివాహం చేసుకున్నారు. సీఐకి ఇద్దరు కూతుర్లు కాగా ఒకరు ఏవియేషన్, మరొకరు బీటెక్ విద్యను అభ్యసిస్తున్నారు. తమ తండ్రి బలవన్మరణానికి పని ఒత్తిడే కారణమని, గత మూడు నెలలుగా తాడిపత్రిలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉందని చెప్పేవారని పెద్దకూతురు భవ్య మీడియాతో పేర్కొనడం గమనార్హం.

**ఒత్తిళ్లు అవాస్తవం: ఎస్పీ శ్రీనివాసరావు:** తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతికి రాజకీయ, పనిఒత్తిళ్లు ఉన్నాయనడం అవాస్తవమని, కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలే కారణమని తమ ప్రాథమిక విచారణలో తేలినట్లు ఎస్పీ శ్రీనివాసరావు మీడియాతో తెలిపారు. శవపరీక్ష అనంతరం ఆసుపత్రి ఆవరణలోనే ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు, పోలీసు అధికారులు మృతదేహం వద్ద గౌరవ వందనం సమర్పించి, పోలీసు లాంఛనాలతో ఘనంగా నివాళులు అర్పించారు. పూర్వ సీఐ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ హాజరై మాట్లాడుతూ పోలీసు శిక్షణ సమయంలో తాము ఒకే బ్యాచ్‌గా ఉన్నామని, సీఐ ఆనందరావు మృతి పోలీసు వ్యవస్థను తీవ్రంగా కలచివేసిందని ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సీఐ తండ్రి కొడుకు మృతదేహంపై పడి 'నీవు నాకు వేయాల్సి న దండ..నేను నీకు వేయాల్సి న పరిస్థితి దాపురించిందని'కన్నీటి పర్యంతమయ్యారు.

**ఃరాజకీయ రంగు పులుముకున్న సిఐ ఆత్మహత్య:** పని ఒత్తిడి తాళలేక సీఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకున్నాడనే వాదనలు వినపడిన నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ విషయం పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంది. సీఐ ఆత్మహత్య విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకొని మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు నేనే చావాల్సి ందని, పాపం సీఐ ఆనందరావు బలయ్యాడని, తాడిపత్రిలో పోలీసులకు రాజకీయ ఒత్తిళ్ల ఎక్కువయ్యాయని విమర్శించారు. నేను చెప్పింది తప్పుకాదని, వైకాపా నాయకుడు ఫయాజ్‌బాషా ఒక కేసు విషయంలో డీఎస్పీ ఆఫీసుకు రెండు సార్లు వెళ్లి సీఐ, ఎస్సైలను పిలిపించుకుంది వాస్తవం కాదా అని ఆయన ఆరోపించారు.

**శవరాజకీయాలు మానుకోవాలి: ఎమ్మెల్యే పెద్దారెడ్డి:** తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతి చాలా బాధాకరమని, ఆయన మృతికి రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఆరోపిస్తున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఏదో ఒకటి మాట్లాడి ప్రజలను మభ్యపెట్టడమే జేసీ దినచర్య అని, సీఐ మృతిపై తాము కూడా విచారణ కోరుతున్నామన్నారు. మీలాగా అధికారులను బెదిరించే సంస్కృతి నాది కాదని, రాజకీయ మనుగడ కోసం ఇతరుల మృతిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయొద్దని ఎమ్మెల్యే హితవు పలికారు.



సిఐ ఆనందరావు మృతికి నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

## వారం - వర్జ్యం

**4-7-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆరుద్ర
పాడ్యమి మ.03-16; పూర్వాషాఢ ఉ.10-17
వర్జ్యం సా.05-47 ల 07-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శ్రమ అధికం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. ప్రశాంతత కరువవుతుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. వృథా ప్రయాణాలు చేస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వ్యాపారులకు లాభం.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు ఆశాజనకం.

**మీనం:** ఖర్చులు అధికం. రుణాలు తీరుస్తారు. కుటుంబ సౌఖ్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సహకార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు



## చిత్తూరు డెయిరీని 'అమూల్'కు కట్టబెట్టొద్దు

### ప్రజాసంపద పరులపాలు కాకుండా కాపాడండి

### సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, జులై3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దశాబ్దాలకాలం నుంచి ఉన్న సహకార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డికి అచ్చెన్నాయుడు లేఖ ద్వారా తెలియజేశారు.. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార డెయిరీలతోపాటు మూతబడిన చిత్తూరు డెయిరీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన సిఎం జగన్ ఇపుడు మాట మార్చి రాష్ట్రంలోని సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార డెయిరీలను బలహీనపర్చేలా గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకువచాచరని, ఇపుడు చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పేరుతో అమూల్‌కు కట్టబెడుతుండటం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో పాడి రైతులకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, ఇతర సహకార డెయిరీల ఆస్తులు కలిపి రూ.6వేలకోట్ల ప్రజా సంపదనను అమూల్‌కు ప్రభుత్వం దోచిపెడుతోందని అన్నారు. చిత్తూరు డెయిరీని సిఎం జగన్‌రెడ్డి తమ కమీషన్లు, కేసుల మాఫీ కోసం అమూల్‌కు ఏడాదికి రూ.కోటి లీజుపై 99 ఏళ్లకు అప్పగించారన్నారు. చిత్తూరు డెయి రీకి చెందిన రూ.650 కోట్ల ఆస్తులు సైతం కట్టబెట్టారన్నారు. చిత్తూరు నగరంలో కలెక్టరేట్ సమీపాన ప్రధానరహదారిపై ఉన్న 33ఎకరాల స్థలంతోపాటు వి,కోట, మదనపల్లి, పీలేరు, శ్రీకాళహస్తి,, పిచ్చాటూరులో చిల్లింగ్ సెంటర్లను కూడ అప్పజెప్పారన్నారు. జర్మనీ, జపాన్ వంటి విదేశాల నుంచి తెప్పించిన సామగ్రి విలువ సుమారు రూ.30 కోట్లు పైనే ఉంటుందన్నారు. ఈ సంపదంతా సిఎం జగన్‌రెడ్డి అమూల్‌కు అప్పనంగా ఇసనఉతన్నారని అన్నారు. చివరకు చిత్తూరు డెయిర్ వ్యవస్థాపకుడి విగ్రహం సైతం కూలగొట్టటం ప్రభుత్వ టెర్రరిజానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. సహకారరంగ డెయిరీలను సమర్ధంగా నడిపే సత్తా ఇక్కడి వారికి లేదా అని ప్రశ్నించారు.. స్థానికంగా ఉండే డెయిరీలను కాదని ఎక్కడ గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకురావటంలో ఆంతర్యం ఏంటని అన్నారు. అమూల్ వల్ల ఇక్కడ ఉద్యోగాల కల్పన జరగదనే వాస్తవాన్ని ప్రభుత్వం గ్రహించాలన్నారు.. ఇక్కడి ఉద్యోగాలను, సంపదను పొరుగు ఉన్న అమూల్‌కు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. మన పొరుగున్న కర్ణాటక, తమిళానడు రాష్ట్రాలు అమూల్ మోసాన్ని గ్రహించి దూరం పెట్టాయన్నారు. సిఎం జగన్‌రెడ్డి గుజరాత్‌కు చెందిన అమూల్ డెయిరీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమూల్ వల్ల ప్రజలకు కలిగిన లాభాలేమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికలకు ముందు పాడిరైతులకు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామన్న హామీపై సిఎం మాటతపిన మడమతిప్పారన్నారు. బోనస్‌గా రైతులకు ఏడాదికి రూ.312 కోట్లు చొప్పున ఇప్పటి వరకు సుమారు రూ,1,250 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని, ఈ నగదును రైతులకు ఎపుడు చెల్లిస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రజావిరుద్ధ చర్యలు మానుకుని అమూల్‌కు దాసోహమనటం మానుకోవాలని, చిత్తూరు డెయిరీని అమూల్‌కు ధారాదత్తం చేయకుండా ఇక్కడి సహకార డెయిరీలకు ప్రభుత్వం మద్దతుగా నిలవాలని అన్నారు.ఇక్కడి ప్రజాసంపద పరులపాలవకుండా కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ సిఎస్‌కు లేఖ పంపారు.



## జీయంగార్ల చాతుర్మాస్యదీక్ష ఆరంభం

### పెదజీయర్‌కు మేల్-ఛాట్‌వస్త్రం, చిన్నజీయర్‌కు నూలు-ఛాట్ వస్త్రం బహూకరణ

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతిని:** తిరుమలలో సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాలు, సేవల్లో స్వయంగా పాల్గొని పర్యవేక్షించే జీయంగార్ల ఛాతుర్మాసదీక్ష సంకల్పం ఆరంభమైంది. సోమవారం ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠంలో కలశస్థాపన,కలశపూజ, విశ్వక్సే నారాధన, మేదినిపూజ, మృత్స oగ్రహణంశాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సేకరించిన పుట్టమన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. ఆ తరువాత పెద్దజీయర్‌స్వామి తిరుమల బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న పెద్ద జీయర్ మఠం వద్దనుండి చిన్నజీయర్‌స్వామి, శిష్యబృందంతో కలసి ఊరేగింపుగా వెంకన్నఆలయానికి చేరుకున్నారు. తిరుమల ఆలయ క్షేత్రసంప్రదాయాన్ని పాటిస్తూ స్వామివారిపుష్కరిణి,వరాహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ నుండి మంగళ వాయిద్యాలతో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఆశీ స్సులందుకున్నారు.గోవిందుని ఆలయమహాద్వారంవద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,పేష్కార్ శ్రీహరి, విజిఒ బాలిరెడ్డి, అర్చకులు సంప్రదాయంగా స్వాగతంపలికారు.జీయర్లలో పెద్దజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రాన్ని,చిన్నజీయర్ కునూలుఛాట్‌వస్త్రాన్నిబహుకరించారు. ఈ సంకల్పంతో చాతుర్మాసదీక్ష మొదలైంది.

## పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన సర్పంచ్‌లు

### ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ సర్పంచులు తలపెట్టిన పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది.ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. గ్రామ పంచాయతీలకు నిధులు వెంటనే విడుదల చేయాలని,కుంటుపడిన గ్రామాల అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి సర్పంచుల ఆందోళన దిగారు. వారిని అక్కడ నుంచి వెళ్ళి పోవాలని పోలీసులు వారిని హెచ్చరించారు.అందుకు వారు నిరాకరిం చారు.దాంతో పోలీసులు వారిని అదుపులకి తీసుకున్నారు.వారిలో కొందరిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వైఖరిపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.హక్కుల కోసం ఉద్యమిస్తే అరెస్ట్ చేస్తారా?, రావాల్సిన బకాయిలు, నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.20మంది సర్పం చులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.నిధులు లేక గ్రామాల్లో రోడ్లు కుడా వేయలేని దుస్థితులు ఏర్పాడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న నిధులు పంచాయతీ ఖాతాలో వేయాలని గ్రామ సర్పంచిలు డిమాండ్ చేసారు.అరెస్ట్ చేసిన సర్పంచిలను వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేసారు.

# టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట

### ప్రపంచాన్ని శాసించే శక్తి మహిళలకు ఉంది

### మహిళలతో ముఖాముఖిలో లోకేష్



మహిళలతో మాట్లాడుతున్న లోకేష్

**నెల్లూరు జులై 3, ప్రభాతవార్త-వైద్యం:** టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేస్తామని టీడీపీ మాజీమంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని అనిల్ గార్డెన్స్‌లో మహాశక్తి పేరుతో మహిళలతో లోకేష్ ముఖాముఖి నిర్వ హించారు. ప్రపంచాన్ని శాసించగలిగే శక్తి మహిళలకు ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ సర్కార్‌లో మహిళలకు రక్షణ కరువైందని గంజాయి, మద్యం ఏరులై పారుతుండడంతో ఆకతాయిలకు అడ్డుఅదుపూ లేకుండాపోయిందని విమర్శించారు. మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన నిర్భయ చట్టాన్ని కాదని, దిశ చట్టంతో కేసులు నమోదు చేస్తుండడంతో దోషులు బెయిల్‌పై బయట తిరుగుతున్నారన్నారు. దిశ చట్టానికి చట్టబద్ధతలేదని ఆపేరుతో మహిళలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. మహిళల వైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా చట్టాలను అమలు చేస్తామన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు గత సీఎం చంద్రబాబు డ్వాక్రా గ్రూపుని స్థాపించారని తాము అధికారంలోకి వస్తే మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తామన్నారు. మహిళల కోసం ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనన్నారు. మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిచడంతోపాటు, విద్య కోసం ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.45వేలు అందిస్తామన్నారు. అదే విధంగా అంగన్వాడీ నుండి పీజీ వరకు మహిళలను గౌరవించేలా పిల్లల్లో చైతన్య పరిచేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. 18 ఏళ్ళ నుంచి 59ఏళ్ళ వరకు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 వంతున ఏడాదికి ఐదేళ్ళ కాలంలో రూ.90 వేలు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 సంక్షేమ పథకాలను అమలు చేశామని, పసుపుకుంకుమ పేరుతో డ్వాక్రా మహిళలకు ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు. డ్వాక్రా రుణమాఫీ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను పెట్టింది చంద్రబాబునేనన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాలంటే వణికిపోయేవారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇంటిపన్ను, చెత్తపన్ను, విద్యుత్ పన్నులు భారీగా పెరిగాయని, నిత్యావరస ధరలు కూడా పెరగడంతో సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేదన్నారు. గత ఎన్నికల్లో ఎంతమంది పిల్లలు ఉంటే అమ్మ ఒడి ఇస్తానని సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేరాలు పెరిగిపోయాయని పాత బీహార్ అయిపోయిందని విమర్శించారు. ఈ సందర్భంగా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. పలువురు మహిళలు సంధించిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఎలాంటి చట్టాలను తీసుకొస్తారని సుమ ప్రశ్నించగా నిర్భయ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు తమకు కనీస వేతనం చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అడుగగా ఉద్యోగ భద్రతపై పెద్దలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. దంత వైద్యాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చాలని, ఫిజకల్ అన్ని పాఠశాలలో అమలు చేయాలని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఫీజురీఎంబర్స్‌మెంట్ మంజూరు చేయాలని, వైసీపీ దుర్మార్గులను నుంచి రక్షణ కల్పించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని పలువురు మహిళలు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. కావలికి చెందిన సునీత వైసీపీ నాయకులు తీసుకున్న అప్పు చెల్లించలేదని, చిల్లర దుకాణాన్ని ధ్వంసం చేయడంతోపాటు పోలీసులు తమకు న్యాయం చేయలేదని లోకేష్ తెలిపింది. స్పందించిన లోకేష్ టీడీపీ అధికారంలోకి రాగానే నిందితులపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**మహాశక్తికి విశేష స్పందన:** అనిల్ గార్డెన్స్‌లో లోకేష్ యువగళం సందర్భంగా నిర్వహించిన మహాశక్తితో లోకేష్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాల నుండి మహిళలు పెద్దఎత్తున హాజరైయ్యారు. లోకేష్‌తో సెల్ఫీలు దిగేందుకు మహిళలు పోటీపడ్డారు. ఈ కార్యక్రమాన్ని నూరిపర్వీన్ సమన్వయం చేశారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి.అనిత, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, పనబాక భూలక్ష్మి, తాళ్ల పాక అనూరాధ, కప్పిర రేవతి భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతిరుమలకు ఆర్టీసి సహకారం

### కొండ బస్సుల్లో స్టీల్ చెత్తబుట్టలు



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలను ప్రపంచంలోనే అత్యంత సుందర స్వచ్ఛతిరుమలగా ప్రకటించిన నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణతోబాటు సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం కూడాఅమలుచేస్తున్నారు. ఇంకో సుందర తిరుమల శుద్ధతిరుమలలో భాగంగా ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తిరుమలను తీర్చిదిద్దేప్రక్రియలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా యంత్రాంగం కూడా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలిసారిగా మేనెల 13వతేదీ తిరుమల ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో పక్కన పడేసిన నిరుపయోగంగా పడివున్న ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త సేకరించారు. కుళ్ళిన ,పేరుకుపోయిన ప్లాస్టిక్ సీసాలు నాన్ డీ గ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను వేరుచేసి తరలించారు.రెండు ఘాట్‌రోడ్లు, రెండు నడకమార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడంతో స్వచ్ఛతిరుమలకు తొలిఅడుగుపడింది. ఇదే సమయంలో తిరుమలకు భక్తులు ఎవరూ ప్లాస్టిక్ ఉత్పత్తులను తీసుకురావద్దని ఇఒ ధర్మారెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఇదే సమయంలో తిరుపతి పరిసరాల నుంచేగాక దేశం నలుమూలల నుంచి ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు చేరుకునే ప్రయాణీకులు కొండకు నడిచే బస్సుల్లో ప్లాస్టిక్ సంచుల్లో తినుబండారాలు,ఇతరత్రా ఆహారపదార్థాలు స్వీకరించి బస్సుల్లో పడేస్తున్నారు. ఇవన్నీ కూడా ఘాట్‌రోడ్లలో ఎక్కడబడితే అక్కడ పడిపేరుకుపోతాయి. దీన్ని గుర్తించిన టిటిడి అధికారులు ఆర్టీసి బస్సుల్లోనూ చెత్త సేకరణ చేయాలని,స్వచ్ఛందంగా ప్రయాణీకులు చెత్తను సీట్లవద్ద, సీట్ల క్రింద ,ఘాట్‌రోడ్లపై పడేయకుండా బస్సుల్లోనే ప్రవేశ తలుపులకు లోపలభాగంలో స్టీల్‌చెత్తబుట్టలను ఏర్పాటు చేశారు. చెత్తాచెదారం, వినియోగించి పడేసిన ప్లాస్టిక్ కవర్లును కూడా ఈ చెత్తబుట్టల్లో వేసేలా డ్రైవర్,కండక్టర్ ప్రయాణీకులకు సూచిస్తు న్నారు.తిరుమల-తిరుపతి మధ్య ప్రతిరోజూ 400వరకు ఆర్టీసి బస్సులు, మరో 60వరకు విద్యుత్‌తో నడిచే బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో ఇప్పటికే తిరు మల, తిరుపతి,అలిపిరి డిపో ఆర్టీసి బస్సుల్లో దాదాపు స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటు చేశారు. రోజువారీగా బుట్టల్లో చెత్తను తిరుపతిలో డంపింగ్ యార్డు వద్ద సేకరించుకునేలా చూస్తున్నారు. మొత్తంమీద ఆర్టీసి బస్సుల్లోనూ చెత్త,ప్లాస్టిక్ సంచుల సేకరణ మొదలవడంతో ఘాట్‌రోడ్లపై, తిరుమలకొండపై ఈ చెత్త క్రిందపడకుండా చూసే అవకాశం కలిగింది.



## కన్నులపండువగా గురుపౌర్ణమి గరుడసేవ

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి తిరుమలలో సోమవారం రాత్రి తనకెంతో ఇష్టమైన గరుడ్మంతుని వాహనంగా చేసుకుని సాయం సంధ్యవేళ గురుపౌర్ణమిన ఊరేగారు. శ్రీవేంకటేశ్వరస్వామి మహామహిమాన్వితమైన దేవుడు. సోమవారం రాత్రి భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం సాగింది. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు.పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తానుదాసుడని తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్ఠుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. మెల్లగా మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు. గరుడ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మకు శివయ్య సారె

**శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖచే ఉత్సవాలకు సమన్వయం చేయటానికి రాష్ట్రంలోని ఒక ఆలయం ప్రాధాన్యత మరో ఆలయానికి తెలిసే విధంగా ఉత్సవాల సందర్భంగా సారె' అందించే సత్సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టింది. ఈ నేపథ్యంలో విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న' శాకాంబరి ఉత్సవాలకు' రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల నుంచి సారె అందించేందుకు ఆదేశించింది. ఈనేపథ్యంలో సోమవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారెను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సంప్రదాయ బద్దంగా సారెను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు, డిప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,వేద పండితులు రామకృష్ణ, కృష్ణమూర్తి, రాకీ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, ప్రముఖులు నరసింహారాజు(నంద) భాస్కర్ ముదిరాజ్, సుబ్బారావులు సారె తీసుకెళ్ళగా వారికి ఆలయ మర్యాదలతో దుర్గమ్మ ఆలయ చైర్మెన్ కె. రాంబాబు,ఇఒ రమాప్రభ స్వాగతం పలికారు. వేదపండితుల వేద మంత్రాల సాక్షిగా' సారెను' అమ్మవారికి అందించారు. ఇఒ భ్రమరాంబ వారికి ఆలయ మర్యాదలతో ఆశీర్వదాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.



## ఈ యేడాది అధికమాసం!

### ఏడుకొండలదేవుడికి రెండు బ్రహ్మోత్సవాలు

### సెప్టెంబర్ 17నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు

### అక్టోబర్ 14నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిదిరోజులుపాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరం గవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం. కరోనా వైరస్ పూర్తిగా నిర్వీ ర్యం అయిన తరువాత ఈ ఏడాది అధికమాసం రావడంతో రెండుసార్లు బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించనుంది. సాధారణంగా సెప్టెంబర్‌మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండువారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారు చేస్తారు. భారతదేశంలోనే మరే ఆలయంలోనూ జరగని విధంగా ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలేశుని ఆలయంలో అంగ రంగవైభవంగా జరిగే 'బ్రహ్మోత్స వాలు'కు దేశవిదేశాల నుండి లక్షలాది మంది భక్తులు నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తారు. ఇష్టదైవమ్ వాహనసేవలను వీక్షించి పునీతులవుతారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమాసం కావడంతో రెండుదఫాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 17వతేదీ నుంచి 26వరకు ,తిరిగి అక్టోబర్ 14నుండి 23వతేదీ వరకు కన్నులపం డువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు శ్రీవేంకటేశ్వరస్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చకస్వాముల వాక్కు. వాహనసేవల్లో పాల్గొన్న భక్తులకు స్వామి వారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం.ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకు రార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహ ణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంపడు తుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు.బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సారధ్యంలో దేవదేవుని బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

# లింగమనేని గెస్ట్‌హౌస్‌పై వైఎస్సార్సీ విషప్రచారం



### నాడు వైఎస్‌కు సక్రమం అన్పిస్తే.. ఇపుడు జగన్‌కు అక్రమమా?

### కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ వక్రభాష్యం

### అమరావతిలో క్విడ్‌ప్రోకో ఎక్కడ జరిగిందో? సమాధానం చెప్పాలి

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా

**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులతో తమకు గిట్టనివారిపై విషప్రచారమే పరమావధిగా జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు..సిఎం జగన్ అవినీతి నీలిమీడియా, కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ న్యాయవాదుల తీర్పులకు వక్రభాష్యాలు చెబుతోందని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతిలో ఏం క్విడ్ ప్రోకో జరిగిందో? ఎలా జరిగిందో? ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎక్కడుందో ఆ నీలి మీడియా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. కాగితాలకే పరిమితమైన ఇన్నర్ రింగ్‌రోడ్డుకోసం చంద్రబాబు క్విడ్‌ప్రోకోకి పాల్పడ్డారని చెప్పటం నిజంగా సిగ్గుమాలిన తనమే అని అన్నారు.. కరకట్ట పక్కనున్న లింగమనేని గెస్ట్‌హౌస్‌పై ఎసిబి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఒకలా ఉంటే, ఆ నీలి మీడియా వాటిని తనకునచ్చినట్టు మార్పుచేసుకని, తెదేపా అధినేతపై బురద జల్లడానికి పాకులాడుతోందని అన్నారు. న్యాయస్థానమిచ్చిన తీర్పు ఈ కథనాలు రాసే నీలిమీడియాకు అర్ధం కాలేదా? అని అన్నారు.

ఎసిబి కోర్డు చాలా స్పష్టంగా ఈ ఆస్తిపై (లింగమనేని గెస్ట్‌హౌస్) తదుపరి లావాదేవీలు, క్రయవిక్రయాలు జరపడం కానీ, ఎక్కడా తనఖా పెట్టడంగానీ, కోర్టు అనుమతి లేకుండా చేయవద్దు..' అని చెప్పిం దన్నారు. న్యాయం స్థానం అలా చెబితే ఈ నీలిమీడియా మాత్రం నేరాలు, ఘోరాలు జరిగిపోయినట్ట అభూతకల్పనలు, అసత్యాలతో దుష్ప్రచారానికి తెరలేపిందన్నారు. ప్రజలను నమ్మించటానికి విషప్రచారం చేయటం, తాను అనుకున్నది జరిగాక తేలుకుట్టిన దొంగలా సైలెంట్‌గా అయిపోవటం జగన్‌రెడ్డి మొదట్నుంటీ అలవాలటే అన్నారు. నాడు తండ్రి వైఎస్ సక్రమ కట్టం అని నిర్ధారించిన నిర్మాణాన్ని ఇపుడు కొడుకు అక్రమ కట్టడం అనటం పైశాచికత్వం కాక మరేంటని అన్నారు. జగన్ చేసిన దుష్ప్రచారంలో ప్రధానంగా రాజధానిలో ఇన్‌సైడర్ జరిగిందనటం, ఆయన ప్రభుత్వం అతని నీలిమీడియా వైకాపా అధికారంలోకి రాకముందు చేసిన విషప్రచారాన్నే ఇపుడు చేస్తున్నారుగానీ, వాస్తవాలు ఏంటో నిగ్గుతేల్చలేదన్నారు.. అధికారరం చేపట్టి నాలుగేళ్లు అవు తున్నా. అదే ప్రచారమా? అని అన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతూ రాజధానిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఏం జరిగిందో అనే విషయంపై ఎందుకు నిజానిజాలు నిగ్గుతేల్చి దోషులను శిక్షించలేకపోయారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.. అటాచ్ చేయటం అంటే అసలు జగన్ అవినీతి అక్రమాస్తుల్లో జరిగిన అటాచ్ గురించే మాట్లాడాల్సి ఉంటుందన్నారు. ఆయన నీలిమీడియా, ఛానల్ ఎపుడో అటాచ్ అయ్యాయని అన్నారు.

లింగమనేని గెస్ట్‌హౌస్‌ను అటాచ్ చేస్తే చంద్రబాబు వచ్చిన నష్టమేమీలేదని, 2015లో జీఒ నెం 3739 ద్వారా నాటి ప్రభుత్వం ఆ గెస్ట్‌హౌస్‌ను అప్పటి సిఎం అధికారిక నివాసంగా ప్రకటించిందన్నారు. దానిపై 10.3.2020న అక్రమ కట్టడం అని జగన్ నిగ్గుతేల్చారని, జగన్ అక్రమ కట్టడం అంటున్న లింగమనేని గెస్ట్ హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చింది దివంగత రాజశేఖ రరెడ్డి అని, 2005లో నాటి ఉడా విభాగం లింగమనేని గెస్ట్‌హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చిందన్నారు. అంతేకాదు అక్కడి సమీపంలో ఆశ్రమాలు, ప్రకృతి వైద్యశిబిరాలు, మఠాలు, ఇస్కాన్ మందిరాలు ఉన్నాయని, చంద్రబాబు నివాసం ఉండే గెస్ట్‌హౌస్ అక్రమ కట్టడమైతే, దాంతోపాటు ఉన్నవన్నీ కూడ అక్రమకట్టడాలేగా అని చెబుతూ, మరి వాటికెందుకు జగన్ ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజల ఆస్తి అయిన ప్రజావేదికను కూల్చి వేసినపుడు జగన్‌రెడ్డి సైకోయిజం ప్రజలకు అర్ధమైందన్నారు. జగన్ కక్ష సాధింపులు, వేధింపులు సహా ఆయన చేసే ప్రతిపనికి భవిష్యత్‌లో తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని బొండా హెచ్చరించారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం.22 నుండి 24 వరకు/2023-24 తేది: 28.06.2023
గుంటూరు పరిధిలో గల గుంటూరు ఛానల్ 2023-24 ఆర్థిక సం॥నకు గాను కి.మీ. 0.000 నుండి కి.మీ. 47.000 పరిధిలోని మేజర్లు, మైనర్లు వద్ద తూటు కాడ, నాచు మరియు గుర్రపుడెక్క తొలగించుట కొరకు 6 పనులు చేపట్టుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 6 పనుల విలువ: రూ.18.40 లక్షలు. టెండర్లను దాఖలు చేయుటకు తేది: 30.06.2023 నుండి 14.07.2023, సా.5.00 గం. వరకు. వివరాలు: www.tender.apeprocurement.gov.in ఫోన్: 0863-2234193.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, నీటిపారుదల విభాగము, గుంటూరు
DIPR.No.10017/CL/Advt/1/1/2022-23, తేది: 03.07.2023

వార్త

ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి. వ్యక్తులకు గాక, భావాలకు విలువనిస్తాయి.
- డి. టోక్విల్లి

# చుక్కల్లో కూరగాయల ధరలు!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలాచేయాలో అధ్యయనం చేయడం నైపుణ్యం, సంపూర్ణంగా అమలు చేయడం సామర్థ్యం అంటారు. కొన్ని సందర్భాల్లో పాలకులకు ముందుచూపు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులతోపాటు ఊహించని విధంగా పెరిగిన, పెరిగిపోతున్న కూరగాయల ధరలు సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా టమోటా ధరలు ఆకాశాన్నంటాయి. కిలో వంద రూపాయల నుండి రూ.160వరకు పెరిగిపోయాయి. వర్షాలు పడడం మరింత ఆలస్యం అయితే రెండువందల రూపాయల వరకు వెళ్లినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని వ్యాపారవర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొంత చొరవచూపి రైతుబజార్ల ద్వారా కిలో యాభైరూపాయలకు అందిస్తున్నది. ఒక్కరికి ఒకే కిలో అంటూరేషనింగ్ పెట్టారు. ఇంటిల్లిపాదీ కొన్ని చోట్ల క్యూలు కట్టి కిలోచొప్పున తీసుకుంటున్నారు. బహుశా టమోట చరిత్రలో ఇలాంటిపరిస్థితుల్లో గతంలో లేవనే చెప్పొచ్చు. మొన్నటివరకు కిలోపది, ఇరవై రూపాయల వరకే అన్న టమోట ఒక్కసారిగా ఎందుకు ఈ స్థాయికి పెరిగిపోయిందో చెప్పలేకపోతున్నారు. అంతకు ముందు కొనేవారు లేక కోసిన కూళ్లు కూడా రాక ఎన్నో క్వింటాళ్లు రోడ్లమీద పారబోసిన రైతులెందరో ఉన్నారు. పాలకులకు ముందస్తు వ్యూహంలేకపోవడం, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు సలహాలు ఇవ్వలేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే విమర్శలను కొట్టి వేయలేం. అదే సమయంలో కొందరు దళారులు ఇలాంటి పరిస్థితులను ముందుగానే ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. గతంలో ఉల్లిగడ్డ విషయంలో కూడా ఇదే జరిగింది. దేశవ్యాప్తంగా కూరగాయల సాగు రానురాను తగ్గిపోతున్నది. కూరగాయల రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు కూడా తగ్గాయనే చెప్పొచ్చు. సామాన్యులకు నిత్యం అవసరమయ్యే కూరగాయలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం పాలకుల కనీసకర్తవ్యం. రైతులకు ఆమేరకు చేయూతను అందించి ప్రోత్సహిస్తేనే అది సాధ్యమవుతుం ది. గత రెండుమూడు దశాబ్దాలుగా ఆ బాధ్యతను పాలకులు విస్మరించారనే చెప్పొచ్చు. భారత్‌లో దాదాపు డెబ్బైలక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సుమారుపది కోట్ల టన్నుల కూరగాయలు ఉత్పత్తి అవుతున్నాయని అంచనా.కానీ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కావలసిన ఉత్పత్తి జరగడంలేదు. ప్రస్తుత అవసరాల్లో అరవై శాతం మాత్రమే తీరుతుందని అంచనా. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రెండు దశాబ్దాల్లో పెరగబోతున్న జనాభాకు కూరగాయల లోటు తీవ్రంగా ఉండబోతున్నది. వాస్తవంగా చూస్తే ప్రపంచంలో కూరగాయల ఉత్పత్తిలో చైనా తర్వాత రెండోస్థానం భారత్‌దే.కానీ మన ఉత్పాదకత ప్రపంచ సగటుతోకానీ చైనాతో గానీ పోల్చితే చాలా తక్కువనే చెప్పొచ్చు. కాలం చెల్లిన నాసిరకం విత్తనాలతో మనరైతులు సాగుచేస్తూ నష్టపోతుంటే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతనవంగడాలతో చైనా లాంటిదేశాలు తమ ఉత్పాదకతను యేడాదియేడాదికి పెంచుకుంటూ ముందుకు వెళ్లుతున్నాయి. ఇక దేశంలో 175రకాల కూరగాయలు పండిస్తున్నా టమోట,క్యాబేజీ,కాలిఫ్లవర్, వంగ, ఉత్పత్తులే అధిక శాతం ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఫలితంగా బీదాబిక్కే కాదు సామాన్యులు, మధ్యతరగతి వారు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్నడబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏవస్తువు ధరఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కూలినాలి చేసుకునే వారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీద ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయవర్గాలదే సమస్య అంతా. కూరగాయల సాగు పెంచడం ఒక్కటేదీనికి పరిష్కారమనేది అందరికి తెలిసిందే. సహజంగా కూరగాయల సాగు నగరాలకు, పట్టణాలకు సమీపంలోఉన్న గ్రామాల్లో చేసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. నగరాలపట్టణాల పరిసరప్రాంతాల భూముల్లో ఎనభైశాతంపైగా ప్లాట్లుగా మారిపోయాయి. దీనికితోడు గిట్టుబాటుకూడా కాకపోడంతో కూరగాయల సాగుకు రైతులు విముఖత చూపుతున్నారు. పంట ఏకకాలంలో మార్కెట్‌లోకి వస్తే ధరలు కుప్పకూలుతున్నాయి. గిట్టుబాటుధరలు లభించక కూరగాయల రైతులు నష్టపోతున్నారు.కష్టమోనష్టమో అలవాటైనసాగు అని మరొకసారి ప్రయత్నం చేద్దామని ధైర్యం చేస్తున్న కొందరు కూరగా యల రైతులకు చేదు అనుభవాలే మిగులుతున్నాయి. రకరకాల కారణాలతో నష్టాల ఊబిలో ఇరుక్కుపోతున్నారు. దీనికితోడు దళారుల హస్తలాఘవంతో మరింతగా ఇక్కట్లపాలవుతున్నారు. రైతుబజార్లను రైతులే నేరుగా వినియోగదారులకు అమ్ముకునేవ్యవస్థను ఏర్పాటు చేసినా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేదు. దళారులే రైతుల అవతారం ఎత్తి రైతుబజార్లను ఆక్రమించుకున్నారు. ఇది అధికారులకు కూడా తెలియందికాదు. అయినా ఏమీ చేయలేని నిస్సహాయకస్థితి. కొండెక్కిన కూరగాయల ధరలు ఇప్పట్లో దిగివచ్చే అవకాశాలు కన్పించడంలేదు. దళారుల చేతిలో దగాపడుతున్న రైతులు కూరగాయల సాగువిస్తీర్ణం తగ్గించుకోవడంతో రానున్న రోజుల్లోపరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. విత్తే స్థాయి నుంచి విక్రయించే వరకు కూరగాయల రైతులను ఆదుకుంటేతప్ప ఈపరిస్థితి అధిగమించలేమనే వాస్తవాన్ని పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది.



యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.
డీగాల్



ఏ కాలంలో అయినా ఒక జాతి భవిష్యత్తు యువకుల భావాల మీద ఆధారపడి ఉంటుంది.
కార్లైల్

## ప్రజావాక్కు

### నిత్యావసరాల ధరలు పైపైకి

రుతుపవనాలు ఆలస్యం కావడంతో వర్షాలు లేక కూరగాయలు,నిత్యావసరాలధరలు విపరీతంగా పెరిగిపోయాయి. సామాన్యులకు అందనంత ఎత్తుకు దూసుకుపోతున్నాయి. టమోట సెంచరీ దాటిపోగా ఇతర కూరగాయలు ధరలు సైతం దాదాపుగా అర్థసెంచరీ దాటాయి. క్యాబేజీ, బీరకాయ, పచ్చి మిర్చి, బెండ,దొండవంటి కూరగాయలు సైతం కిలో అరవై రూపాయల నుండి ఎనభై రూపాయల వరకు పలుకుతున్నా యి. ఇతర నిత్యావసరాలైన ఎండుమిరపకాయలు, పల్లీలు, పప్పులు సైతం అందనంత ఎక్కువ ధరలో సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. నిత్యావసరాల ధరల అదుపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### ప్రశ్నించడం మన బాధ్యత

అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటివారిని చిన్నచూపుచూస్తారు.వాళ్లమంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోటప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరిన్నీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17 నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి.

-ఎన్.కృష్ణ, కృష్ణాజిల్లా

### మందగిస్తున్న మౌలిక రంగాలు

దేశ అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3 శాతం నుండి 4.3శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీకరిగిపోయాయి.ఈ నెల23తో ముగిసిన వారంలో ఫారెక్స్ రిజర్వులు 2,901 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి.అక్టోబర్ 2021లోఫారెక్స్ రిజర్వుల రికార్డుస్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే.

-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, వరంగల్

### మానసిక రుగ్మతలు నివారించాలి

ఇటీవలకాలంలో ప్రజలలో మానసిక రుగ్మతలు ఎక్కువైనాయి. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రజలలో పాపభీతి దైవభక్తి లేకుండాపోయింది. పురాణకాలంలో శ్రీరామచంద్రుడు, సత్యంకోసం14ఏళ్లు అరణ్య వాసం చేశాడు. పంచపాండవులు అస్త్రశస్త్రాలు చేతిలో ఉండికూడా సత్యంకోసం 12ఏళ్లు అరణ్యవాసం. ఒకయేడు అజ్ఞాతవాసం చేశారు. సాక్షాత్తు భగవంతుడు శ్రీకృష్ణుడు అండదండలు ఉండి కూడా పాండవులు కష్టాలు పడ్డారు. మనమెంత ప్రతి మనిషికి కష్టాలు సుఖాలు కామనే. కావునా ప్రతి భారతీయుడు పురాణగ్రంథాలు చదివి వాటి సారాన్ని గ్రహించాలి.

-సరికొండ, రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఇటువంటివి ప్రభుత్వరంగ బ్యాంకులలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నాటికి రూ. 36,012 కోట్లు ఉన్నాయి. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐ తెలిపింది. ఇటువంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకరించినప్పుడే ఖాతాదారుల పూర్తి వివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోకపోవడమే.

-కె.నరేంద్రకుమార్, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వ్యవసాయ సంఘాలను బలోపేతం చేయాలి

*ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్యబ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి.*

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాలు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. వాటి ద్వారా రైతాంగం పంట రుణాలు పొందటం తేలిగ్గా ఉంటుంది. ఎటువంటి రుసుము చెల్లించకుండానే గ్రామ రైతులు ఈ సంఘాల ద్వారా పంట రుణాలు, ఎరువులు పొంది, పంటలు వచ్చిన తర్వాత తిరిగి చెల్లించేవారు. కొంతకాలం గడిచిన తర్వాత పది రూపాయలు ఇచ్చి సంఘంలో సభ్యులుగా చేరి ఆ సంఘం ద్వారానే ప్రాంతీయ వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంకుల నుంచి పంటరుణాలు పొందేవారు. గ్రామ సొసైటీ, ఎరువులు, విత్తనాలు తీసుకొచ్చి సంఘం సభ్యులకు అందించేది. ప్రస్తుతం పరపతి సంఘాల్లో సభ్యుల సంఖ్య తగ్గిపోయింది. సభ్యత్వ రుసుము 300 రూపాయలైంది. ఈ సంఘాల ఎన్నికలు కూడా పంచాయతీ ఎన్నికల మాదిరిగా తయారయ్యాయి. గెలుపు కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.ఫలితంగా ఈ సంఘాల్లో కూడా అవినీతి తీవ్రస్థాయికి చేరింది. ఎన్నికల్లో గెలిచి అధికారంలో ఉన్నవారు తమకు ఇష్టమైన వారినే కొత్తగా సభ్యులుగా చేర్చుకుంటున్నారు. నేడు ఈ సంఘాలు కుదించుకుపోతూ పంట రుణాలతోపాటు రైతాంగ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమవుతూనే ఉన్నాయి. భారతదేశంలో సహకార ఉద్యమం 19వ శతాబ్దం చివరిలో ప్రారంభమైంది. రైతుల బాధలను తగ్గించడానికి గ్రామాల్లో అధిక వడ్డీలను దండుకునే వారి నుండి రక్షణ కల్పిస్తామంటూ బ్రిటిష్ వలస పాలకులు భారతదేశంలో రైఫీసెన్ తరహా సహకార ఉద్యమాన్ని అనుసరించింది. పూణె, అహ్మద్‌నగర్‌లోని రైతులు వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో సహకార సంఘం అనే పదం ముందుకు వచ్చింది. 1903లో బెంగాల్ ప్రభుత్వ సహకారంతో మొదటి క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పడింది. 1904 కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ యాక్ట్ ఆఫ్ ఇండియా 1904లో రూపొందించబడింది. 1912లో ఆ చట్టానికి కొన్ని సవరణలు చేసి మరో సహకార చట్టం రూపొందించారు.1918లోసహకారం రాష్ట్ర అంశంగా మార్చారు. 1938లో రుణమాఫీ, భూమి మెరుగుదల కోసం రుణాలు అందించడానికి భూమి తనఖా బ్యాంకులు ఏర్పడ్డాయి. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా 1939లో సీజనల్ అగ్రికల్చర్ కార్యకలాపాల కోసం సహకార సంఘాలను రీఫైనాన్సింగ్స్ చేయడం జరిగింది. రైతాంగ ఆందోళనలకు భయపడి వలస పాలకులు వ్యవసాయ సహకార చర్యలు తీసుకున్నా అవేవిరైతాంగాన్ని వడ్డీ వ్యాపారుల బారి నుండి కాపాడలేకపోయాయి. అధికార మార్పిడి చేసుకున్న భారత పాలకులు రైతాంగం ఎడల,వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ఎడల వలస పాలకుల విధానాలనే అనుసరిస్తున్నారు. సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తూ రైతాంగానికి రుణాలు అందకుండా చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ సహకార బ్యాంకులకు నాబార్డు నిధులు కేటాయిస్తే, దాని నుండి జిల్లా సహకార బ్యాంకులకు, దాని నుంచి ప్రాంతీయ బ్యాంకులకు నిధులు విడుదల అవుతాయి. ప్రాంతీయ బ్యాంకులు ప్రాథమిక సహకార కమిటీల రైతులకు రుణాలు ఇవ్వాలి. సహకార బ్యాంకులు ప్రాథమికంగా రైతులకు చిన్న మొత్తాల రుణగ్రహీతలకు రుణ సహకారం అందించాలి.ఈ బాధ్యతను నేడు సహకార సంఘాలు, సహకార బ్యాంకులు సరైనరీతిలో నెరవేర్చలేకపోతున్నాయి. ఇవి ఇచ్చే రుణమొత్తం తగ్గిపోతూ నామమాత్రంగా తయారైంది.1980



సంవత్సరం వరకు రైతాంగానికి రుణాలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాయి. వాణిజ్య బ్యాంకుల వద్దకు వెళ్లే రైతులు చాలా తక్కువగా ఉండేవారు. నూతన ఆర్థిక విధానాల, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, పాలకులు ప్రైవేటీకరణ విధానాల వలన వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల, బ్యాంకుల వ్యవస్థ బలహీనపడి సేద్యరుణాల్లో వాణిజ్య బ్యాంకుల ఆధిపత్య ఏర్పడింది. 2015 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 92,789 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలుండగా 63వేల సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి. 12.11 కోట్ల సభ్యులు ఉన్నారు.ఉన్న సంఘాలనే మూతపడేలా చేస్తున్న కేంద్రప్రభుత్వం కొత్తగా రెండులక్షల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పడం, రైతాంగాన్ని మోసం చేయడమే. రాబోయే సాధారణ ఎన్నికల్లో రైతాంగం ఓట్లుపొందడం కోసం రైతాంగాన్ని మభ్యపెట్టేందుకే కొత్త సంఘాల ప్రకటన. ఆంధ్రప్రదేశ్‌లో 4061 వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వీటిలో అధికశాతం పంట రుణాలకే పరిమితంగా ఉన్నాయి. ఇతర రుణాల్లో అధికార పార్టీ రాజకీయ జోక్యం ఎక్కువగా ఉంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రాజకీయ పరపతి కేంద్రాలుగా మారుతున్నాయి.ఈ సంఘాల్లో అవినీతి పేరుకుపోతున్నది. పెద్ద నోట్ల రద్దు సమయంలో సహకార బ్యాంకులు కుంభకోణాలకు నిలయంగా మారాయి. కేంద్ర ప్రభుత్వ లొసుగులను ఉపయోగించుకుని రైతుల పేరుతో సంపన్న వర్గాలు కోట్లాది రూపాయలు సహకార బ్యాంకుల్లో జమ చేయడం, వాటి అవినీతికి నిదర్శనం.రాష్ట్రంలోని ప్రాథమిక సంఘాల్లో 45 శాతం నష్టాల్లో ఉన్నాయి. నాబార్డు జాతీయ సమ్మిళిత అధ్యయనం (2016-17) ప్రకారం దేశంలో సంస్థాగత రుణాలు పొందుతున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య చాలా తక్కువ ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో 26, మధ్యప్రదేశ్ 35, రాజస్థాన్ 31 శాతం గ్రామీణ కుటుంబాలకే రుణాలు అందగా వీరిలో సంస్థాగత రుణాలు పొందినవారు 16,21,19 శాతం ఉన్నారు. వాస్తవంగా పొలం దున్ని పంటలు పండించే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు భూ యజమానులకు ఇస్తున్నట్లుగానే పంట రుణాలు సైతం వారికే ఇస్తున్నాయి. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.కౌలు రైతులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా లక్షన్నరవరకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వుబ్యాంకు సూచనలను బ్యాంకులు పాటించడం లేదు. క్రమక్రమంగా రైతాంగానికి సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలు తగ్గిపోతున్నాయి. 2015-16లో సహకార బ్యాంకులద్వారా రైతులకు ఇచ్చినరుణాలు 17 శాతం ఉంటే 2018 నాటికి 12 శాతం తగ్గిపోయాయి. ఇదే కాలంలో వ్యవసాయ రుణాలు 3.39 లక్షల కోట్లకు పెరిగాయి. దీన్ని గమనిస్తే సహకార బ్యాంకుల రుణాలుతగ్గి,వాణిజ్యబ్యాంకుల రుణాలు పెరిగాయి. 2020లో 76 శాతం రుణాలు వాణిజ్య బ్యాంకులే రైతులకు ఇచ్చాయి. వాణిజ్య బ్యాంకుల రుణ నిర్ణయం వడ్డీ విధానం రైతాంగానికి నష్టదాయకంగా ఉంది. రైతుల పేరుతో సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువగా పొందుతున్నాయి. ఇంతకముందు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్య బ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి. ●

# సంపన్నుల వలసల ప్రభావం ఎంత?




డాక్టర్ తిరుణహరి శేషు

పదిహేడువందల యాభైయేడు నుంచి 1947 వరకు అంటే దరిదాపు 200 సంవత్సరాలు బ్రిటిష్‌వారు భారతదేశాన్ని పరిపాలించిన రోజులలో భారతదేశం నుండి హోంఛార్జీల రూపంలో (బ్రిటిష్ సైన్యానికి అధికారులకు చెల్లించే జీతాలు, పెన్షన్లు అప్పులపై వడ్డీ) ఎంత సంపద తరలించ బడిందో తెలుసుకోవడానికి దాదాబాయి నౌరోజీ డ్రైన్ థియరీని (సంపద తరలింపు) ప్రతిపాదించారు అంటే బ్రిటిష్ పాలనా కాలంలో భారతదేశం నుండి బ్రిటిష్ హోం చార్జీల రూపంలో సంపద తరలించబడింది అనేది నాటి సత్యం. అయితే ప్రస్తుతం భారతదేశంలోని సంపన్నులు విలాసవంతమైన జీవనం మెరుగైన శాంతిభద్రతలు కాలుష్యానికి తావులేని చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం తక్కువపన్నులు కల ఆస్ట్రేలియా యూఏఈ, సింగపూర్, అమెరికా, స్విట్జర్లాండ్ లాంటిదేశాలకు తరలివెళ్తున్నారనేది నేటి వాస్తవం. 2022లో 7500 మంది సంపన్నులు 2023లో దరిదాపు 6500 మంది సంపన్నులు భారత్ నుండి విదేశాలకు వెళ్లిపోయే అవకాశంఉందని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు సంపన్నుల కదలికల తీరుపై విశ్లేషించే హేన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ 2023 వెల్లడి చేసింది. ఒక్క భారతదేశం నుండికాదు చైనా, యూకే, రష్యాలలాంటి దేశాల నుండి కూడా సంపన్నులు పెద్దఎత్తున వలస వెళుతున్నారని హేన్లీ రిపోర్టు అభిప్రాయపడింది. ఒక మిలియన్ డాలర్లకంటే ఎక్కువ సంపద ఉన్నవారు అల్ట్రా రిచ్‌గా 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపద ఉన్న వారిని సెంటీ మిలియన్లుగా ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆస్తి ఉన్నవారిని బిలియనీర్లుగా పిలవబడుతున్నారు. భారతదేశంలో బిలియనీర్లసంఖ్య ఒకసంవత్సర కాలంలో 122 నుండి 166కు పెరిగింది అని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడి చేసింది. అమెరికా, చైనాల తరువాత బిలియనీర్లు అత్యధికంగా ఉన్న మూడో దేశం భారత దేశమే. భారతదేశంలో ఒక మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్లకంటే ఎక్కువ



సంపద కలవారు దరిదాపు 345842గా ఉన్నారు. విచిత్రం ఏమిటంటే చైనా, భారత్ లాంటి దేశాలలో ప్రతి సంవత్సరం సంపన్నుల సంఖ్య పెరగడమే కాదు ఈ రెండు దేశాల నుండి పెద్ద మొత్తంలో సంపన్నులు వలస వెళ్లుతున్నారు అనేది కూడా వాస్తవం. భారతదేశంలో 40 శాతంపైగా సంపద కేవలం ఒక్క శాతంసంపన్నుల చేతిలోనే కేంద్రీకృతమైందని ఆక్స్‌ఫామ్2002 నివేదిక తెలియచేస్తుంది. ఇలా సంపదను ఇక్కడ పోగేసుకున్న వారందరూ విదేశాలకు తరలి వెళ్లడం వలన భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపెడుతుందా అనే చర్చకూడా జరుగుతుంది. వలస వెళుతున్న మెజార్టీ సంపన్నులు విలాసవంతమైన సౌకర్యవంతమైన జీవనం హోదా కోసం వెళుతున్నారు. వారి పెట్టుబడులను వ్యాపారాలు ఇక్కడే ఉండటం వలన ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం ఉండదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రపంచీకరణ సాంకేతికీకరణ నేపథ్యంలో పెట్టుబడులు వ్యాపారాలు ఎవరు ఎక్కడ నుంచైనా నిర్వహించే వెసులుబాటు ఏర్పడింది. కాబట్టి సంపన్నుల వలసల వలన పెద్దగా ప్రభావం ఉండకవపోచ్చు. కానీ సంపన్నులతోపాటు వారు పెట్టుబడులు కూడా తరలిపోతేనే ఆర్థిక వ్యవస్థపై ప్రభావం ఏర్పడుతుంది. భారత్ నుండి మిలియనీర్లు వెళ్లిపోతున్నా పెద్దగా నష్టం ఉండదు. దేశంలో అంతకంటే ఎక్కువ మిలియనీర్లు తయారవుతారని న్యూ వరల్డ్ వెల్త్ పరిశోధక సంస్థ చీఫ్ ఆండ్రూ అమోయిల్స్ అభిప్రాయపడినారు. ఆరోగ్యకరమైన జీవనం పన్నుల సరళత్వం వారి సంపదకి రక్షణ,ఆర్థిక స్వేచ్ఛ లాంటి అంశాలు సంపన్నులు వలస వెళ్లడానికి కారణమవుతున్నాయి. కాబట్టి భవిష్యత్తులో భారతదేశం పెట్టుబడుల ఆకర్షణపైనే కాకుండా సంపన్నులను కూడా ఆకర్షించగలగాలి. విదేశాలకు వెళ్లే సంపన్నుల సంఖ్యను తగ్గించగలగాలి. బ్రిటిష్ కాలంలో భారతదేశం నుండి సంపద తరలిపోతే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత అవకాశాలు లేక మేధో సంపత్తి తరలిపోయింది. ఇప్పుడు సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత సంపన్నులు తరలిపోతున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే వలసల రూపం మారింది కానీ వలసలు మాత్రం ఆగలేదు. ఆక్స్‌ఫామ్ నివేదిక చెప్పినట్లు భారతదేశంలో సంపన్నులు పెరగడమేకాదు అసమానతలుకూడా పెరుగుతున్నాయి. కాబట్టి అసమానతలు తగ్గకుండాప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా మెజార్టీ ప్రజలకు ఉపయోగం ఉండదు. ●

# యుగ పురుషుడు వివేకానందుడు



రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశ సంస్కృతిని, ఆధ్యాత్మిక చింతనను, విదేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద. ఉపన్యాసాల ద్వారా భారత యోగ, వేదాంత శాస్త్రాలను ఖండాంతరాలు దాటించిన వ్యక్తి ఆయన. అమెరికాలోని చికాగోలో, ఇంగ్లాండులో ఆనాడు చేసిన ఆయన ప్రసంగాలను భారతసమాజం గర్వంగా గొప్పగా నేటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటుంది. పాశ్చాత్య దేశాల్లో అడుగు పెట్టిన తొలి హిందూ సన్యాసి కూడా వివేకానందుడే కావడం విశేషం. ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. 'లేవండి, మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి' వంటి వివేకానంద సూక్తులు ఇప్పటికీ ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన వివేకానందుని వ్యక్తిత్వాన్ని ఆయన జయంతి, వర్ధంతుల సందర్భంగా భారతీయులు యేటా స్మరించుకుంటున్నారు. ఆయన సేవలను స్మరిస్తూ భారత ప్రభుత్వం వివేకానంద జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుతోంది. స్వామి వివేకానంద 1863 సంవత్సరం జనవరి 12 తేదీన మకర సంక్రాంతి రోజున ఒక బెంగాలీ కుటుంబంలో కోల్‌కత్తాలో జన్మించారు. జులై 4, 1902న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. చిన్న వయసులోనే ఎన్నో పాశ్చాత్య, తత్వశాస్త్ర గ్రంథాలు, నవలలు, చరిత్రలు, అన్ని మతాల గ్రంథాలు, ఇలా ఎన్నో చదివేవారు. జీవించింది కేవలం 39 సంవత్సరాలే కానీ శతాబ్దాల పాటు చెరిగిపోని ముద్రవేశారు. తూర్పు, పశ్చిమ సంస్కృతుల మధ్య ఒక వారధి నిర్మించారు. మన దేశానికి ప్రపంచ దేశాల్లో గౌరవం తెచ్చిన గొప్ప వ్యక్తి. ఆయన జీవితం మొత్తం మీద తనకుంటూ చేసుకున్నది, దాచుకున్నది ఏది లేదు. ఆయన విదేశాలలో ఎలాంటి ముద్ర వేశారంటే ఇప్పటికి అమెరికాలో ఒక వీధికి 'స్వామి వివేకానంద స్ట్రీట్' అని పేరు పెట్టుకున్నారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, లోకమాన్యతిలక్, బిపిన్ చంద్రపాల్ వంటి ఎంతో మంది స్వాతంత్ర్యయోధులకు వివేకానందుడే ఆదర్శం. 'మీరు ఇండియా గురించి తెలుసు కోవాలనుకుంటే స్వామి వివేకానంద గురించి చదవండి' అన్నారు విశ్వకవి



నేడు స్వామి వివేకానంద వర్ధంతి

ఠాగూర్. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. రామకృష్ణ మఠాన్ని స్థాపించి తద్వారా భారతీయ యువతకు దిశా నిర్దేశం చేశారు. భారత దేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని, యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు.అందుకే 'డబ్బు లేనివాడు కాదు, జీవితంలో ఒక ఆశయం అంటూ లేనివాడు అసలైన పేదవాడు' అనే వారు వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైర్యంగా బతకమని' దేనికి భయపడవద్దని చెపుతుండే వారు. 'ఇనుప కండరాలు, ఉక్కునరాలు కలిగిన కొంత మంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మనదేశంలో యువత మనసులో స్ఫూర్తినింపిన వారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయనపుట్టిన రోజు జనవరి 12ను 'నేషనల్ యూత్ డే'గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో, పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. వ్యక్తి విజయవంతమైన జీవితం గడపడానికి కొన్ని సూత్రాలను వివేకానందుడు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావనలతో వ్యక్తిలో నిస్వార్థమైన వైఖరులు ఏర్పడతాయని వివరించారు. సుఖదుఃఖాలు నాణేనికి రెండు పార్శ్వాలు లాంటివి. కాబట్టి సానుకూల దృక్పథంతో ఉండాలి. కష్టాలు వచ్చినప్పుడు ఏడుస్తూ కూర్చుంటే సమయం వృథా అవుతుందే తప్ప ప్రయోజనం ఉండదు. విశ్వంలో ప్రతి అంశం తార్కిక ఆలోచనలతో ముడిపడి ఉంటుంది. కాబట్టి తార్కిక ఆలోచనలతో ప్రపంచాన్ని అవగాహన చేసుకోడానికి ప్రయత్నించాలి. ఎవరి సామర్థ్యంపై వారికినమ్మకం ఉండాలి. ఇతరులపై ఆధారపడే విధానానికి స్వస్తి పలకాలి. 'మందలో ఉండకు, వందలో ఉండటానికి ప్రయత్నించు' ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, కెరటం నాకు ఆదర్శం, లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు. మతం అనేది సిద్ధాంత రాద్ధాంతాలలో లేదు. అది ఆచరణలో ఆధ్యాత్మికులుగా పరిణతి చెందడంలో మాత్రమే ఉంది. ఈ ప్రపంచం బలవంతులకు మాత్రమే సహాయపడుతుంది.ఇలా యువతకు వివేకానందుడు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశారు. జీవితం నిరాశనిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయభ్రాంతులకు గురైనప్పుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్లి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నప్పుడు స్వామి వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు, సూక్తులను చదవాలి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు యుగపురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. ●

# గుంటూరు వార్త

# 'స్పందన' అర్జీలను గడువులోగా పరిష్కరించాలి: కలెక్టర్

గుంటూరు, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సుదూర ప్రాంతాలనుంచి వచ్చి స్పందన కార్యక్రమంలో అందించిన అర్జీలను నిర్ణీత గడవులోగా తిరిగి రీఓపెన్ కాకుండా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటరామిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు



లలితా, మోవిడి వాణి, సాయిశ్రీ జిల్లాలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజల నుంచి 170 అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖలవారీగా రీఓపెన్ అయిన అర్జీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షిస్తూ వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డీఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, యగంధర్‌కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదనరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ గుర్రం బ్రహ్మయ్య, జిల్లా పంచాయతీ అధికారి కేశవ రెడ్డి, ఐసిడిఎస్ పీడీ మనోరంజని, డిఇఒ శైలజ, డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రావణ్‌బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, ఎల్‌డిఎం మహిపాల్‌రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇవిఎంలు భద్రపరిచిన గోదాములో కలెక్టర్ తనిఖీ

గుంటూరు, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుంటూరు ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో ఇవిఎంలను భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సోమవారంతనిఖీ చేశారు.. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాములను వేసిన సీళ్ల తొలగించి తాళాలు తీసి గోదాములోపల ఉన్న ఇవిఎంలు ఉంచి బాక్స్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించి తిరిగి గోదాముకుతాళాలు వేసి సీళ్లు



వేయించారు.ఇవిఎం గోదాము భద్రత విషయంలోరాజీపడకుండా అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు సిద్ధార్థ్, బహుజన సమాజ్ పార్టీ తరపున చింతనగండ్ల వాసు, కాంగ్రెస్ పార్టీ తరపున బొట్ల బ్రహ్మయ్య, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## ధ్యానమందిరంలో భక్తిశ్రద్ధలతో 'గురుపౌర్ణమి' వేడుక

గుంటూరు కల్చరల్, జూలై 3, ప్రభాతవార్త : స్థానిక కొత్తపేటలోని శ్రీ గణేశ్వరరావు వీధిలో కొలువైఉన్న శ్రీ షిర్డిసాయి నాధుని ధ్యానమందిరంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు.వేకువ జామున బాబా వారికి కాకడ హారతులు,పంచామృతాభిషేకాలు,సాయిచాలీసా,సాయి స్తోత్ర రత్నావళి,అనంతరం మధ్యాహ్నం హారతి సమర్పించారు.అనంతరం భక్తులకు తీర ్ధప్రసాద వితరణ గావించారు.ఈ సందర్భంగా శ్రీ షిర్డి



సాయిబాబా వారి ధర్మప్రచారకులు ముద్ద రంగారావు,వేపూరి జనార్ధనరావులను కొత్తపేట జగన్నాథస్వామి శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానాల చైర్మన్ జయప్రకాష్‌రెడ్డి,ధ్యానమందిరం బాధ్యులు వివిఎల్ నరసింహారావు,భక్తులు ఘనంగా సత్కరించారు.సాయంత్రం ముత్తై ్తదువులచే లలితా సహస్రనామాలు,సాయి భక్తి సంగీత విభావరి జరిపారు.కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు నారాయణ శర్మ,మాలతి వెంకటేశ్వరరావు,కె.మానస ప్రసాద్,ప్రమీల,అపర్ణ,కోటేశ్వరి,వేణు,మార్కెట్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్వీ రంగారావు జయంతి

గుంటూరు కల్చరల్, జూలై 3, ప్రభాతవార్త : సుమారు మూడు దశాబ్దాల పాటు 300చిత్రాలకు పైగా అద్భుతంగా నటించిన యసీ ్వరంగారావు మహానటుడిగా,నటసామ్రాట్‌గా యావత్తుదేశంలో విశేష కీర్తి గడించారని,అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న



కళాకారులు,గాయకులు,వివిధ రంగాల ప్రముఖులు నివాళులర్పించారు.ఎస్వీ రంగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రంగస్థల నటుడు పి.ఘనశ్యామాచార్యులు మాటా ్లడుతూ తెలుగు వారందరికీ అభిమాన నటుడుగా ప్రసిద్దిచెందిన యసీ ్వ రంగారావు కీచకుడిగా,ఘటోత్కచుడిగా,ధుర్యోధనుడు,రావణాసురుడిగా తనకుతానే సాటిగా,వేరొకరు ఆపాత్రల్లో ఇమడలేరన్నట్లు ఖ్యాతిగడించారన్నారు.కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి,గాయకుడు జగన్మోహనరావులు అనేక చిత్రాల్లో విభిన్నపాత్రలు పోషించిన తన అదు ్భత నటనాచాతుర్యంతో సగటు ప్రేక్షకుని మదిలో సైతం చెరగని ముద్ర వేశారు ఎస్వీ రంగారావు అన్నారు.కార ్యక్రమంలో ఎన్ తిరుపతయ్య,ఆర్ఎల్ ప్రసాద్,రామారావు తదితరులు నివాళులర్పించారు

# 108 అంబులెన్స్ సేవలు మరింత బలోపేతం

## -కొత్తగా 146 వాహనాలను ప్రారంభించిన సిఎం జగన్

అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి: తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం వద్ద నూతన 108 అంబులెన్స్‌లను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేస్తూ కొత్తగా 146 అంబులెన్స్‌లను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు విడదల రజనీ, కెవి ఉషశ్రీచరణ్, దాడిశెట్టి రామలింగేశ్వరరావు, బాపట్ల ఎంపి నందిగం సురేష్, వైద్యఆరోగ్యశాక స్పెషల్ సిఎస్ ఎంటి కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి,మురుగుడు హనుమంతరావు, కల్పలతారెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్,ముస్తఫా, అన్నాబత్తుని






శివకుమార్, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడుతో కలిసి లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. కొత్త 108 వాహనంలో వైద్యపరికరాలు, సౌకర్యాలను సిఎం పరిశీలించారు. కార్యక్రమంలో జెసి జి.రాజకుమారి, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ ఎంఎన్ హరేంద్రప్రసాద్, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, రాష్ట్ర సమాచార హక్కు చట్ట కమిషనర్ శామ్యూల్ జోనథన్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర కృష్ణబలిజ, పూజల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ మణికంఠ, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సహాయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, జిడిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ షాదీ తోఫా నూర్‌భాషా ముస్లీంలకు అమలుచేయాలి

గుంటూరు విద్య, జూలై 3, ప్రభాతవార్త : నూర్ భాషా కులస్తులకు ముస్లీం మైనార్టీలకు అమలయ్యే పథకాలు వర్తిస్తాయి కానీ కొంతమంది అధికారుల అలసత్వం,సాంకేతిక లోపం మరియు శాఖల మధ్య సమన్వయలోపం వల్ల అన్యాయం జరుగుతుందని గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షులు స్టార్ మస్తాన్ జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు.సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఆ మేరకు వినతిపత్రం అందజేశారు..ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ముస్లీం నూర్ భాషాలకు అన్యాయం జరగకుండా వైఎస్సార్ షాదీ తోఫా పథకం అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు స్టార్ మస్తాన్ తెలిపారు.

## అఖిల భారత దళిత గిరిజన సంక్షేమ సంఘం ఏపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రభుదాస్



గుంటూరు విద్య, జూలై 3, ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా ఎసీ ్స,ఎస్టీ,బిసి మైనార్టీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామిక ఉద్యమాలు చేస్తున్న అఖిల భారత దళిత గిరిజనుల సంక్షేమ సంఘం ఏపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంటా ప్రభుదాస్ ని నియమించినట్లు ఏఐఎస్‌సిఎస్‌టిడబ్ల్యూఏ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ మనవల ఆంజనేయులు తెలియజేశారు.ఆ మేరకు నియామక ఉత్తర్వులను అందజేసినట్లు ఆయన తెలియజేశారు.గత 25సంవత్సరాల నుండి దళిత,బహుజనుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ప్రజాస్వామిక ఉద్యమాల్లో చురుగ్గాపాల్గొంటూ గుంటూరు జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ నుండి "సేవారత్న" గౌరవపురస్కారం పొందిన ప్రభుదాస్ భవిష్యత్‌లో కూడా ఏఐఎస్‌సిఎస్‌టిడబ్ల్యూఏ ద్వారా సమాజానికి తన సేవలు అందించాలని కోరుతున్నట్లు ఆంజనేయులు తెలిపారు.తనను అఖిల భారత దళిత గిరిజన సంక్షేమ సంఘం ఏపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేసిన ఏఐఎస్‌సిఎస్‌టిడబ్ల్యూఏ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ మనవల ఆంజనేయులు కు గంటా ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,భవిష్యత్తులో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని ప్రభుదాస్ తెలియజేశారు.

## గుంటూరు రైల్వేస్టేషన్‌లో సెల్‌ఫోన్ దొంగ అరెస్టు

గుంటూరు, జూలై 3, ప్రభాతవార్త : స్థానిక రైల్వేస్టేషన్‌లో అరిపిలి డేవిడ్ ని రైల్వేస్టేషన్‌లోని ఒకటవ నెంబర్ ప్లాట్‌ఫామ్ పై అనుమానంగా తిరుగుట గమనించిన జిఆర్‌పి సిఐ గంగా వెంకటేశ్వర్లు మరియు ఎస్సైలు శ్రీనివాసరావు,రమేష్ ఆర్‌పిఎఫ్ ఎస్సై బి.నాగేశ్వరరావు సిబ్బంది ఆ యువకుడ్ని ఆపి తనిఖీ చేయగా సిమ్‌లు లేని మూడు సెల్‌ఫోన్‌లు ఉన్నట్లు గుర్తించి వాటి గురించి ప్రశ్నించగా పొంతనలు లేని సమాధానాలు చెప్పడంతో అతన్ని స్టేషన్‌కు తరలించి గట్టిగా విచారించగా రైళ్ళల్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకోగా గుంటూరు పోలీస్టేషన్‌లో రిజిస్టర్ అయిన కేసులోవి అని గుర్తించి సుమారు రూ.43వేల విలువకలిగిన మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు జిఆర్‌పీ సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## జాంబవ మాదిగ మహార్షి గురుపూజ

గుంటూరు కల్చరల్, జూలై 3, ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని శ్రీ మోహనరంగ నాయకస్వామి దేవస్థానంలో సోమవారం మాజీమంత్రి,గుంటూరు జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవర ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 7.30గంటలకు ఆది జాంబవ మాదిగ మహార్షి గురుపూజ,10.30నుంచి 12.30గంటల వరకు పూజాకార్యక్రమం హోమం కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.పూజా కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు ముఖ్యఅతిధిగా పాల్గొనగా,శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి,గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు,మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు,రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు,పలువురు ప్రజాప్రతినిధులు,వైసీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ కాంస్య పతాక విజేత రేష్మి

గుంటూరు స్పోర్ట్స్, జూలై 3, ప్రభాతవార్త : ఇటీవల ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరిగిన ఆలిండియా అంతర్ రాష్ట్ర అథ్లెటిక్ పోటీల్లో గుంటూరుకు చెందిన కె.రేష్మి ఏపి నుండి పాల్గొని మహిళల జావ్‌లిన్ త్రో ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుపొందినందుకు స్థానిక కొత్తపేటలోని సహస్ర ఆర్థో అండ్ న్యూరో క్లినిక్ అధినేత ప్రముఖ ఆర్థోవైద్యులు డాక్టర్ ఎం.శివకుమార్ ఆయన తన క్లినిక్‌లో సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తమ సంస్థ ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని,రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు గడింప చేయాలని కోరారు.అనంతరం క్రీడాగాయాలకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఆమెకు సూచించారు.కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జివిఎస్ ప్రసాద్,మాజీ జాతీయ అథ్లెట్ దుర్గారావులు పాల్గొన్నారు.

## '12వ వేతన సవరణ సంఘం వెంటనే నియమించాలి'

గుంటూరు విద్య, జూలై 3, ప్రభాతవార్త : పిఆర్‌టియు గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఎల్ఎంపి స్కూల్లో జిల్లా అధ్యక్షులు జివిఎస్ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.7.2023నుండి ఉద్యోగులకు నూతన వేతన సవరణ స్కేల్ అమలు చేయాలని అందుకు 12వ వేతన సవరణ సంఘం నియమించాలని కోరారు.1.7.2018, 1.1.2019 నుండి ఇవ్వాల్సిన 2 డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని,11వ పిఆర్‌సీ లో 1.4.2021 నుంచి 31.12.2022 వరకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.+2హైస్కూల్లో నియమించిన పిజిటి లకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని అలాగే వారికి జీతాలు చెల్లించాలని కోరారు.ఎంఈఓ1, ఎంఈఓ2 పోస్టులకు జాబ్‌చార్ట్ విడుదల చేయాలని,మిగిలిన ఎంఈఓ1 పోస్టులను జెడ్పి హెచ్ఎం లచే భర్తీ చేయాలని కోరారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్‌కె అబ్దుల్ రజాయ్,జిలా అదనపు ప్రధాన కార్యదర్శిగా విసిహెచ్ ముక్కంటిని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు .

## వైభవంగా గ్రామోత్సవం

గుంటూరు కల్చరల్, జూలై 3, ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని శ్రీ సాయినాధుని సన్నిదానంలో గురుపూర్ణిమ మహోత్సవాలు ఐదవ రోజున సాయినాధుని ఉత్సవమూర్తిని రథంలో అధిష్టించి విద్యానగర్ పురవీధుల్లో గ్రామోత్సవం అత్యంత వైభవంగా దీపాలమద్య సాయిసంకీర్తనలు,కోలాటాలు,భజన బృందాల సాయి గీతాలాపనలతో నిర్వహించారు.ఏర్పాట్లను



ఆలయ గౌరవాధ్యక్షులు యడ్లపాటి అశోక్‌కుమార్,అధ్యక్షులు వడ్లమూడి శివరామకృష్ణయ్య,కార్యదర్శి స్వరూపారాణి,కోశాధికారి సంజీవరావు తదితరులు పర్యవేక్షించారు.

## విద్యుత్ బిల్లుల్లో ట్రూఅప్ చార్జీల భారాన్ని పూర్తిగా రద్దుచేయాలి

గుంటూరు కల్చరల్, జూలై 3, ప్రభాతవార్త : ఇప్పటికే వాడుకున్న కరెంటుకి రేట్లు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతుంటే ట్రూఅప్,సర్దుబాటు ఎఫ్‌పిపిసిఎ లాంటి పేర్లతో విద్యుత్ బిలుల భారాన్ని పెంచటాన్ని తక్షణం మానుకోవాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశం డిమాండ్ చేసింది.సమావేశానికి సంస్థ సీనియర్ సభ్యులు ఆర్ వెంకటరత్నం అధ్యక్షత వహించారు.సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలలుగా వస్తున్న విద్యుత్ బిల్లులతో జనం గగ్గోలుపెడుతున్నారని,ఏనాడో వాడుకున్న కరెంటుకి ఆనాడే బిల్లు కట్టేసినా,విద్యుత్ సంస్థలు లెక్కలువేసుకొని మీరు చెల్లించిన బిల్లులు చాలలేదు మాకు ఖర్చులు పెరిగాయి మళ్ళీ అదనంగా కట్టండి అంటూ వసూలు చేయడమ ఈ సర్దుబాటు చార్జీల మర్మమన్నారు.సమావేశంలో విద్యుత్ వినియోగదార్లు,మురళీకృష్ణ,మల్లేశ్వరరావు,హరి తదితరులు ప్రసంగించారు.

## విద్యతోనే విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యం

గుంటూరు కల్చరల్, జూలై 3, ప్రభాతవార్త : సృష్టికి ప్రతిసృష్టి చేయగల విశ్వకర్మ వారసులైన విశ్వబ్రాహ్మణులు వర్తమాన కాలంలో విద్యావంతులు అవడం ద్వారానే వారి సామాజిక,ఆర్థిక,రాజకీయ మనుగడ సాధ్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కందేపు సురేంద్రనాథ్ పేర్కొన్నారు. అరండల్‌పేట ఆంధ్ర రాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం ప్రాంగణంలో శ్రీ విశ్వకర్మ పేద విద్యార్థి సంక్షేమ సంఘం 26వ వార్షికోత్సవం సందర్భంగా పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాల నోటు పుస్తకాలు ఇతర విద్య ఉపకరణాలు పెద్దఎత్తున అందజేశారు.ఈ సందర్భంగా పేద విద్యార్థి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు



గోనుగుంట శేషగిరిరావును తుర్లపాటి శంభాయాచార్య లలిత కళా పురస్కారం అందజేశారు.తెలుగు ఫిలిం దర్శక నిర్మాత గన్నే వాసుదేవరావు,దారుశిల్పి కొమరవల్లి సాంబశివరావు,విశ్వకర్మ పీఠం వ్యవస్థాపకులు నందిపాటి నాగమల్లేశ్వరరావులను ఘనంగా సత్కరించారు.సభకు సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్నాల శివప్రసాద్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కడియాల సుబ్బారావు,మాజీ కార్పొరేటర్ చిర్రావూరి సాంబశివరావు,సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కందెపు వెంకట్రావు,బంగారు బాబు,శివరామకృష్ణ,కార్యదర్శి కట్టేవరపు కృష్ణారావు,కార్యనిర్వాహక కార్యదర్శులు సిహెచ్‌వెంకట వసంతరావు,పి శ్రీనివాస్,కోశాధికారి చిర్రావూరి సుధీర్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం

గుంటూరు కల్చరల్, జూలై 3, ప్రభాతవార్త : శృంగేరి పీఠాధిపతుల దివ్యాశీస్సులతో సంపత్‌నగర్ శ్రీ శారదా పరమేశ్వరీ దేవస్థానంలో భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞ మహోత్సవం ముగిసింది.108మంది పండితులు పారాయణాన్ని నిర్వహించారు.గణపతి హోమం,రుద్రహోమం,చండీ హోమాలతోపాటు పూర్ణాహుతి జరిగింది.పండితుల సన్మానం అన్న సంతర్పణ జరిగింది.చంద్రశేఖర ఘనాపాటి దత్తాత్రేయ శాస్త్రి,ఆంజనేయ చయనులు తదితర పండితోత్తములు పాల్గొన్నారు .ఆలయ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు సారథ్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

# కన్నుల పండువగా గురుపౌర్ణమి మహోత్సవాలు

**షిర్డినగర్ (కొల్లిపర) జూలై 3 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపరలోని షిర్డినగర్‌లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి మహోత్సవాలు కన్నుల తీపండువగా జరిగాయి. దీనిలో భాగంగా గురుపౌర్ణమి పర్వదిన సందర్భంగా సోమవారం ఉదయం స్వామివారికి అర్చకులు కొల్లిపర కుమారస్వామి, కొల్లిపర కుటుంబరావు, పరాశరం జగన్నాధాచార్యులు, పోగుల రామలింగేశ్వశర్మ మహాగణపతి పూజ కార్యక్రమం చేపట్టారు. అఖండ సాయినామ ఏకాహం ముగింపు కార్యక్రమం జరిగింది. అఖండ శత ఘటాభిషేకం, శ్రీసాయి సహస్ర నామార్చన వంటి పూజలు జరిగాయి. శ్రీసాయి సత్య వ్రత కల్పము మహిళలు చేపట్టారు. భక్తులు స్వామి వారి ఊయలసేవలో పాల్గొన్నారు. సుమారు 125 మంది మహిళలు సామూహికంగా వ్రతాన్ని నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుదిబండి చిన వెంకటరెడ్డి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ట్రాక్టర్‌పై సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. దాదాపు 5 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని గ్రామపెద్దలు దగ్గరుండి నడిపించారు. దూర ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు పొందారు. భక్తులు పవిత్ర శ్రీ గురు చరిత్ర పారాయణం సప్తహం నిర్వహించారు. ఆలయం విద్యుత్ కాంతులతో దగదగ మెరిసింది. భజన సమాజం వారు శ్రీసాయి నామంతో హోరెత్తించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు గుదిబండి చిన వెంకటరెడ్డి, కళ్ళం వీరారెడ్డి, అవుతు కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ఇదే విధంగా మండలంలోని వల్లభాపురం మున్నంగి, పిడపర్తిపాలెం, తూములూరు, శిరిపురం గ్రామాల్లోని సాయిబాబా మందిరాలలో గురుపౌర్ణమి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.



# నిరుపేదలకు ఉన్నత విద్య అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**కొల్లిపర, జూలై 3 ప్రభాతవార్త:** నిరుపేదలకు కూడా ఉన్నత విద్య అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు .ప్రధానోపాధ్యాయుడు భూపతినాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలను నాడు..నేడు పథకం ద్వారా కొన్ని కోట్లు రూపాయలతో ఆధునీకరణ చేయటం జరిగిందన్నారు. ప్రతి విద్యార్ధికి జీవితాన్ని మలుపుతిప్పేది విద్య మాత్రమేనన్నారు. పేద విద్యార్ధులకు సరైన వసతులు లేక విద్యను కోల్పోతున్నారని ముఖ్యమంత్రి అమ్మఒడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కొల్లిపర మండలంలో అమ్మఒడి ద్వారా రూ.5 కోట్ల 54 లక్షల 70 వేలు విద్యార్ధుల తల్లుల ఖాతాలో జమ చేయటం జరిగిందన్నారు. గత నాలుగేళ్ళలో అమ్మఒడి పథకం ద్వారా మండలంలో రూ.19 కోట్లు తల్లుల ఖాతాలో జమ చేయటం జరిగిందన్నారు. పిల్లలను పాఠశాలలకు పంపించే తల్లులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహం ఎంతో ఆసరాగా నిలుస్తోందన్నారు. అనంతరం విద్యార్ధుల తల్లులకు అమ్మఒడి చెక్కును ఎమ్మెల్యే శివకుమార్, ఎంపిపి భీమవరపు పద్మావతి స్థానిక నేతలతో కలసి పంపిణీ చేసారు. కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ ఆరిమండ మాధవి, ఎఆఈఆర్‌ఆర్ కళాశాల కోశాధికారి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, ఎంఇఓలు సాల్మన్‌రాజ్, ఝాన్సిలత, ఎంపీటీసీలు చిలుమూరు ఝాన్సి, కేశన శ్రీలత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**కొల్లిపర, జూలై 3 ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో రూ.7 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణానికి కృష్ణారెడ్డి స్థానిక నేతలతో కలసి వంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో డ్రేనేజీ నిర్మాణాలకు సుమారు రూ.60 లక్షలు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు .కార్యక్రమంలో నాయకులు భీమవరపు శివకోటిరెడ్డి, చిలుమూరు ఝాన్సి, పిల్లి గంగాధర్, కొల్లిపర నరేష్, బొమ్ము లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా అధికారమే లక్ష్యంగా బిసి వర్గాలు పనిచేయాలి

**-టిడిపి బిసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర**

**తాడేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా బిసీ వర్గాలు సన్నద్ధం కావాలని..మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర అన్నారు. మంగళగిరి డాక్టర్ ఆంజనేయ కాలనీలో ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావును ఆయన సోమవారం మధ్యాహ్నం పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి వర్గాలని ముఖ్యంగా చేనేత రంగాన్ని పూర్తిగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం దెబ్బతీసిందని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేనేతకు ఇచ్చిన సబ్సిడీలను భూస్థాపితం చేసే నాటికి 20మందికి చేనేత నేస్తం పథకాన్ని వర్తింపచేస్తుందని ఆయన విమర్శించారు. బిసీలకు ఏదో చేస్తున్నామని చెప్పి 56కార్పొరేషన్లు పెట్టి కూర్చొవడానికి కుర్చీ కూడా లేకుండా అవమానిస్తున్నారని రవీంద్ర ఆరోపించారు. రాబోయే ఐదు ఆరు మాసాలు కీలకమైన రోజులని పార్టీ శ్రేణులు బిసి వర్గాలు అప్రమత్తంగా ఉండి జగన్మోహనరెడ్డి ని, ప్రభుత్వాన్ని పారద్రోలే విధంగా కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వంగర లక్ష్మయ్య, జొన్నాదుల బాలకృష్ణ పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన

**మంగళగిరి, జూలై 3, ప్రభాతవార్త :** వైసీపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలపై పెనుభారం పడిందని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ధ్వజమెత్తారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి బస్టాండ్‌సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళా నేతలు, మహిళలను రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పెంచిన విద్యుత్ చార్జీలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ టిడిపి కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ళలో ఏడుసారు విద్యుత్ చార్జీలుపెంచి ప్రజలపై రూ.57వేల కోట్లకు పైగా భారం మోపిందన్నారు. విద్యుత్ చార్జీలు అడ్డగోలుగా పెంచడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం వైసీపీ ప్రభుత్వం మోపిందని విమర్శించారు. విద్యుత్ రంగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి చంద్రబాబునాయుడు ఐదు సంవత్సరాల కాలంలో మిగులు విద్యుత్ చూపించారని పేర్కొన్నారు. జగన్ కుటుంబం బినామీ కంపెనీలకు ప్రయోజనం చేకూరేలా వ్యవహరిస్తూ విద్యుత్ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. జగన్ అవినీతి దాహం వల్ల విద్యుత్ చార్జీల భారం పడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్‌ను నమ్మి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. బిల్లులు కట్టలేక ప్రజలు గుడ్డిదీపాలు వాడే పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తంచేశారు. వైసిపి విద్యుత్ సంస్కరణల వల్ల పరిశ్రమలు కూడా బయటకు వెళ్ళిపోతున్నాయని ఎద్దేవ చేశారు. రాష్టంలో నిత్యావసర వస్తువుల ధరలను కూడా విపరీతంగా పెంచడంతో వేతన జీవులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు కూడా భారీగా తొలగించారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే విద్యుత్ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైష్ణవి, కామినేని మౌనిక, ఊట్ల దుర్గా మల్లేశ్వరీ, అన్నెం కుసుమ, బొర్రా కృష్ణనందన, పత్తిరిపల్లి కృష్ణవేణి, యలమంచిలి పద్మజ, దామర్ల పద్మజ, మద్దిసాని ఈశ్వరీ, వాసా పద్మ, కానూరి నాగలక్ష్మీ, సారమేకల మాధవి, విజయ, ఊర్మిళ పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# సంక్షేమ పాలన వైకాపాతోనే సాధ్యం

**బాపట్ల. జులై 3, ప్రభాతవార్త :** సంక్షేమ పాలన వైకాపాతోనే సాధ్యమని చెప్పి చేసి చూపించన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డకే దక్కుతుందని శాసనసభ్యులు, మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. పట్టణంలోని రైలు పేట సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅ తిధిగా పాల్గొన్న మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకం అమూల్యమైందన్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో నే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తుందనా న్నరు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నుంచి లబ్ది అందకుండా మిగిలిపోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ సమస్య ఉన్నా దాన్ని పరిష్కరించాలనే చిత్తశుద్దితోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లబ్దిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న కారణాలతో పదకాలు అగిపోకూపదనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష పదకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ప్రతి వార్డు, సచివాలయ పరిదిలో సుమారు 10 రకాలకు పైగా సేవలను పొందవచ్చునన్నారు. అనంతరం లబ్దిదారులకు వివిద రకాల పథకాలకుసంబందించిన సర్టిఫికెట్‌లను అ ందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్, వైసిపి నాయకులు కాగిత సుదీర్‌బాబు, మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, శాయిల మురళీ, నాయకులు, కార్యక్తలు, లబ్ధిదారులు, సచివాలయ సిబ్బ ంది, పాల్గొన్నారు.



# భాజపా నేతలు అరెస్టుపై నిరసన

**మంగళగిరి, జూలై 3, ప్రభాతవార్త :** మంగళగిరి భారతీయ జనతాపార్టీ నాయకులు పిలుపునివ్వడంతో సోమవారం కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, రాష్ట్ర నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు అరెస్టు చేయడంపై స్థానిక బిజెపి నేతలు నిరసన వ్యక్తంచేశారు. సోమవారం మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్ర నేతృత్వంలో కార్యకర్తలతో బాప్టిజం ఘాటు వద్ద నిరసన చేపట్టడంతో పోలీసులు అందర్ని అరెస్టు చేసి దుగ్గిరాల పోలీస్టేషన్‌కు తరలించారు. దుగ్గిరాల పోలీస్టేషన్ వద్దకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా వెంకట శివనా న్రరాయాణ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ ఇరువురు వచ్చి సంఘీభావం తెలియజేసి పోలీస్టేషన్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా భాజపా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని క్రిస్టియన్ రాష్ట్రంగా మార్చే ప్రయతా న్నల్లో ఉన్నారని ఆరోపించారు. అలాగే ఇందులో భాగంగా ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరిలో వైసీపీ ప్రభుత్వం ఓటుబ్యాంకు పెంచుకోవడం కోసం మతమారి ్పడిని ప్రోత ్సహిస్తున్నారని విమర్శించారు. మంగళగిరిలో నిర్మించ తలపెట్టిన బాప్టిజం ఘాటును తక్షణం నిలిపివేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఉద్యమం చేపడుతుందని లీగల్‌గా కోర్టు ద్వారా అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేసే ప్రయత ్నం చేస్తూ ఉద్యమ కార్యక్రమం కూడా నిరంతరాయంగా చేపడతామని ప్రకటించారు. కట్టడాన్ని తక్షణం నిలుపుచేసి కోర్టు అభిప్రాయం మేరకు ముందుకు వెళ్ళి ఆలోచించాలని నాయకులు అధికారుల్ని పదేపదే కలసి తెలియజేస్తున్నా కూడా బేకాతర్ చేస్తూ నిర్మాణాన్ని చేపడుతూ ఉండడం వైసీపీ ప్రభుత్వం యొక్క దురహంకార చర్యని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇక్కడ నిర్మాణం చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా నిర్మాణం చేసి హిందూవులందర్ని కూడా క్రిస్టియన్స్‌గా మార్పుచేసి వారి ఓటు బ్యాంకుగా మార్చుకునే కుట్రలో ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని నిర్మాణం నిలిపి వేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. కార్యక్రమంలో పట్టణ విమోచ అధ్యక్షులు పంచల మధుసూదన్ ఉపాధ్యక్షులు తుమ్మ శ్యామ్‌కుమార్ ప్రధాన కార్యదర్శి కాండూరు భాను కిషోర్, ఓబిసి మోర్చా కార్యదర్శి కొక్కిరాల యశోధ కృష్ణ, కవుతరపు ధనుంజయ పొనూ న్రరు శ్రీనివాసరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుంటూరు ఛానల్లో తూటికాడ తొలగింపు

**-జనసేన ఆందోళనపై స్పందించిన అధికారులు**

**మంగళగిరి, జూలై 3, ప్రభాతవార్త :** గుంటూరు చానల్లో పేరుకుపోయిన తూటికాడ గుర్రపుడెక్క తొలగింపు పనులకు అధికారులు శ్రీకారం చుట్టారు. తాడేపల్లి వద్ద, కాజా వద్ద రెండు సెక్షన్ల పరిధిలో తూటికాడ తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. గుర్రపు డెక్క, తూటికాడ పేరుకుపోయి నీటిపారుదలకు అడ ్డంకిగా మారింది. 47కిమీ పొడవున్న గుంటూరు చానల్‌లో దిగువ ప్రాంతాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడు తున్నారు. మరోవైపు గుంటూరు నగరంతోపాటు అనేక గ్రామాలకు గుంటూరు చానల్ నీరే తాగునీరుగా వినియోగిస్తున్నారు .తూటికాడ, గుర్రపుడెక్క పేరుకుపోవడంతో గుంటూరు చానల్లో నీరు మురికిగా మారి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ సమస ్యపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 23న కాజా వద్ద ఆందోళన నిర్వహించారు. జనసేన పార్టీ నాయకుడు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో సొంతడబ్బుతో రెండు ప్రొక్లెయిన్ల ఏర్పాటు చేసి కొంతమేర తూటి కాడ గుర్రపు డెక్క తొలగించారు. ఇప్పటికైన అధికారుల స ్పందించి తూటికాడ గుర్రపుడెక్క తొలగించాలని నిరసన వ్యక్తంచేశారు. ఈ నేపధ్యంలో అధికారులు స్పందించి సుమారు రూ.50లక్షల వ్యయంతో గుర్రపు డెక్క తూటికాడ తొలగింపు పనులు చేపట్టారు. దీనిపై జనసేన నాయకుడు కంకణాల శంకర్ మాట్లాడుతూ గుంటూరు చానల్ సమస్యపై ఏప్రిల్ 23న ఆందోళన వ్యక్తంచేశామని చెప్పారు. అధికారులు స్పందించని నేపధ్యంలో గుంటూరు చానల్ మొత్తం రైతులతో కలసి ధర్నా చేస్తామని హెచ్చరించామన్నారు. జనసేన చేసిన ఆందోళనకు అధికారులు దిగొచ్చారన్నారు. ఆలస్యమైన గుంటూరు చానల్లో తూటికాడ, గుర్రపుడెక్క తొలగించే పనులు చేపట్టడం హర్షణీయమనా ్నరు. సమస్యపై స ్పందించి పనులు చేపడుతున్న అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై జనసేన నిరంతరం పోరాటాలు చేస్తుందని కంకణాల శంకర్ స్పష్టంచేశారు.



# మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**తాడేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :** ఉపాధి కోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళా స్వయం ఉపాధి పొందాలని, తన కాళ్ళపై తాను నిలబడాలన ్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీ శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మీ తెలిపారు. తాడేపల్లి పట్టణం, మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం సర్టిఫికేట్లు ,కుట్టుమిషన్లు పంపిణీచేశారు. 16వ బ్యాచ్‌లో 60రోజులపాటు శిక్షణ పొందిన 40మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచేశారు. ఇంక తాడేపల్లిలో 2బ్యాచ్‌లు, మంగళగిరిలో 4బ్యాచ్‌లు, దుగ్గిరాల్లో 2బ్యాచ్‌లు శిక్షణ పొందుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు ఇంటి దగ్గరే ఉండి పనిచేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ ఆసరా కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, ఆకుల జయసత్య, వింజమూరి ఆశాబాల, కొయ్యగూర మహాలక్ష్మీ, మంచికలపూడి వైష్ణవి, కామినేని మౌనిక, ఊట్ల దుర్గామల్లేశ్వరీ, అన్నె కుసుమ, బొర్రా కృష్ణనందన, పత్తిరిపల్లి కృష్ణవేణి, యలమంచిలి పద్మజ, దామర్ల పద్మజ, మద్దిసాని ఈశ్వరీ, వాసా పద్మ, కానూరి నాగలక్ష్మీ, సారమేకల మాధవి, అప్పల శాంతి, విజయ ఊర్మిళ పాల్గొన్నారు.



# శ్రీషిరిడి సాయిబాబాకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**పొన్నూరు, జూలై 3, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలగపాలెంలో కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రత్యేక పూజలు చేశారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య శ్రీ షిరిడి సాయిబాబాను దర్శించుకొని ఆశీస్సులు అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, అల్లం సాంబయ్య, అమిరినేని సాంబశివరావు, చక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# 175 స్థానాలు గెలవాలి

**పొన్నూరు, జూలై 3, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సోమవారం 108అంబులెన్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు పాల్గొని ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. 2024ఎన్నికల్లో 175స్థానాలు గెలిచే విధంగా పార్టీని బలోపేతం చేయాలని మందపాటికి సూచించారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఎవరి పరిధిలో వారు పార్టీని బలోపేతం చేసి అనుకొన్న లక్ష్యాన్ని చేరాలని జగన్ మందపాటికి సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి తీసుకొంటున్న చర్యల గురించి, డిజిటల్ గ్రంథాలయాల గురించి జగన్‌కు మందపాటి వివరించారు.



# తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

**పొన్నూరు, జూలై 3, ప్రభాతవార్త:** గురు పౌర్ణమిని పురస్కరించుకొని తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్ నందమూడి లక్ష్మీ పార్వతిని శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థి, వైకాపా ఓసీయూత్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని శాలువాలతో మెమొంటోతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందుకొన్నారు. ఈ సందర్భంగా వారిరువురి మధ్య రాష్ట్రంలోని జగన్ పాలనపై కొద్ది సేపు చర్చ జరిగింది. అన్ని వర్గాలకు సమానమైన ప్రాతినిధ్యం ఇస్తూ పథకాలను అమలు చేస్తున్నారని, మంత్రి వర్గంలో కానీ, నామినేటెడ్ పదవుల్లో తదితరాల్లో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ ప్రజలందరి మన్ననలు అందుకొంటున్నారని ఇరువురు మాట్లాడుకొన్నారు. 2024లో 175స్థానాలు సాధించేందుకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.



# చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, జూలై 3, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని ఇండోర్ స్టేడియాన్ని ఎమ్మెల్యే కిలారి సోమవారం సందర్శించి అక్కిడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేతో కరచాలనం చేసేందుకు పోటీ పడ్డారు. విద్యార్థులందరికీ ఎమ్మెల్యే కరచాలనం చేశారు. బాగా చదువు కొంటున్నారా..?జగనన్న విద్యా కిట్లను పంపిణీ చేశారా..? మధ్యాహ్నా భోజనం బాగుంటుందా..? మెనూ ప్రకారం ఆహారపదార్థాలను వండి పెడుతున్నారా.?వంటి ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, నాయకులు బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు తదితరులున్నారు.



# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతాం

**- మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్**

**పొన్నూరు, జూలై 3, ప్రభాతవార్త:** పట్టణాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా సోమవారం 20, 22వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 80మంది కార్మికులు రెండు వార్డుల్లో కాలువలను శుభ్రం చేయడం, కాలువలు, రోడ్ల వెంట వున్న చెత్తాచెదారాలు, ముళ్ళపొదలను తొలగించడం చేశారు. కాలువల్లో వున్న సిల్ట్‌ను తొలగించారు. దోమల నివారణకు మలాథిన్ ఆయిల్‌ను పిచికారి చేశారు. ప్రజలు కూడా బాధ్యతగా మెలిగి మునిసిపల్ కార్మికులకు సహకరించాలన్నారు. చెత్తా చెదారాలను కాలువల్లో పడవేయవద్దని సూచించారు. తడి, పొడి, హానికర చెత్తను విడివిడిగా అందించాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ టిబిఎస్ఎన్ ప్రసాద్‌కు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**పొన్నూరు, జూలై 3, ప్రభాతవార్త:** మండల, పట్టణ పరిధిలోని పలు దేవాలయాల్లో, సంస్థల్లో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గురువు సత్కరించడం, గౌరవించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అందులో భాగంగా గురువులను సత్కరించి వారి ఆశీస్సులు అందుకొన్నారు. గురు పౌర్ణమినే వ్యాస పౌర్ణమి అని కూడా అంటారు. స్థానిక సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీ సా ్వమివారికి ప్రత్యేక అభిషేకాలు, అన్నాభిషేకాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాలను రంగు రంగుల పువ్వులతో అందంగా అలంకరించారు. షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ ఎఆర్‌కెవెస్టీ సాయి స్వయంగా ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. బాబా ఆశీస్సులు అందుకొన్నారు. తెలగపాలెం రామమందిరం వద్ద ఉన్న షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకార్చనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. కమిటి సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.



# సాయిబాబా మందిరంలో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**తాడేపల్లి, జూలై 3, ప్రభాతవార్త :** మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెదవడ్లపూడి సత్యషిర్డి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పాతూరి నాగభూషణం ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం కూడా ఏరా ్పటుచేయడం జరిగింది. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొని శ్రీస్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ముఖ్య అతిధులను ఆలయ చైర్మన్ పాతూరు నాగభూషణం శ్రీస్వామివారి జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పాతూరి శ్రీనివాసరావు కార్యనిర్వాహక అధికారి జవ్వాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు



**దాచేపల్లి, జులై 3, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని దాచేపల్లి జెడ్పీటిసీ మైలగొండ్ల కృష్ణకుమారి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మాదినపాడు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యాక్రమం జరిగింది. ఈ కార్యాక్రమంలో అర్హులేన వారందరికి దృవపత్రాలను అందించారు. ఈ కార్యాక్రమంలో మండల తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపిడిఓ శోభారాణి, వైస్ ఎంపిపి కందుల జాను, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# డంపింగ్‌యార్డును తొలగించాలి : సిపిఐ

**నరసరావుపేట టౌన్, జూలై 3 ప్రభాతవార్త :** డంపింగ్‌యార్డును తొలగించాలని సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. డంపింగ్‌యార్డు వలన దుర్వాసన వస్తుందని నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, శ్రీనివాసరెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. టిడ్కో గృహాల వద్ద డంపింగ్‌యార్డు వలన వాహనదారులకు, పాదాచారులకు, స్కూల్, కాలేజీ విద్యార్థులకు ఇబ్బంది కలగడంతో పాటు అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. డంపింగ్‌యార్డును పదేపదే తగులపెట్టడం వలన రోడ్డుపైకి పొగ చేసి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

# ఎస్పీ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. తన నాగలి తగులపెడితే నష్టపరిహారం చెల్లించలేదని అచ్చంపేట మండలానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. స్థల వివాదానికి సంబంధించి దుర్గి మండలానికి చెందిన వారు ఫిర్యాదు చేశారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన వారు అద్దెకు ఉంటూ దానిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని మహిళ ఒకరు ఫిర్యాదు చేశారు. ఆయా ఫిర్యాదులపై ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి స్వయంగా భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమాన్ని ప్రవల్లిక సత్యం పర్యవేక్షించగా అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, డిఎస్పీ చిన్నికృష్ణ, పల్లపు రాజు, ఆదినారాయణ, రవిచంద్ర పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, ఇతర సమస్యలపై కలెక్టర్‌కు టిడిపి ఫిర్యాదు

**రొంపిచర్ల, జూలై 3 ప్రభాతవార్త :** పట్టణంలో పారిశుద్ధ్యం సక్రమంగా లేదని, అక్రమ మైనింగ్ నియోజకవర్గంలో జరుగుతుందని, అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు డాక్టర్ అరవింద్‌బాబు సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించాలని కోరారు. ఈటి రోడ్డు, కోటప్పకొండ, గురవాయపాలెం, ములకలూరు గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ జరుగుతుందన్నారు. పర్యావరణానికి హాని చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వర్షాకాల సీజన్‌లో పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. జొన్నలగడ్డ ఎస్సీ కాలనీకి చెందిన అమ్మాయి క్యాన్సర్‌తో బాధ పడుతుందని వారికి ఆర్ధిక సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు నాయకులుకొల్లి బ్రహ్మయ్య, మీరావలి పాల్గొన్నారు.



# గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త :** గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి – సుస్మిత దంపతులు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బాబాకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. సత్తెనపల్లిరోడ్డులోని సాయిబాబా మందిరంలో జరిగిన వేడుకల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ వేద మంత్రాల ఆశీర్వాదంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ప్రతి ఏడాది అత్యంత వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు, పూజాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినం దించారు. అదే బాబా శేష వస్త్రాన్ని, తీర్థ ప్రసాదాలను కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గోపిరెడ్డి దంపతు లకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నకరికల్లులో యువకుని అనుమానాస్పద మృతి

**నకరికల్లు, జూలై 3 ప్రభాతవార్త :** నకరికల్లులో యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన యర్రంశెట్టి మల్లికార్జున (25) మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. రైలు పట్టాలపై మృతదేహం లభించింది. ఈ సంఘటన గ్రామంలో కలకలం రేపింది. కాగా టాపీ మేస్త్రీగా ఆయన మృతుడు జీవనం సాగిస్తున్నారు. స్థానికులు ఉదయాన్నే రైలు పట్టాలపై మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్తుల సందేహాలతో పాటు కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్ ర్యాలీ

**నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ మేజర్ బిఎస్‌ఆర్‌కె రాజు ఆధ్వర్యంలో ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్ ర్యాలీ జరిగింది. సోమవారం ఎన్‌సిసి విద్యార్థులు పుణీత్ సాగర్ అభియాన్ సముద్రాలను, నదులను, సరస్సులను శుద్ధిపరిచే కార్యక్రమంపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్ పాల్గొని మాట్లాడారు. అన్ని దేశాలలో వాతావరణ సమస్య పెరిగిందన్నారు. గాలి, నీరు, భూమి మానవాళికి ప్లాస్టిక్ వలన హాని కలుగుతుందన్నారు. పర్యావరణాన్ని కలుషితం చేసే వాటిని వినియోగించవద్దన్నారు. నదులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ కాలుష్య నివారణ

**నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త :** వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ కాలుష్య నివారణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్లాస్టిక్ మానవ జీవితంలో భాగమైనట్లు తెలిపారు. బక్కెట్లు, డబ్బాలు, సంచులు ఏదో రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తుందన్నారు. ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదమన్నారు. ప్లాస్టిక్‌ను రీ సైక్లింగ్ చేసే అవకాశం లేకపోవడం వలన భవిష్యత్తులో పెద్ద ప్రమాదం ఎదురవుతుందన్నారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్, సురేష్, కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు పాల్గొన్నారు.

# మహానటుడు ఎస్.వి.రంగారావు

**నరసరావుపేట టౌన్, జూలై 3 ప్రభాతవార్త :** మహానటుడు ఎస్.వి.రంగారావు అని పలువురు వక్తలు తెలిపారు. ఆయన 105వ జయంతి కార్యక్రమం శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, స్వర్ణ చిన్నరామిరెడ్డి, పి.వి.ఎస్.ఆర్.ప్రసాద్, రత్నాకరం రాము, గంధం యజ్ఞవల్క్యశర్మ, ఇందిరా శాస్త్రీ, ఈవూరి వెంకటరెడ్డి, రంజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరకాసుడు, ఘటోత్కచుడు, మహోదరుడు, రావణుడు, భీష్ముడు, దక్షుడు వంటి పురాణ పాత్రలకు ఆయన ప్రాణ ప్రతిష్ఠ చేశార న్నారు. అదే విధంగా జమిందార్‌గా, రైతుగా, పోలీస్ ఆఫీసర్‌గా ఆయా పాత్రల్లో ప్రేక్షకులను అలరించినట్లు తెలిపారు. 1966లో జకర్తాలో ఉత్తమనటుని అవార్డు పొందారని, ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లకు తండ్రిగా వారి సినిమాలలో విలన్‌గా నటించి మెప్పు పొందారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పెట్లూరివారిపాలెంలో కమ్యూనిటీ హాలుకు భూమిపూజ

**- హాజరైన మంత్రి, ఎమ్మెల్యే**

**నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త :** మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాలుకు భూమిపూజ కార్యక్రమం సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకత్వం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమిపూజ అనంతరం వారు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. మొత్తం రూ.55 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు నిర్మాణం కాబోతుందన్నారు. ఎం.పి. కె.వి.పి.రామచంద్ర రావు అమ్మమ్మ వారి ఊరు కావడంతో ఆయన స్వయంగా రూ.25 లక్షల సొంత నిధులను ఇందు కోసం ఇవ్వడం జరిగిందన్నారు. మరో రూ.30 లక్షలు జిల్లా నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల లోపు కమ్యూనిటీ హాలును నిర్మించేందుకు, ప్రారంభించేందుకు సూచన చేశామన్నారు. వేగవంతంగా నాణ్యతగా కమ్యూనిటీ హాలు పనులు జరగాలని, పంచాయితీరాజ్ పర్యవేక్షణలో పనులు నిర్వహిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అదే విధంగా ఇటీవల రూ.25 లక్షలతో చర్చి నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. మాదిగపల్లెలోనూ రూ.25 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు త్వరలో భూమిపూజ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు – సుబ్బాయమ్మ, జెడ్పీటీసీ చిట్టిబాబు పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# వాసవీ సేవా సమితి సిల్వర్ జూబ్లీ వేడుకలు

**కారంపూడి, జూలై 3 ప్రభాతవార్తః** నరసరావుపేటలోని శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపంలో వాసవీ సేవా సమితి సిల్వర్ జూబ్లీ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కారంపూడికి చెందిన వాసవీ సేవాదళ్ అధ్యక్షుడు భవిరిశెట్టి రామారావుకు ఉత్తమ సేవా పురస్కారానికి అందించారు. వేసవి కాలంలో దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు, మజ్జిగ అందించడం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు రామారావు ఈ పురస్కారం అందుకున్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్రాల గురు పెద్దన్న, గుంటూరు జీఎస్టీ కమిషనర్ రాజేశ్వరరావు, సెంట్రల్ ట్యాక్స్ సూపరింటెండెంట్ సీహెచ్ ఈశ్వరరావులు చేతుల మీదుగా ఈ పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇమ్మడిశెట్టి గోవర్ధనరావు, కోశాధికారి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలు

**కారంపూడి, జూలై 3 ప్రభాతవార్తః** స్థానిక గాంధీబొమ్మ సెంటర్లోని నగరేశ్వరస్వామి మండపం వద్ద సోమవారం వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యాన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ ముక్తేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ సేవలను మరింత విస్తృత పరచాలన్నారు. ఇంటర్నేషనల్ స్థాయిలో వాసవీ క్లబ్ మంచి గుర్తింపు పొందిందన్నారు. అనంతరం నిరుపేదలకు నూతన వస్త్రాలను, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగమల్లేశ్వరరావు, భవిరిశెట్టి రామారావు, నాగేశ్వరరావు, శైలజ, కృష్ణారావు, కర్నాటి నరసింహారావు, ఆతుకూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

**కారంపూడి, జూలై 3 ప్రభాతవార్తః** దాచేపల్లి రోడ్డులోని సర్వేనంబరు 299–2బిలో గల ప్రభుత్వ భూమి 60 సెంట్లలో సుమారు 35 సెంట్లు గ్రామ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు శ్మశాన వాటికకు ఉపయోగించుకుంటున్నారు. మిగిలిన 25 సెంట్లు ప్రభుత్వ భూమిగా ఉంది. కాగా ప్రస్తుతం గ్రామానికి చెందిన మర్రి శేషయ్య మరికొందరు వారి వర్గానికి శ్మశాన వాటికకు కేటాయించిన 35 సెంట్లు సరిపోవడం లేదని, కొంత భూమిని కేటాయించాలని జగనన్నకు చెబుతాం కార్యక్రమం ద్వారా అర్జీలు దాఖలు చేశారు. అయితే సదరు భూమిలో అన్నపురెడ్డి రాము, శ్రీను, మరికొందరు ఆధీనంలో ఉంచుకొని ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణలు చేపడుతుండడంతో ఆ పనులను నిలుపుదల చేయాలని, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిర్మాణాలు చేపట్టవద్దని తహసీల్దార్ ఆదేశించారు.



# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**కారంపూడి, జూలై 3 ప్రభాతవార్తః** కారంపూడి పట్టణంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ఎస్‌పీ కాలనీ వద్ద ఉన్న సాయి నాథుని ఆలయంలో స్వామి వారికి నూతన సింహాసనం ఏర్పాటు చేశారు. దేవాలయాల కూడలిలోని షిర్డీ సాయి సత్యసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆయా చోట్ల స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలతో అలంకరించారు. భక్త భజన మండలి సభ్యులు భక్తి గీతాలను ఆలపించారు. భారీగా అన్నదానం జరిపారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

**ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి**

**కారంపూడి, జూలై 3 ప్రభాతవార్తః** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి సూచించారు. మండలంలోని గాదెవారిపల్లెలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు వారికి అవసరమైన పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామానికి చెందిన 133 మంది పలు పత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన పత్రాలను ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు





**వినుకొండ, జులై3, ప్రభాతవార్త:** శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి సమీపంలోని సాయి బృందావనం వద్ద గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. 27 హోమ గుండాలు ఏర్పాటు చేశారు. 116 మంది దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పూజా కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తులకు భారీ అన్నదానం చేశారు. అలాగే పట్టణంలోని ఎన్ఎస్‌పి కాలనీలోని సాయిబాబా ఆలయం, బోసుబొమ్మ సెంటర్‌లోని సాయిబాబా ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. ప్రత్యేక పూజలు చేశారు. సాయి కీర్తనలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు.



# అగ్ని బాధిత కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ సాయం

**వినుకొండ, జులై3, ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదానికి గురై సర వ్వం కోల్పోయిన శావల్యాపురం మండలం పోట్లూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఈశ్వరరావు కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆదేశాల మేరకు బియ్యం, వంటసామాగ్రి, దుస్తులు, ఆర్ధిక సాయం మండల తెదేపా నాయకులు అందజేశారు. బాధిత కుటుంబానికి పక్కాగృహం నిరి ్మంచి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోరంట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తానరావు, గడిపూడి రామాంజనేయులు, దావీదు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రోటరీక్లబ్ సభ్యుల ప్రమాణస్వీకారం

**వినుకొండ, జులై 3, ప్రభాతవార్త:** రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. పల్నాడు రోడ్డులోని బృందావనం హోటల్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి పాల్గొని నూతన సభ్యుల చేత ప్రమాణం చేయించారు. పట్టణ రోటరీక్లబ్ ప్రెసిడెంట్‌గా చిరుమామిళ్ల కోటేశ్వరరావు, సెక్రటరీగా గుత్తా గురునాధం, ట్రెజరర్‌గా నాయబ్ రసూల్ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు, గన్నమనేని నారాయణరావు, పాల్గొన్నారు.



# రహదారుల అధ్వాన స్థితిపై సీపీఐ పాదయాత్ర

**వినుకొండ, జులై3, ప్రభాతవార్త:** రోడ్ల అధ్వాన స్థితిపై ఈ నెల 5వ తేదిన సీపీఐ ఆధ్వర్యంలో నడిగడ్డ నుంచి వినుకొండ పాదయాత్ర కార్యక్రమం నిర్వహంచనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి బూదాల సాగర్‌బాబు తెలియజేశారు. ఆయన మాట్లడుతూ కుమ్మరిపాలెం, తిమ్మాయిపాలెం, భారతాపురం, పానకాలపాలెం, దొండపాడు, నడిగడ్డ తదితర గ్రామాల రహదారులు అధ్వానంగా ఉండి ప్రజలు, విద్యార్థులు, ప్రయాణీకులు రాకపోకలు చేయలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 5వ తారీఖున జరిగే పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పాల్గొంటున్నారని ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

**వినుకొండ, జులై3, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉందని దీని వల్ల విద్యార్థుల చదువులు సక్రమంగా ముందుకు సాగే పరిస్థితి ఉండదని ప్రభుత్వం తక్షణమే సరిపడా ఉపాధ్యాయులను నియమించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాము మాట్లాడుతూ స్కూల్‌లో 800 మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుతున్నారని కేవలం ఒక ప్రధానోపాధ్యాయులు, 11 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని దీని వల్ల విద్యార్థులకు చదువులకు ఇబ్బందిగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.



# దాచేపల్లిలో క్షుద్రపూజల కలకలం

**దాచేపల్లి, జులై 3, ప్రభాతవార్త:** దాచేపల్లి పట్టణం ఏపి మెడల్ స్కూల్ రోడ్డుపై క్షుద్రపూజలు కలకలం రేపాయి. ఆదివారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నల్ల కోడిని చంపి నడిరోడ్డుపై పడవేశారు. సంఘటనా ప్రాంతంలో కోడిరక్తం కోడిని చంపిన కత్తితోపాటు నిమ్మకాయలు, ముగ్గు పొడి చల్లి ఉండటంతో స్దానికులు భయాందోళనకు గురవుతున్నారు. దాచేపల్లి బైపాస్ రోడ్‌లో మెడల్ స్కూల్ ఉండటంతో విద్యార్దులతో పాటు పోలాలకు పోయేవారితో నిత్యం వందలాది వాహనాలు వెళుతుంటాయి. ఈ ఘటనతో స్దానికులు భయాందోళనలు చెందుతున్నారు.

# చింతలపూడి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్ళి కానుక అందజేత

**దాచేపల్లి, జులై 3, ప్రభాతవార్త:** చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాచేపల్లి నగరపంచాయితీ పరిధిలోని నారాయణపరం మన్సూర్షాపేటకు చెందిన షేక్ సుమమ్యకు సోమవారం చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన పల్నాడు హస్పిటల అధినేత డా.చింతలపూడి అశోక్‌కుమార్ బట్టలు, ఉంగరం ఇవ్వడం జరిగింది. చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డా.చింతలపూడి అశోక్ కుమాకు వధువు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేసారు.



# స్విమ్మింగ్ సెలక్షన్ ట్రైల్స్

**నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త :** స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలోని స్విమ్మింగ్ ఫూల్‌లో సోమవారం జిల్లాస్థాయి పోటీలకు సంబంధించిన సెలక్షన్ ట్రైల్స్ నిర్వహించారు. ఈ ట్రైల్స్‌లో 42 మంది స్విమ్మర్లు పాల్గొన్నారని అసోసియేషన్ కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తెలియజేశారు. పల్నాడు జిల్లాలో 8వ సబ్ జూనియర్, జూనియర్ స్విమ్మింగ్ సెలక్షన్స్ జరుగుతున్నాయన్నారు. నరసరావుపేటలో ఈ నెల 8,9 తేదీలలో రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలలో 20 మంది స్విమ్మర్లు పాల్గొంటారని కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తెలియజేశారు.

# సేవా కార్యక్రమాల నిర్వహణలో వాసవీ క్లబ్ ముందంజ

### క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ శ్రీనివాసరావు



**మాచర్ల, జూలై 3 ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాల నిర్వహణలో వాసవీ క్లబ్, వనిత క్లబ్‌లు ముందంజలో ఉంటాయని ఆ క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, పసుమర్తి వెంకట సత్యనారాయణలు అన్నారు. సోమవారం పట్టణంలో డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా పేద మహిళలకు చీరలను అందజేశారు. అలాగే మిలటరీ మాజీ ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేశారు. మండలంలోని జమ్మలమడక రహదారిలో రెండు సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేశారు. వాసవీ వృద్ధాశ్రమంలో నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. అలాగే పలువురు రైతులకు పురుగుమందులు, విత్తనాలను అందించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షుడు ఒరుగంటి చెన్నకేశవరావు, మేడం వెంకటలక్ష్మి, జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, పందిరి నరసింహారావు, చుండూరు సత్యనారాయణ, ముప్పవరపు నాగార్జున, బచ్చు రాజ్‌కుమార్, పరిటాల ధనలక్ష్మి, బొగ్గవరపు సామ్రాజ్యం, వెంకటేశ్వర్లు, డాక్టర్ విడేల హరీష్, రంగా చెన్నకేశవరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ కిషోర్



**మాచర్ల, జూలై 3 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ అన్నారు. సోమవారం పట్టణంలోని రైల్వే క్వార్టర్స్ పరిధిలోని సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు అవసరమైన పత్రాలను అందించనున్నట్లు తెలిపారు. కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఇంటి వద్దకే పత్రాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన పత్రాలు పొందాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసిహారావు, కమిషనర్ రమణబాబు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

### కేసీపీ జనరల్ మేనేజర్ వెంకటరమణ




**మాచర్ల, జూలై 3 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కేసీపీ జనరల్ మేనేజర్ వెంకటరమణ సూచించారు. సోమవారం ఫ్యాక్టరీలో నేషనల్ ఎలక్ట్రికల్ సేఫ్టీ డే కార్యక్రమం నిర్వహించారు. వెంకటరమణ మాట్లాడుతూ పనిచేసే సమయాల్లో విద్యుత్ ప్రమాదాలు సంబవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్మికులు జాగురుకతతో వ్యవహరించాలన్నారు. విధులు నిర్వహించే సమయంలో కుటుంబసభ్యులను గుర్తుంచుకొని అప్రమత్తతతో మెలగాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వ్యవహరిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో సమర్థవంతమైన సేవలందించిన కార్మికులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో గురుపౌర్ణమి సందర్భంగా పండ్లు పంపిణీ



**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి పండుగను పురస్కరించుకొని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర నాయనమ్మ పెదవల్లి అన్నపూర్ణమ్మ వర్ధంతి సందర్భంగా ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా క్లబ్ సభ్యురాలు బోడి అనంతలక్ష్మి వృద్దులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యమ్రంలో క్లబ్ మాజీ అధ్యక్షురాలు నల్లపాటి రాజ్యలక్ష్మి, జయలక్ష్మి, మాధవిలత, అనంతలక్ష్మి, పెదవల్లి రాజ్యలక్ష్మి, పెదవల్లి పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



**నాదెండ్ల, జులై3, ప్రభాతవార్త:** మండలంలోని చందవరం గ్రామంలో సోమవారం నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించారు. గ్రామంలో మొత్తం 113 మందికి ఒక్కొక్కరికి రూ5వేల వంతున మొత్తం రూ 5.65లక్షలు ఆర్థిక సహయం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెన్నం వెంకటరామిరెడ్డి, దగ్గుమల్లి సాంబశివరావు, ఇడుపులపాటి వాసు, చెవిరెడ్డి కోటిరెడ్డి, హరినాధరెడ్డి, పుల్లారెడ్డి, వెన్నం పెదపుల్లారెడ్డి, పురుషోత్తమ రెడ్డి, ఎస్‌కె మహ్మద్, తుల్లా, షఫీ, షరీఫ్, కోటేశ్వరరావు, దాసు, రమేష్, ఆదియ్య, కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాసరావు, శ్రీను, సునీల్, అబ్దుల్ మజీద్, శివశంకర్, కె వసంత్, కె సురేష్ పాల్గొన్నారు.

# వట్టిచెరుకూరు హైస్కూల్‌లో 'అల్లూరి జయహే' కార్యక్రమం



**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** వట్టిచెరుకూరు హైస్కూల్‌లో చిలకలూరిపేట రోటరిక్లబ్ మాజీ అధ్యక్షులు, సిఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ తోటకూర వేంకట నారాయణ అల్లూరి జయహే 125వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు అల్లూరి జీవిత చరిత్రను, ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను వేంకటనారాయణ వివరించారు. విద్యార్థిని, విద్యార్థులందరూ అల్లూరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరిక్లబ్ డైరక్టర్లు, హైస్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థికసాయం

**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** లక్ష్యాలను సాధించాలంటే విద్యార్థులు కష్టపడి చదవాలని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. పసుమర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. 500 మార్కులు పైన వచ్చిన 5గురిలో ఇద్దరికి రూ10వేల వంతున, ముగ్గురికి 5వేల వంతున మొత్తం రూ 35వేలు నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గద్దె హరిబాబు, కుప్పాల తిరుపతయ్య, ఏసురత్నం, సాంబయ్య, మీరావలి, బీవీ రెడ్డి, కరిముల్లా, ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గణపవరంలో జిల్లా 'జనసేన' కార్యవర్గ సమావేశం

**నాదెండ్ల, జులై3, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలోని మండలనేని కళ్యాణమండపంలో సోమవారం జనసేన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేసే విధంగా బూత్ కమిటీలు, గ్రామ కమిటిలు, వార్డు కమిటిలు ఎర్పాటు చేయిలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి నయబ్ కమల్, నరసరావుపేట ఇన్‌చార్జి సయ్యద్ జిలాని, జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్, సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పఠాన్ ఖాదర్‌భాష, మునీర్‌హసన్, సాంబ, సూర్య, శివశంకర్, వెంకటేష్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, లోకేష్‌లను సవాల్‌చేసే అర్హత మంత్రి రజనీకి ఉందా?

**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని, కార్యదర్శి నారా లోకేష్‌బాబును ప్రశ్నించే అర్హత మంత్రి రజినికి ఉందా అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి ప్రశ్నించారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ఘనత మంత్రి రజనీదే అని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో గతంలో ఎన్నడూ జరగని అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, వైద్య ఆరోగ్యశాఖలో పోస్టుల భర్తీనుంచి పోస్టింగుల వరకు విచ్చలవిడి అవినీతికి మంత్రి పాల్పడిందని ప్రత్తిపాటి ఆరోపించారు. వైద్య ఆరోగ్యశాఖపై కనీస అవగాహన లేని రజినికి ఆ శాఖను కట్టబెట్టారని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు నాటిన మొక్కనేనని రజిని ముద్ర వేయించుకొని గుర్తింపు పొందారన్న విషయం మరచిపోయినట్లు ఉన్నారని ప్రత్తిపాటి అన్నారు. చిలకలూరిపేట అభివృద్ధిపైనే ఛాలెంజ్‌లకు దిక్కులేదని, మంత్రి రజని ఏపూట ఎక్కడుంటారో తెలియదని ఎద్దేవా చేశారు. ఆరోగ్యశ్రీ పథకం అమలు తీరు నిరాశజనంగా ఉందన్నారు. అత్యవసర వైద్యసేవలకు 3,4 రోజులలో కూడా అనుమతులు రావడంలేదని, రోగులపై వైద్యులు అదనపు భారాన్ని మోపుతున్నా రన్నారు. నగదు చెల్లింపులు లేకుండా ఆరోగ్యశ్రీలో పేర్లు నమోదు చేయడంతో పాటు నగదు కూడా కట్టించుకుంటున్నారన్నారు. నెలలు గడిచినా బిల్లులు ప్రభుత్వం చెల్లించలేకపోవడంతో వైద్యులకు కాసుల వర్షం కురుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఫ్యామిలి డాక్టర్‌విధానం రాష్ట్రంలో ఎక్కడైనా అమలులో ఉందా అని ప్రశ్నించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిచేసి రోగులకు అందుబాటులోకి తేలేనందుకు, ఫ్యామిలిడాక్టర్ వైద్య విధానం అమలు చేయలేనందుకు మంత్రి విడదల రజిని సిగ్గుపడవలసినది అని ప్రత్తిపాటి అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు ఉన్నప్పుడు ఈ రకమైన వేదింపులకు లేవని, సిఎం సహాయనిధి క్రింద ఎన్ని కోట్లు విడుదల చేశారో, ప్రస్తుత ప్రభుత్వ హయంలో ఏంత విడుదల చేశారో సమీక్ష చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.




# గుంటూరు ఛానల్ దీక్షా శిబిరానికి 'పత్తిపాటి' సంఘీభావం

**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించి అవసరమైన నిధులు మంజూరుచేసి వెంటనే పనులు చేపట్టాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద సోమవారం నల్లమడ రైతు సంఘం చేస్తున్న నిరాహారదీక్ష శిబిరంలో పాల్గొని తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పూర్తయితే ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, పర్చూరు మండలాల పరిధిలో 50 గ్రామాలలో త్రాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన పని చేపట్టట ంలో ప్రభుత్వం జాప్యం భాదాకరమన్నారు. టిడిపి హయంలో గుంటూరు ఛానల్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా వివరించారు. 2019 జనవరిలోరూ 274 కోట్లకు అనుమతులు ఇచ్చి జీఓ జారీచేశామన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఒక్క అడుగుకూడా ముందుకు వెళ్లకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు 50వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్ట్‌ను అశ్రద్ద చేస్తున్నారని పేర్కొన్నారు. రివర్స్ టెండర్ పేరుతో సమీక్షచేసి కూడా ముందుకు తీసుకువెళ్లలేకపోవడం చాలా బాధకరమని అన్నారు. నల్లమడ రైతుసంఘాల దీక్షలను చూసైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి అత్యంత ప్రయోజనకరమైన గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించి దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించాలని ప్రభుతా ్వన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్ష శిబిరంలో ముఖ్యనేత, నల్లమడ రైతుసంఘం అద్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహనరావును, పాల్గొన్న రైతు సంఘ నాయకులను ప్రత్తిపాటి అభినందించారు.



# మురికిపూడిలో తెదేపా 'భవిష్యత్‌కు గ్యారెంటీ'



**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** మండలంలోని మురికిపూడి గ్రామంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపుమేరకు మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్ ఇంటింటికి తిరిగి టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం గురించి వివరించారు. అదేవిధంగా పార్టీ నాయకులతో కలసి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ మేనిఫెస్టోకు ప్రజలనుంచి విశేష ఆదరణ అభిస్తుందని జవ్వాజి తెలిపారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, అంబటి సోంబాబు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేత



**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహకారంతో పట్టణంలో చిరు వ్యాపారం చేసుకునే పలువురికి తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు సోమవారం ఉదయం ట్రస్ట్ కార్యాలయం ముందు నిర్వహించిన కార్యక్రమంలో అందచేశారు. 30 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను, 6గురికి టిఫిన్ బండ్లను అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ వ్యాపారాలకు నారా ఫౌండేషన్ ట్రస్ట్ చేసిన సహకారంతో తాము జీవనాన్ని గడుపుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా వ్యాపారులందరూ తమకు అందించిన బండ్లతో మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దగ్గుమల్లి సాంబశివరావు, కేతినేని మల్లిఖార్జున్, షేక్ అబ్దుల్ మజీద్, కె శ్రీనివాసరావు, కె సదాశివరావు, గాలం కోటేశ్వరరావు, దివ్వెల వెంకటరత్నం, ఎన్టీఆర్ రఫీ, జాన్‌పీరా, కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాసరావు, కాటా శ్రీధర్, హరిబాబు, రాఘవయ్య, శ్రీరామూర్తి, శ్రీరాములు, సునీల్, వాసు, షేక్ బాజీవలి, కోటేశ్వరరావు, భక్తవత్సలం, రవీంద్ర, సురేష్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం



**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ నూతన కార్యవర్గం ఆదివారం రాత్రి రోటరికమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవ సభలో ముఖ్య అతిధిగా రోటరి 3150 జిల్లా డిజిఈ కాట్రగడ్డ శరత్‌చౌదరి పాల్గొన్నారు. అనంతరం రోటరిక్లబ్ నూతన అధ్యక్షుడిగా కాపు వెంకట్రావు, కార్యదర్శిగా ఆళ్ల వేమనరెడ్డి, కోశాధికారిగా వడ్లమూడి మహేష్‌ల చేత శరత్‌చౌదరి ప్రమాణం చేయించారు. అనంతరం క్లబ్‌కు నూతనంగా ఎన్నిక కాబడిన డైరక్టర్ల చేత కూడా కాట్రగడ్డ శరత్‌చౌదరి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మరొక అతిధిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త మద్ది వేంకటేశ్వరరావు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ ఈ సంవత్సరం చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలియచేశారు. క్లబ్ డైరక్టర్ కారుమూరి శివరావు సహకారంతో ఒక మహిళ జీవనోపాది కొరకు వెట్ గ్రైండర్, ఒక విద్యార్థికి రూ10వేలు ఆర్థిక సహయం అందించారు. అదేవిధంగా మరోక విద్యార్ధికి క్లబ్ డైరక్టర్ కందిమళ్ల అంజిబాబు రూ25వేలు ఆర్థిక సహయాన్ని అందించారు. ఈ కార్యక్రమాలలో రోటరి మాజీ గవర్నర్‌లు జాష్టి రంగారావు, అన్నె రత్నప్రభాకర్, ఇన్నర్‌వీల్ జిల్లా చైర్మన్ కోలా విజయలక్ష్మి, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర, ఓయాసిస్ సంస్ద అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, రోటరి డైరక్లర్లు తాళ్ల అంజిరెడ్డి, హరిదాసుల శ్రీనివాసరావు, తోటకూర వెంకటనారాయణ, గల్లా సాంబశివరావు, చిలుకూరి శ్రీనివాసరావు, దండా లక్ష్మినారాయణ, మానం శ్రీనివాసరావు, తేళ్ల సుబ్బారావు, ముత్తినేని వేంకటేశ్వర్లు, దండా గోపి, పఠాన్ ముక్తార్ అహ్మద్, మండవ లక్ష్మినారాయణ, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు, రోటరి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ క్యాంటీన్ అన్నదానం

**చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో గడియారస్తంభం సెంటర్, ఎన్‌ఆర్‌టి సెంటర్ వద్ద మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా పట్టణంలోని పేదలకు, కార్మికులకు సోమవారం భోజనవసతి కల్పించారు. ఈ సందర్భంగా 2 క్యాంటిన్ల వద్ద షుమారు 810మంది తృప్తికరంగా భోజనాలు చేశారు. ఈ క్యాంటిన్ల వద్ద స్వచ్ఛందంగా రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, టిడిపి నాయకులు వేముల నాగేశ్వరారావు, షేక్ బాజీ, ఏలూరు తిరుపతయ్య, యం రవి, కిషోర్, బొల్లయ్య, మటన్‌సుభాని, మంగానాయక్, మస్తాన్‌వలి, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఉదయశంకరసింగ్, బాజీభాష, జవ్వాజి బుచ్చిబాబు తదితరులు తమ సహకారాన్ని అందించారు.

# చౌదరయ్య పాఠశాలలో డిప్యూటీ డిఇఓకి సత్కారం



**చిలకలూరిపేటటౌన్, జులై3, ప్రభాతవార్త:** పట్టణంలోని సాధినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌కు సోమవారం కడపజిల్లా డిప్యూటి డిఈఓ వై రాఘవరెడ్డి వచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఎర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి వీరనారాయణ, ప్రిన్సిపల్ భాష, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రాఘవరెడ్డిని ఘనంగా సత్కరించారు.

# 'జగనన్న సురక్ష' ప్రజలకు శ్రీరామరక్ష



**యడ్లపాడు, జులై 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, వివిధ ప్రభుత్వ పథకాలతో పాటు ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఏవైనా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ప్రజలకు శ్రీరామ రక్షగా..జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగిందని వైద్య అరోగ్యశాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు సచివాలయం ఒకటిలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అమె ముఖ్యఅతిధిగా పాల్గొన్ని సర్టిఫికెట్స్ పొందిన వారికి అందజేసి అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చిందని, వాలంటీర్స్ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటారని, వాటిని అన్‌లైన్ ద్వారా నమోదుచేసి సర్టిఫికెట్స్, స్కీమ్స్ అర్హతతో పాటు ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఏవైనా పెండింగ్ సమస్యలను ఉంటే వాటిని లేవనెత్తడానికి ప్రజలకు తెలియజేస్తూ సంక్షేమ క్యాలెండర్‌లను అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామ స్ధాయి ప్రజా ప్రతినిధులు, మండల స్ధాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యడ్లపాడు ఎంఇఓగా నాగరత్నం



**యడ్లపాడు, జులై 3, ప్రభాతవార్త :** యడ్లపాడు మండల ఎంఈవో-1గా మధిర వెంకట నాగరత్నం సోమవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా తదుపరి వేమూరు ఎఫ్ఎస్‌సీ ఎంఇవోగా విధులు నిర్వహించుతూ పదోన్నతితో యడ్లపాడు ఎంఇవో-1గా రావటం జరిగింది. ప్రస్తుతం ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంఇవోగా విధులు నిర్వహింస్తున్న నాదెండ్ల మండలం ఎంఇవో అంజనేయులు యధావిధిగా సొంత మండలానికి పరిమితం కానున్నారు. గడచిన మూడు సంవత్సరాల కాలం నుండి యడ్లపాడు మండల విద్యాశాఖ ఇన్‌చార్జ్ పరిపాలనలోనే కొనసాగుతుంది. నేడు జరిగిన బదిలీలో పూర్తిస్ధాయిలో బాధ్యతలు అందజేయటానికి ఇంతకాలం పట్టింది. ఈ సందర్భంగా ఎంఇవో-1గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎంపిడివో వై హనుమారెడ్డిని కలసి నియామక పత్రం అందజేసారు. ఎంఇవోను ఉపాధ్యాయ సంఘాలనాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గతంలో ఎంఇవోగా విధులు నిర్వహించి ప్రస్తుతం కందుకూరు డిప్యూటి డిఇవో అబ్బరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎవీ ప్రసాదు, మునియ్య, బీఎస్‌ఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 'భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో తెదేపా మినీమ్యానిఫెస్టో ప్రచారం



**యడ్లపాడు, జులై 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోట గ్రామంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీ అధ్వర్యంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంముగా తాము అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు 3వేల నిరుద్యోగ భృతి, 18నుండి59ఏళ్ళ మహిళలకు నెలకు 15వందలు ఇస్తామని, అంతేకాకుండా మహిళలకు అర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పరిశ్రమలు, కంపెనీలు తేవడం ద్వారా ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు యువగళం పథకం క్రింద కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్నదాత పథకం క్రింద ప్రతి రైతు 20వేల అర్ధిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, జిల్లా రైతు అధ్యక్షులుమద్దూరి వీరారెడ్డి, సర్పంచ్ హాఫీజ్ బేగ్, కందిమళ్ళ రఘురామరావు, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు, అహజర్, నసీరుద్దీన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు


**యడ్లపాడు, జులై 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారావుపాలెం, బోయపాలెం, సొలస, తిమ్మాపురం గ్రామాలలోని శిరిడి సాయిబాబా దేవాలయాలలో సోమవారం గురుపౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అయా దేవాలయాలలో ఉదయం నుండే ప్రత్యేక పూజలు, పలురకాల పంచామృతాలతో, పూలతో, భక్తులు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధికంగా పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం సాయినాధుని దర్శించుకున్నారు. అదేవిధంగా బోయపాలెం గ్రామంలోని శ్రీ హరిహర క్షేత్రంలోని శ్రీ పార్వతీ దేవి అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. భక్తులు ప్రత్యేక ప్రసాదములను, నైవేద్యముల స్వామివారికి సమర్పించుకున్నారు. భక్తులకు తగిన విధంగా అయా దేవాలయాలలో ప్రత్యేక ఏర్పాట్లను గావించారు.

# షిర్డీసాయి మందిరంలో మంత్రి రజనీ పూజలు



**యడ్లపాడు, జులై 3, ప్రభాతవార్త :** మండల పరిదిలోని తుర్లపాడు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి పురస్కరించుకొని వైద్య అరోగ్య శాఖా మాత్యులు విడదల రజని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు అలయ మర్యాదలతో అమె స్వాగతం పలికారు. దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్ద ప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామ స్ధాయి వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్దపీట



**యడ్లపాడు, జులై 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికే పెద్దపీఠ వేస్తున్నారని, అదే క్రమంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు గ్రామ వాలంటీర్ల ద్వారా తెలియజేస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. మండల పరిధిలోని తుర్లపాడు గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అమె పాల్గొని ఇంటింటికి తిరుగుతూ గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలు లబ్దిదారులకు అందుతున్న పథకాల వివరాలు తెలియజేసారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ నేడు కొత్తగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించటం జరిగిందని, నిర్ణయించిన తేదీల వారీగా గ్రామాలలో అధికారులు పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కారం కలుగ జేస్తారని, వివిధ రకాల పథకాలకు కావల్సిన సర్టిఫికెట్స్ వెంటనే అందజేస్తారని, గడచిన కొంత కాలంగా పరిష్కారం కాని సమస్యలను సైతం వెంటనే సంబంధిత అధికారులు పరిష్కారం చూపేందుకు చొరవచూపుతారని, కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామ స్ధాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అజిత్‌వర్గంఎన్సీపి అధ్యక్షుడుగా ఎంపి సునీల్ తత్కారే

**ముంబయి,జులై 3:** మహారాష్ట్రలోఎన్సీపీ రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. ఎవరికి వారే తమతమ నియామకాలు చేసుకుంటున్నారు. ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌కు ఇద్దరు ఎంపిలు, తొమ్మిది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్లకు లేఖరాయాలంటూ పవార్ కుమార్తె పార్టీ వర్కింగ్ అధ్యక్షురాలు సుప్రియాసూలే లేఖరాస్తే ఇపుడు అజిత్‌పవార్ వర్గం తమ వర్గం ఎన్సీపికి రాష్ట్ర అధ్యక్షుడుగా లోక్‌సభ ఎంపి సునీల్ తత్కారేని నియమించింది. తాముసైతం



ఎన్సీపీ నేతలమేనని, శరద్‌పవార్ ఎన్సీపీకి జాతీయ అధ్యక్షుడని ప్రకటించారు. మెజార్టీఎన్సీపి ఎమ్మెల్యేలు తమ వెంటే ఉన్నారని, మాపై అనర్హతవేటు వేసే అధికారాలు వారికి లేవని, పార్టీ గుర్తు, పేరు కూడా తమతోనే ఉన్నాయని అజిత్‌ఫవార్ వెల్లడించారు. సునీల్ తత్కారే ప్రస్తుతం రాయ్‌గఢ్ నియోజకవర్గంనుంచి ఎంపిగా కొనసాగుతున్నారు. ఏక్‌నాథ్‌షిండే కేబినెట్‌లో ఆయన కుమార్తె అదితి తత్కారే మంత్రిగాప్రమాణంచేసారు. అంతకుముందు ఎన్సీపికి జాతీయ కార్యదర్శిగాకూడా పనిచేసారు. పార్టీ అధ్యక్షుడిగాప్రకటించిన వెంటనే శరద్‌పవార్ సునీల్‌ను పార్టీనుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆయనపై చర్యలు తీసుకోవాలని పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ సుప్రియాసూలే సిఫారసుచేసారు. సునీల్ తత్కారే భూ ఆగ్రమణ కేసులు, ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లు ఉన్న కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారు. అయినా కానీ2016లో ఎసిబి ఆయనపై కేసులునమోదు చేసింది. మహారాష్ట్ర నీటిపారుదల కుంభకోణంలో జరిగిన కోట్లాదిరూపాయల అవినీతిలో సునీల్‌ప్రమేయం ఉందని ఆయనపై కేసులునమోదయ్యాయి. 2010 నుంచి 2014 మధ్యకాలంలో ఆయనపై ఈకేసు విచారణజరుగుతోంది. రాయ్‌గడ్‌లోని కోండనే ఇరిగేషన్‌ప్రాజెక్టులో అనేక ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని, నిబంధనలు ఉల్లంఘించారన్నది ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. 2015లో ఆనాటి సీఎం దేవేంద్రఫడ్నవిస్ ప్రభుత్వమే ఆయనపై విచారణకు ఆదేశించడం విశేషం. రాష్ట్ర అధ్యక్షుడుగా తాను, తన కుమార్తె ఏక్‌నాథ్‌షిండేప్రభుత్వంలో మంత్రిగానుప్రమాణస్వీకారంచేసారు. అయితే అజిత్‌పవార్‌మాత్రం తనకు ఎన్సీపిలోని 40 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని, ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా తమకే మద్దతిస్తున్నందున అసలైన ఎన్సీపీ మాదేనని వాదిస్తున్నారు. సోమవారం ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ సునీల్ తత్కారే, ప్రఫుల్‌పటేల్‌లను పార్టీనుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అజిత్‌పవార్ ఏకగ్రీవంగా ఎన్సీపీ శాసనసభా పక్షనేతగా ఎన్నికయ్యారు. మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు ఆ నిర్ణయాన్ని కూడా తెలిపారు. ఇదిలా ఉంటే ఎన్సీపీని పూర్తిగా విస్మరించినట్లేనా.

శరద్‌పవార్‌తో తెగతెంపులు చేసుకున్నారా అన్న ప్రశ్నపై అజిత్‌మాట్లాడుతూ ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడుగా శరద్‌పవార్ కొనసాగుతు న్నారన్నది మరిచిపోయారా అని ఎదురు ప్రశ్నవేసారు. ఇదే విషయమై ప్రఫుల్‌పటేల్‌నుకూడా ప్రశ్నించిన మీడియా ప్రతినిధులవంక సీరియస్‌గా చూస్తూ కారు అద్దాన్ని పైకి లేపుకుని వెళ్లిపోయారు.



# ఇద్దరు ఎంపిలు, ముగ్గురు నేతలపై బహిష్కరణ వేటు

## ఎంపిలపై లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాయాలని పవార్‌పై ఒత్తిడి

**ముంబయి,జులై 3:** ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటు ప్రకటించిన అజిత్‌పవార్ ప్రమాణస్వీకారోత్సవానికి వెళ్లిన ముగ్గురు నేతలను పార్టీ బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా పార్టీ ఇద్దరునేతలు అజిత్‌పవార్,ప్రఫుల్‌పటేల్‌లను పార్టీనుంచి బహిష్కరించినట్లు తెలిపారు. అలాగే పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ సుప్రియా సూలే ఎంపి ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కారేలపై అనర్హత వేటువేయాలని డిమాండ్‌చేసారు. రహస్య పార్టీ ఫిరాయింపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమెకోరారు. ఈచర్యలతో ఎన్సిపి చీఫ్ తిరుగుబాటు నేతలపై సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఉంబయి డివిజన్ ఎన్సిపీఛీఫ్ నరేంద్ర రాథోడ్, అకోలా నగర జిల్లా ఛీఫ్ విజయ్ దేశ్‌ముఖ్, రాష్ట్రమంత్రి శివాజీరావ్ గర్జేలను బహిష్కరించారు. వీరుముగ్గురూ అజిత్‌పవార్‌ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుఅయ్యారు. అలాగే ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడు శరద్‌పవార్‌కు లేఖరాస్తూ ఇద్దరు ఎంపిలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని, పార్టీ నిబంధనలు కాదని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని సుప్రియా సూలే తెలిపారు. అలాగే తొమ్మిది మంది ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణస్వీకారం సందర్భంగా వారిని సత్కరించడం ఫిరాయింపులకు పాల్పడటమేనని తెలిపారు. అలాగే ఎన్సీపీ క్రమక్షశిక్షన కమిటీ కూడా ఇద్దరుఎంపిలు, తొమినమది మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇదే పరిస్థితిని కొనసాగిస్తే పార్టీలో ఇదే విధానం ప్రారంభం అవుతుందని, పార్టీ శ్రేయస్సుకు భంగకరమని క్రమశిక్షణ కమిటీ ప్రకటించింది. తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు అజిత్‌పవార్ విపక్ష కూటమికి నేతృత్వం వహిస్తారన్న ఊహాగానాలు చెలరేగుతున్న తరుణంలో తన అన్నకొడుకు ఒక్కసారిగా తిరుగుబాటును ప్రకటించి విస్తుపోయేలా చేసారు. ఈ తిరుగుబాటును శరద్‌పవార్ దోపిడీతత్వమని పేర్కొన్నారు. శివసేనతో వెళ్లగాలేనిది బిజెపితో వెళితే తప్పేముందనిఅజిత్‌పవార్ తన తిరుగుబాటును సమర్థించు కుంటున్నారు. ఎన్సిపిలో విభజన ఉండదని, పార్టీ 1999లో స్థాపించిన తర్వాత తాను కాంగ్రెస్ పార్టీనుంచి ఎన్సీపిలోకి వచ్చినట్లు అజిత్ వెల్లడించడం గమనార్హం.

# అనర్హతవేటు పిటిషన్ అందింది, పరిశీలిస్తున్నాం

## మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్

**ముంబయి,జులై 3:** మహారాష్ట్ర అసెంబ్లీస్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ఎన్సీపీ నేతలుచేసిన అనర్హత పిటిషన్‌పై విచారణచేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అజిత్ పవార్‌తోపాటు ఇతర ఎనిమిది మంది పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని శరద్‌పవార్ మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్‌కు లేఖలురాసారు.



ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో వీరంతా మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఎన్సీపీ అధ్యక్షుడు జయంత్‌పాటిల్ మాట్లాడుతూ తమ పార్టీ ఇప్పటికే అజిత్‌పవార్, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ దాఖలుచేసిందన్నారు. ఎన్నికల సంఘానికి ఈమెయిల్‌కూడా పంపించామని, అలాగే మహారాష్ట్ర స్పీకర్‌కు పిటిషన్ దాఖలుచేసామని ప్రకటించారు. సోమవారం ఈ విషయమై స్పీకర్ నర్వేకర్ మాట్లాడుతూ తనకు జయంత్‌పాటిల్ దాఖలుచేసిన పిటిషన్ అందినదని ఎన్సీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేయాలని కోరారని, సమగ్ర పరిశీలన తర్వాతనే అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పిటిషన్‌లో పొందుపరిచిన ఒక్కొక్క అంశాన్ని పరిశీలించి తదుపరి చర్యలకు సిఫారసుచేస్తామన్నారు. అయితే ఎంతమంది ఎన్సీపి ఎమ్మెల్యేలు అజిత్‌ఫవార్‌కు మద్దతిస్తున్నారన్న సమాచారం కూడా తనవద్ద లేదని ఆయన అన్నారు. ఎన్సీపీ శాసనసభలో తమ పార్టీనేతగా జితేంద్ర అవధ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ముంబ్రా కాల్వా ఎమ్మెల్యే అయిన అవధ్ ఎన్సీపీ రాష్ట్ర యూనిట్ జయంత్‌పాటిల్‌తనను పార్టీ చీఫ్ విప్‌గాను, పార్టీ శాసనసభా పక్ష నేతగా నియమించారని తెలిపారు.

# మహారాష్ట్ర సిఎం మారబోతున్నారు

## సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు



**ముంబై, జులై 3:** మహారాష్ట్రలో ఒక్కరోజులోనే పరిణామాలు వేగంగా మారిపోయాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేతో కలిసి బిజెపి-శివసేన ప్రభుత్వంలో చేరడం రాష్ట్ర రాజకీయాలను కీలక మలుపు తప్పింది. ఏకంగా అజిత్ డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేయడమే కాకుండా తన వర్గం ఎమ్మెల్యేల్లో ఎనిమిది మందికి మంత్రి పదవులు లభించాయి. తాజాగా అజిత్ పవార్ ఎన్డీయే ప్రభుత్వంలో చేరడంపై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ఘాటుగా స్పందించారు. త్వరలోనే మహారాష్ట్ర సిఎం మారనున్నారని వ్యాఖ్యానించారు. ఏక్‌నాథ్ షిండేకు పదవి గండం మొదలైందని, అజిత్ పవార్ త్వరలోనే మహారాష్ట్ర సిఎంగా బాధ్యతలు చేపట్టనున్నారని చెప్పారు. దీంతో షిండే తన పదవిని కోల్పోయే ప్రక్రియ మొదలైందని, ఆయన 16 మంది శివసేన రెబల్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని అన్నారు. ఈ పరిణామాన్ని ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌గా చూడరాదని, రెండు ఇంజిన్లలో ఒకటి ఫెయిలవుతోందంటూ పేర్కొన్నారు. సంజయ్ రౌత్ మాట్లాడుతూ మహారాష్ట్ర సిఎం మారబోతున్నారు. ఈ విషయాన్ని నేను ఈ రోజు కెమెరా ముందు చెబుతున్నాను. ఏక్‌నాథ్ షిండేను సిఎంగా తొలగిస్తారు. 16 మంది రెబల్ ఎమ్మెల్యేలు కూడా అనర్హత వేటుకు గురవుతారు. పవార్‌కు పట్టాభిషేకం చేస్తారు. శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లను బిజెపి విచ్ఛిన్నం చేస్తోంది. అయితే దీని వల్ల బిజెపికి ఎటువంటి ప్రయోజనం లేదు. 2024 ఎన్నికల్లో మేమంతా కలిసే పోరాడుతాం.

ఎన్సీపి నాయకులు అవినీతికి పాల్పడ్డారని మోడీయే చెప్పారు. ఇప్పుడు అదే నేతలను రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయడం షాకింగ్‌గా ఉంది అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఎన్సీపిలో చీలిక ఏర్పడిన విషయం విదితమే. అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి అనూహ్యంగా షిండే-బిజెపి ప్రభుత్వంలో చేరడంతో ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్‌కు పెద్ద షాక్ తగిలినట్లైంది. అజిత్ పవార్‌తో ఉప ముఖ్యమంత్రిగా, ఛగన్ భుజ్‌బల్, దిలీప్ వాల్సె పాటిల్, హాజన్ ముష్రిఫ్, ధనుంజయ్ ముండే, ఆదితీ తట్కారే, ధర్మారావు, అనిల్ పాటిల్, సంజయ్ బాంసోడేతో మంత్రులుగా రాష్ట్ర గవర్నర్ రమేశ్ రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో స్పీకర్‌తోపాటు డిప్యూటీ స్పీకర్ నరహరి, ఎన్సీపి కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రఫుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అజిత్ మాట్లాడుడూ, తమ పార్టీలో ఎలాంటి చీలిక లేదని, భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఎన్సీపీ పేరుతో, ఎన్సీపీ గుర్తుపైనే పోటీ చేస్తామని అన్నారు. అయితే పార్టీని ధిక్కరించి, ప్రభుత్వంలో చేరినవారిపై చర్యలు తీసుకోవడం ఖాయమని ఎన్సీపి అధ్యక్షుడు శరద్ పవార్ తేల్చిచెప్పారు. త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

# వారంతా నేరచరితులే.. బెదిరించి అటువైపు తిప్పుకున్నారు: శరద్ పవార్

**ముంబై, జులై 3:** ఎన్సీపీ నేత అజిత్ పవార్ షిండే ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆ పార్టీ అధినేత శరద్ పవార్ స్పందిస్తూ, మహారాష్ట్రలో జరిగిన రాజకీయ క్రీడా వెనుక అసలు సూత్రధారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మా వాళ్లంతా అవినీతిపరులే..వారిపై ఉన్న నేరాలను మాఫీ చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. అధికారం కోసం అర్రులు చాచి అజిత్ పవార్ చాలా పెద్ద తప్పు చేశారని, ఈ రహస్య ఒప్పందం మొత్తం ప్రధాని కన్నుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్. అజిత్ పవార్, ఛగన్ భుజబల్, హాసన్



ముష్రిఫ్‌లతో పాటు మిగిలిన వారిపైన కూడా నేరారోపణలుండడంతో ప్రధాని వారిని బెదిరించి తమ వైపుకు తిప్పుకున్నారని వ్యాఖ్యానించారు. మా పార్టీ నుంచి ఫిరాయింపుకు పాల్పడిన వారందరూ ఆర్థిక నేరాలకు పాల్పడినవారే. కాంగ్రెస్ ఎన్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న అజిత్ పవార్ అప్పట్లో భారీఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో భాగస్వామి కాక ఒకరోజు ముందు అవినీతి నిరోధక శాఖ ఆయనపై కేసులు ఎత్తివేసిందని శరద్ పవార్ తెలిపారు. ఆయనలాగే ఇరిగేషన్ స్కాములో అదితి తాత్కారే తండ్రి సునీల్ తాత్కారే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పీడబ్ల్యుడి మంత్రిగా ఉన్నప్పుడు ఛగన్ భుజబల్ కూడా భారీస్థాయిలో మనీలాండరింగ్ చేసి 100కోట్లకుపైగా అవినీతికి పాల్పడ్డారు. ఇక హాసన్ ముష్రి విషయానికి వస్తే తన సొంత కంపెనీ కోసం నిధులు మళ్లించిన కేసులో ముందస్తు బెయిల్ తీసుకుని అరెస్టు కాకుండా తప్పించుకున్నారు. ఆ కేసు ఇంకా విచారణలో ఉంది. మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం సన్నిహితుడు ఇక్బాల్ మీమన్ అలియాస్ మిర్చితో సన్నిహిత సంబంధాల నేపథ్యంలో ఈడీ కేసును ఎదుర్కొంటున్న విషయం విదితమే. వీళ్లంతా నేరస్తులు కాబట్టే ప్రధాని పని సులువైందని ఆరోపించారు ఎన్సీపీ అధినేత. మా పార్టీని విడిచి వెళ్లిన వారిని వదలబోమని పార్టీ విధానాలను అనుసరించి వారిపై రాజ్యాంగబద్ధమైన చర్యలు తప్పక తీసుకుంటామని తెలిపారు.



# 76శాతం డిపాజిట్ల రూపంలో బ్యాంకులకు రూ.2000నోట్లు

**ముంబయి,జులై 3:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల నోట్లలో 76శాతం బ్యాంకులకు తిరిగివచ్చాయని, ఎక్కువశాతం డిపాజిట్లరూపంలోనే వచ్చినట్లు రిజర్వుబ్యాంకు వెల్లడించింది. గత మేనెల 19వ తేదీ ఆర్బీఐ రెండువేల రూపాయల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబరు 30వ తేదీవరకూ గడువునిచ్చి డిపాజిట్లు చేసుకోవాలని, లేదా చిన్న నోట్లకు మార్చుకోవాలని మార్గదర్శకాలు జారీచేసింది. బ్యాంకుల నుంచి అందిన సమాచారం మేరకు మొత్తం రెండువేల రూపాయల కరెన్సీనోట్లు ఇప్పటి వరకూ 2.72 లక్షలకోట్లు వచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది. జూన్ 30వ తేదీవరకూ భారీ మొత్తంనోట్లు బ్యాంకుల్లో డిపాజిట్లు అయ్యాయని వెల్లడించింది. ఒక్క జూన్ 30వ తేదీ ఒకనకరోజే 0.84 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. దీన్నిబట్టిచూస్తే మే 19వతేదీనుంచి ఇప్పటివరకూ 76శాతం నోట్లు డిపాజిట్ అయినట్లు తెలుస్తోందన్నారు. ఈమొత్తంలో 87శాతం డిపాజిట్లు రూపంలోను, మిగిలిన 13శాతం ఇతర చిన్ననోట్లకు మార్చుకున్నట్లు తేలింది.



# రష్యాలో 7 లక్షల మంది ఉక్రెయిన్ చిన్నారులు!

**మాస్కో, జులై3:** ఏడాదిన్నర కాలంగా భీకర దాడులకు పాల్పడుతోన్న రష్యా తమ చిన్నారులను అక్రమంగా తరలిస్తోందని ఉక్రెయిన్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లో యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి వేల మంది చిన్నారులను రష్యా బలవంతంగా తీసుకెళ్లిపోతోందని అటు అమెరికా కూడా ఆరోపిస్తోంది. ఈ క్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు సుమారు 7 లక్షల మంది చిన్నారులను రష్యా తమ ప్రాంతంలోకి తీసుకువెళ్లినట్లు తేలింది. ఈ విషయాన్ని రష్యా పార్లమెంటు సభ్యుడు ఒకరు వెల్లడించారు. ఇటీవలి కాలంలో 7 లక్షల మంది చిన్నారులు మా వద్ద శరణార్థులుగా ఉన్నట్లు గుర్తించాం. వీరంతా ఉక్రెయిన్‌లో బాంబుదాడుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారే అని రష్యా పార్లమెంటు ఎగువసభకు చెందిన గ్రిగోరి కరాసిన్ వెల్లడించారు. ఫెడరేషన్ కౌన్సిల్‌లో అంతర్జాతీయ వ్యవహారాల కమిటీకి చీఫ్‌గా ఉన్న ఆయన ఈ వివరాలు తెలియజేశారు. అయితే యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో తల్లిదండ్రులకు దూరమైన వారితో పాటు అనాథలుగా మారుతోన్న చిన్నారులను రక్షించేందుకు తాము ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు రష్యా వెల్లడించిందని అంతర్జాతీయ వార్తా ఏజెన్సీలు పేర్కొన్నాయి. సైనికచర్య పేరుతో 2022 ఫిబ్ర వరిలో ఉక్రెయిన్‌పై రష్యా మొదలు పెట్టిన దండయాత్ర ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధం కారణంగా వేల మంది ప్రాణాలు కోల్పోగా లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇదే సమయంలో అనేక మందిని రష్యా బలంతంగా తమదేశం తీసుకెళ్లిందనే ఆరోపణలు వచ్చాయి. కేవలం జులై 2022 లోనే 2.6 లక్షల మంది చిన్నా రులను తీసుకెళ్లినట్లు అమెరికా అంచాన వేసింది.

# బోగస్ ఇన్వాయిస్‌లతో రూ.176 కోట్ల ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్

## చెన్నైలోనే మాస్టర్‌మైండ్‌ను అరెస్టుచేసిన జిఎస్టీ ఇంటెలిజెన్స్

**చెన్నై,జులై 3:** బోగస్ ఇన్వాయిస్‌లతో ఇన్‌పుట్‌ట్యాక్స్ క్రెడిట్‌లు పొందేందుకు మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించిన 34 ఏళ్ల యువకుడిని అధికారులు అరెస్టుచేసారు. కేసు దర్యాప్తులో 176 కోట్ల మేర బోగస్ ఇన్‌పుట్‌క్రెడిట్ పొందినట్లు తెలుస్తోంది. జిఎస్టీ ఇంటెలిజెన్స్ యూనిట్ చెన్నై విభాగం నిర్వహించిన దర్యాప్తులో ఆసక్తికరమైన వివరాలు వెల్లడి అయ్యాయి. నిరుపేదలకు చెందిన ఆధార్ పాన్‌కార్డు వివరాలను పొందారు. వారికి బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికి వారిపేరుమీద డొల్లకంపెనీలను ఏర్పాటుచేసారు. ఈ మాస్టర్‌మైండ్ ఆధ్వర్యంలోనే ఈబోగస్ కంపెనీలు ఏర్పాటయ్యాయి. మొత్తం 175.88 కోట్ల విలువైన ఇన్వాయిస్‌లు దాఖలుచేసారు. పన్నువిలువలు 973.64 కోట్లరూపాయలకుగాను 175.88 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను చూపించారు. ఈ వ్యక్తితోపాటు మరొకరిని కూడా గతనెల 22వ తేదీ అరెస్టుచేసారు. ఇంటరాగేషన్‌లో మాస్టర్‌మైండ్ వివరాలను పూర్తిగా రాబట్టిన అధికారులు దేశం వీడి వెళుతున్నట్లు సమాచారం అందడంతో బెంగళూరు ఎయిర్‌పోర్టులో తిష్టవేసి మరీ పట్టుకున్నారు. విదేశీ సిమ్‌కార్డులు, మారుమూల ఎవ్వరికీ చిక్కని సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను ఆసరాచేసుకుని ప్రత్యేకమైన మొబైల్‌ఫోన్ల సాయంతో ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు తేలింది. అయితే ఐపి అడ్రస్‌ట్రాకింగ్ వ్యవస్థద్వారా వాట్సాప్ చాట్స్, ఇతరత్రా ఏకకాలంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీల ద్వారా ఈ వ్యవహారం మొత్తం వెలికి తీయగలిగింది.

# త్వరలో పెళ్లికాని వారికి పింఛను హర్యానా వినూత్న స్కీమ్!



**ఛండీగఢ్, జులై 3:** హర్యానా ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పెళ్లికాని 45-60 యేళ్ల వారికి పింఛను ఇచ్చేలా కొత్త పథకం ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ స్వయంగా వెల్లడించారు. నెల రోజుల్లోగా ఈ పథకంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కర్నాల్‌లో జరిగిన సంవద్ కార్యక్రమంలో సిఎం ఖట్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ 60యేళ్ల పెళ్లి కాని వ్యక్తి మాట్లాడుతూ, పింఛను దరఖాస్తు విషయంలో తాను సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. దీనికి సిఎం బదులిస్తూ 45యేళ్ల పైబడిని వివాహం కాని మహిళలు, పురుషులకు నెలవారీ పింఛను ఇచ్చేలా కొత్త పథకం తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టాం. నెలరోజుల్లో ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం' అని తెలిపారు. ఇక వృద్ధాప్య పింఛనును కూడా వచ్చే ఆరు నెలల్లో రూ.3వేలకు పెంచనున్నట్లు సిఎం తెలిపారు. ఈ పథకం అర్హత, ఇతర వివరాలను సిఎం వెల్లడించలేదు. ఎంత పింఛను ఇస్తారన్నది కూడా స్పష్టం చేయలేదు.

# హింసతో అట్టుడికి పోతున్న ఫ్రాన్స్

## తాజాగా వోక్స్‌వ్యాగన్ కార్లను ఎత్తుకెళ్లిన దుండగులు


**పారిస్, జులై 3:** ఫ్రాన్స్‌దేశంలో నాహెల్ అనే 17 ఏళ్ల యువకుడిని పోలీసులు కాల్చి చంపడంతో ఫ్రాన్స్‌లో గతంలో ఎన్నడూలేనంతగా అల్లర్లు చెలరేగాయి. వారం రోజులవుతున్నా ఇప్పటికీ అల్లర్లు సద్దుమణగలేదు. ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వ ఆస్తులను తగలబెడుతూ దుకాణాలను లూటీ చేస్తున్నారు. తాజాగా కొన్ని అల్లర ఇమూకలు ఒక కార్‌షోరూంను కొల్లగొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటన జరిగిన రోజునుంచి నేటివరకూ కూడా ఫ్రాన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. ఎక్కడ బడితే అక్కడప్రభుత్వ



ప్రైవేటు ఆస్తులను ధ్వంసంచేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకూ రెండువేలమందికిపైగా అరెస్టులుచేసింది. ఏకంగా 45 వేలమంది పోలీసులను రంగంలోకి దించి కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నా నిరసనకారులు ఎక్కడా తగ్గడంలేదు. ఆందోళనకారులు పారిస్‌నగరంలో ఎక్కడికక్కడ దుకాణాల్లోకి చొరబడి చేతికి దొరికిన వస్తువులను తీసుకుని ఉడాయిస్తున్నారు. తాజాగా కొంతమంది నిరసనకారులు అక్కడి వోక్స్‌వ్యాగన్ కార్‌షోరూంను కొల్లగొట్టారు. ఖరీదైన కార్లన్నింటినీ దొంగిలించారు. ఎంతకష్టపడితే ఇలాంటి లగ్జరీ కార్లను కొనడానికి జీవితకాలం సరిపోదనుకున్నారో ఏమోకానీ కార్లన్నింటినీ లూటీ చేసారు. దుండగులు కార్లను ఎత్తుకెళుతున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో ప్రత్యక్షం అయింది. దీనికి కామెంట్ల రూపంలో ఆందోళనకారులు దుకాణాలను లూటీచేస్తోన్న విడియోలను పోస్టుచేసారు.

# పురుషులకూ జాతీయ కమిషన్ - పిటిషన్ విచారణకు సుప్రీం నో

**న్యూఢిల్లీ, జులై3:** దేశంలో పురుషుల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. పెళ్లయిన మగవాళ్లలో బలవన్మరణాలు అధికంగా ఉంటున్నాయని, గృహహింసే ఇందుకు ప్రధాన కారణమని పిటిషనర్ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకునేందుకు నిరాకరించింది. న్యాయవాది మహేష్ కుమార్ తివారీ వేసిన వ్యాజ్యాన్ని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా సభ్యులుగా ఉన్న ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు నాణేనికి ఒకవైపు ఉన్న అంశాలనే చూపించాలనుకుంటున్నారా, పెళ్లయిన



వెంటనే ప్రాణాలు కోల్పోతున్న యువతుల డేటాను ఇవ్వగలరా? ఎవరూ ఆత్మహత్య చేసుకోవాలని అనుకోరు. ఆయా కేసులకు సంబంధించిన వాస్తవాలపై ఇది ఆధారపడి ఉంటుంది అని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్‌సిఆర్‌బి 2021లో వెలువరించిన నివేదిక ప్రకారం ఆ యేడాది దేశం మొత్తమ్మీద 1,64,033 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిలో పురుషులు 1,18,979కాగా మహిళలు 45,026 మంది, మరో 28 మంది ఇతరులు ఉన్నారు. బలన్మరణాలకు పాల్పడిన 1,18,979 మంది మగవాళ్లలో పెళ్లయినవారు 81,068 మంది ఉన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన 45,026 మంది మహిళల్లో వివాహితులు 28,680 మంది ఉన్నారు. పెళ్లయిన మగవాళ్లలో 33.2 శాతం మంది ఆత్మహత్యకు కుటుంబ సమస్యలు కారణం కాగా, 4.8 శాతం మంది మృతికి వివాహ సంబంధిత వివాదాలు కారణమని పిటిషనర్ మహేష్ కుమార్ తివారీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెళ్లయిన మగవాళ్లలో ఆత్మహత్యలను నివారించడానికి గాను గృహహింసపై పురుషులు ఇచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకునేలా జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఆదేశాలివ్వాలని పిటిషనర్ మహేష్‌కుమార్ తివారీ సుప్రీంకోర్టును అభ్యర్థించారు. వివాహం, కుటుంబ సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడే పురుషులకు సంబంధించి తగు అధ్యయనం నిర్వహించి ఇవేదిక అందించేందుకు లా కమిషన్‌ను ఆదేశించాలని కోరారు. ఆ నివేదిక ఆధారంగా పురుషుల కోసం జాతీయ కమిషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలని పిటిషనర్ విజ్ఞప్తి చేసినప్పటికీ సుప్రీంకోర్టు మాత్రం వీటిని పరగణనలోకి తీసుకునేందుకు నిరాకరించింది.

# క్రిమియా చీఫ్‌పై హత్యకు కుట్ర భగ్నంచేసిన రష్యా

**క్కీవ్,జులై 3:** రష్యా స్వాధీనంచేసుకున్న క్రిమియా చీఫ్ హత్యకు కుట్రజరిగిందని రష్యా ఫెడరల్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది ఇందుకు సంబంధించి ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదేశ అధికార వార్తాసంస్థ వెల్లడించింది. ఉక్రెయిన్‌స్పెషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ హత్యాయత్నం జరిగినట్లు రష్యా మీడియా టాస్ ఆరోపించింది. రిపబ్లిక్ ఆఫ్‌క్రిమియా హెడ్ సెర్గీ అకన్యోవ్ హత్యకు కుట్రజరిగిందని, ఆకుట్రను భగ్నంచేసారని వెల్లడించింది. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ ఎస్‌బియు అధికారులచేత నియమితుడయిన 1988లో జన్మించిన రష్యా జాతీయుడిని అరెస్టుచేసినట్లు వెల్లడించింది.

# ప్రతి పార్టీ లెక్క చెప్పాల్సిందే ఎన్నికల సంఘం

## కొత్త ఆన్‌లైన్ పోర్టల్

**న్యూఢిల్లీ, జులై3:** కొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను సోమవారం ప్రారంభించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇకపై ఈ పోర్టల్‌లోనే రాకీయ పార్టీలు తమ ఆర్థిక వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. ఆర్థిక వివరాలతో పాటు ఎన్నికలకు సంబంధించి ఖర్చులు, పార్టీకి వచ్చిన విరాళాలు తదితర వివరాలను ఈ పోర్టల్ ద్వారా అందించవచ్చు. దేశంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించే లక్ష్యంతో ఈ పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అక్రమ నిధులను అరికట్టడం, రాజకీయ పార్టీల నిధులు, ఖర్చుల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యం పోర్టల్‌ను తీసుకువచ్చినట్లు చెప్పింది. తమ ఆర్థిక నివేదికను ఆన్‌లైన్‌లో ఇవ్వకూడదని భావిస్తే అందుకు గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని, ఆన్‌లైన్‌లో సమర్పించకపోతే నిర్దేశించిన ఫార్మాట్‌లో సిడిలు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్ కాపీ ఫార్మాట్‌లో నివేదికను అందచేయాలని స్పష్టం చేసింది. ఆన్‌లైన్‌లో ఆర్థిన నివేదికలను దాఖలు చేయనందుకు పార్టీ పంపిన సమర్థన లేఖతో పాటు అలాంటి అన్ని నివేదికలను ఆన్‌లైన్‌లో ప్రచురిస్తుందని ఇసి పేర్కొంది.

# విరిగిన చక్రంతో 10 కి.మీ. ప్రయాణించిన రైలు

## ఆందోళనకు గురైన ప్రయాణికులు

**పాట్నా, జులై3:** కొద్దివారాల క్రితం జరిగిన ఒడిశా రైలు దుర్ఘటన గుర్తొస్తే ఇంకా ఒళ్లు జలదరిస్తోంది. తాజాగా బీహార్‌లో ఓ ప్రయాణికుల రైలుకు భారీ ప్రమాదం తప్పింది. విరిగిపోయిన చక్రంతో రైలు 10కి.మీ. ప్రయాణించడమే అందుకు కారణం. బీహార్‌లోని హాజీపూర్, ముజఫర్‌పూర్ రైలు సెక్షన్‌లోని భగవాన్‌పుర్ స్టేషన్ వద్ద ఈ ఘటన జరిగింది. ప్రయాణికులు వెల్లడించిన వివరాల ప్రకారం ముజఫర్‌పూర్ స్టేషన్ నుంచి పవన్ ఎక్స్‌ప్రెస్



ముంబయికి బయలుదేరింది. ఆ తర్వాత ఎస్11 కోచ్‌లో పెద్ద శబ్దాలు వినిపించాయి. వాటిని విన్న ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్పటికీ ఎక్స్‌ప్రెస్ వేగంగా ప్రయాణిస్తూనే ఉంది. తర్వాత భగవాన్‌పుర్ రైల్వే స్టేషన్ సమీపానికి వచ్చింది. అప్పటికి శబ్దాలు తగ్గకపోవడంతో అప్రమత్తమైన కొందరు ప్రయాణికులు రైలు చైన్ లాగేసి రైలును ఆపారు. ఆ తర్వాత స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. ఆ శబ్దాల గురించి తెలుసుకున్న అధికారులు ఆ కోచ్‌ను పరిశీలించి కారణం తెలుసుకున్నారు. రైలు చక్రం విరిగిపోవడమే అందుకు కారణమని గుర్తించారు. పవన్ ఎక్స్‌ప్రెస్ చక్రం విరిగిపోయిందని మాకు సమాచారం అందింది. వెంటనే మా బృందం అక్కడికి చేరుకుని మరమ్మతులు నిర్వహించింది అని రైల్వే అధికారి వీరేంద్రకుమార్ వెల్లడించారు. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

# సమస్త బాధల విముక్తే గురుపౌర్ణమి అంతరార్థం

## - శ్రీగురుధామ్‌లో పరిమళించిన గురుపౌర్ణమి వేడుకలు

**జగ్గయ్యపేట, జూలై 3, ప్రభాతవార్త :** మహోన్నత మానవ జన్మలో జీవన యోగం గురించి అవగాహన చేసుకునేందుకు గురుబోధ అవసరం అవుతుందని, సమస్త బాధల విముక్తే గురుపౌర్ణమి అంతరార్ధమని డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ ఉద్బోధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.



గురుపౌర్ణమి వేడుకల్లో అనుగ్రహభాషణ చేస్తున్న ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ

తాత్వికులు వెంకటరమణ-వసంతలక్ష్మీ గురుదంపతుల ఆధ్వర్యంలో సద్గురు శ్రీశివానందమూర్తికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జరిగిన గురువందన కార్యక్రమంలో వెంకటరమణ సత్సంగ అనుగ్రహభాషణచేశారు. మన సంప్రదాయంలో గల విగ్రహారాధన ద్వారా కోరిక లేని నేను లేదని, మానవీయ సంబంధాలను కొనసాగించే నేను యొక్క ప్రయాణాన్ని గురువు అవగాహన కలిగిస్తారని అన్నారు. ఏవిషయానికైనా ఇచ్చే విలువలో వినయం అతి ప్రధానమైనదన్నారు. వినయం లోపించిన వారికి భగవత్‌దర్శనం అసాధ్యమవుతుందన్నారు. దేశ కాలాలకు అతీతుడైన పరమాత్మను దర్శించుకునే క్షణంలో మనసులో కోరిక కూడా స్ఫురణకు రాదని, అప్పుడు తానే భగవత్ స్వరూపంగా అనుభవం కలుగుతుందన్నారు. దాన్ని గుర్తుపట్టేందుకు పెరుమాళ్ళ అనుగ్రహం కావాలని, ఆడంబరాలతో దైవదర్శనం చేసుకుంటే అది తిరునాళ్ళ ముచ్చటగానే మిగిలిపోతుందని చమత్కరించారు. నేను అని అంతరంగంలో భాసించే స్వస్వరూపాన్ని శిష్యునకు తెలియజెప్పేందుకు గురువు అనుక్షణం అనుగ్రహిస్తూనే ఉంటారన్నారు. అందుకు తగిన యోగ్యతను సంపాదించుకోవటం, దేహాత్మభావనను విడనాడటం గుర్వానుగ్రహ సిద్ధి అవుతుందన్నారు. భగవంతుడు అన్నింటా వుండి ఉపయోగంలోకి వస్తున్న వాడని అంటూ దేహానికి పరిమితం కానివాడు, అనంతుడు, నిత్యుడు, అనేక రూపాల్లో బోధించేవాడు గురువు అవుతాడన్నారు. జన్మ, దేహం, ప్రపంచంలేని వస్తువు గురువు అని అది ఒక అద్భుతమైన తత్వమని అన్నారు. శిష్యులున్నారు వారు బాగుపడాలి, వారు అజ్ఞానంలోవున్నారని గురువెప్పుడూ భావించడన్నారు. గురువు ఎప్పుడు తనను తాను అన్నింటా చూస్తుంటారన్నారు. సద్గురు పల్లకీసేవ, అర్చన, కర్పూర-నక్షత్ర నీరాజన కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శ్రీగురుధామ్‌లో ఉచిత హోమియో వైద్య సేవలను వెంకటరమణ ప్రారంభించారు. డాక్టర్ వెంకట హర్షిత ఆనంద శంకర్ వైద్యసేవలు అందించారు. వేడుకలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో గురుకుటుంబ సభ్యులు తరలివచ్చారు.



మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సమీక్షను నిర్వహిస్తున్న సీఎం జగన్

# స్త్రీ,శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత: సీఎం జగన్

**విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో స్త్రీ,శిశు సంక్షేమం కోసం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పిల్లలు,తల్లుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక కార్యచరణను చేపట్టి కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత,నాణ్యమైన విద్యా అవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్ళగా రూపొందించామన్నారు. ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతా క్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్ళాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు.ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్ల పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సీఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలు చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా రూపొందించినట్లు తెలపారు.చిన్నతనం నుంచి పిల్లలకు తెలుగు,ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసు కుంటూ ఈ కార్యక్రమం జరగాలన్నారు. సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం పంపిణీ ప్రక్రియకు సంబంధించి సమర్ధవంతమైన ఎస్ఓపీ రూపొందించాలని సీఎం జగన్ ఆదేశించారు. పెన్షన్లు ఎంత పకడ్బందిగా పంపిణీ చేస్తున్నామో,సంపూర్ణ పోషణ్ పంపిణీ కుడా అంతే సమర్ధవంతంగా చేయాల న్నారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీలపై పర్యవేక్షణ ఉండాలన్నారు.ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తూ అక్కడి పరిస్థితులను మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకోవాలనా న్నరు.అంగన్‌వాడీ సూపర్ వైజర్లు మెరుగైన పనితీరును మెరుగుపరుచ్కోవాలనా న్నరు.కేంద్రాల పనితీరుపై వారికి ఒక అవగాహన ఉండాలన్నారు. పని తీరుపై కచ్చితమైన పర్యవేక్షణ, అక్కడి పిల్లలు ఎలా స్పందిస్తున్నారనే అంశాలపై దృష్టిని పెట్టాలన్నారు. సూపర్ వైజర్లు పైన కుడా పర్యవేక్షణ అవసర మన్నారు.

అధికారులు వారి పని విధానం, ప్రగతిపై ఆరా తీయ దంతో పాటుగా, అంగన్ వాడీ లపై నివేదికలు తెప్పించు కోవాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు,నేడు పనులు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి కావాలన్నారు.బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.

ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత,నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు.ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పోరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందించేస్థితిలో పటిష్టంగా ఉంటాయన్నారు..అంగన్‌వాడిల్లో నాడు,నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనంం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారుఅంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు.వీటిని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సూపర్‌వైజరులు నిరంతరం పర్యవేక్షించి,ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.చిన్న వయస్సులోనే పసిమొగ్గలలాంటి బాలికల జీవితాన్ని చిదిమేస్తుంటే సహించేది లేదన్నారు.కల్యామస్తు పథకం ,షాదీ తోఫా పథకాల ద్వారా బాల్య వివాహాల నివారణలో ప్రత్యేక పాత్రను పోషిస్తుందన్నారు.ఈ విషయంలో తల్లిదండ్రులకు అత్యంత అవగాహన కల్పించాల్సిన బాధ్యతను స్త్రీ,శిశు సంక్షేమ శాఖాధికారులతో పాటుగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తీసుకోవాలన్నారు.

# అలిపిరి తనిఖీ కేంద్రంలో మళ్లీ డొల్లతనం

## పెంపుడు కుక్కతో తిరుమలకు చేరిన కర్ణాటక భక్తులు

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు ప్రవేశద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం మళ్లీ డొల్లతనం కనిపించింది. కర్నాటక నుంచి టెంపోట్రావెలర్‌లో వచ్చిన భక్తులు తమతో బాటు వెంట పెంపుడుకుక్కపిల్లను తీసుకు వచ్చారు. అయితే తిరుమలలో కుక్కలు పెంచుకోవడంగానీ, కుక్కలు ఉండటం నిషేధం. టిటిడి ఆరోగ్యశాఖ కూడా కుక్కలు లేకుండా చర్యలు తీసుకుంటుంది. అలాంటిది సోమవారం మధ్యాహ్నం ఏకంగా కర్నాటక భక్తులు తమవెంట కుక్కపిల్లను తీసుకువచ్చినా తనిఖీ సిబ్బంది గమనించలేదు. ఏకంగా తిరుమలకు చేరుకోవడంతో కుక్కతోబాటు భక్తులు ఉండటాన్ని గమనించి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు.విజిలెన్స్ సిబ్బంది ఆ వాహనాన్ని గుర్తించి తిరుపతికి తరలించారు.



## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు

# 25వేల మంది దర్శనం

## అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ

**శ్రీకాళహస్తి, జులై 3 ప్రభాతవార్త** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.సోమవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. గురుపౌర్ణమి కావటంతో ఆలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఎటు చూసినా భక్తుల సందడే కనబడింది. కాగా పట్టణంలోనూ, ఆలయ పరిసరాల్లో పలువురు ఆధ్మాత్మిక వాదులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ వికెసాగర్‌బాబులు వివరించారు.సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 1986 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 173 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 68 జరిగాయి.అర్చనలు 168,గోపూజలకు 106 మంది దీపారాధన 31 హోమాలు 6 జరిగినట్లు అధికారులు వివరించారు. సోమవారం ఉదయం నుంచి ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు.ఆది,సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇఒ సాగర్‌బాబు వివరించారు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.

# రైతుబజార్‌లో సబ్సిడీ ధరలతో టమాటాల విక్రయాలు

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూలై 3, ప్రభాతవార్త** టమాటాల ధరలు దేశవ్యాప్తంగా అనూహ్యంగా పెరిగిపోవటంతో వినియోగదారులకు ఊరట కలిగించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో రైతుబజార్లలో సబ్సిడీ ధరలతో టమాటాల అమ్మకాలు చేపట్టినట్లు ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట రైతుబజార్‌లో సోమవారం కిలో టమాటాలు రూ.50ల వంతున అమ్మకం కౌంటర్‌ను ఉదయభాను ప్రారంభించారు. వినియోగదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. అయితే సబ్సిడీ ధరల కౌంటర్‌ను ప్రారంభించిన అర్ధగంటలోనే టమాటాల అమ్మకాలు పూర్తవ్వటం కొసమెరుపు. అనంతరం వచ్చిన వినియోగదారులు ఇతర కౌంటర్లలో కిలో రూ.85ల వంతున టమాటాలను కొనుగోలు చేయవలసి రావటంతో విచారం



వ్యక్తపర్చారు. దాదాపు 50 బాక్సుల టమాటాలు సబ్సిడీ ధరలకు అమ్మేందుకు రాగా అవి అంత తక్కువ సమయంలోనే అమ్మకం జరిగినట్లు ప్రకటించటం విమర్శలకు దారితీసింది. కాగా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురం గ్రామంలో ఎస్‌టి ప్రాంతంలో ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు రూ.50 లతో చేపట్టిన సిమెంట్ రోడ్డు-పక్కాడ్రైన్ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపనచేశారు. నాలుగేండ్ల పరిపాలనలో జయంతిపురం గ్రామంలో పలు సంక్షేమ పథకాల ద్వారా రూ.9.75 కోట్ల నిధులను నేరుగా లబ్ధిదారులకు అందించామన్నారు. గ్రామంలో ఇండ్ల పట్టాల సమస్య కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, లాహోరి బద్దునాయక్ పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం షేర్‌మహ్మద్‌పేట క్రాస్‌రోడ్‌లోగల సాయిబాబా మందిరం వద్ద జరిగిన గురుపౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కన్నులపండువగా ద్రౌపదమ్మ వసంతోత్సవం

**శ్రీకాళహస్తి, జూలై 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో జరుగుతున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వసంతోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ద్రౌపదమ్మ ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలో అంగరరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. ఆదివారం ఆలయం వద్ద అగ్నిగుండ ప్రవేశం తరువాత అమ్మవారిని అదే అలంకారంతో పట్టణంలో ఊరేగింపు జరపటం ఆనవాయితి. వధువుగా పట్టణ ప్రజలు అమ్మవారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు.ఈ నేపధ్యంలో ఆలయ ఇన్‌చార్జి వెంకటస్వామి సూచనలతో ఉత్సవాల ఇన్‌చార్జి దుర్గా ప్రసాద్, దఫేదార్ దాముల సారధ్యంలో ఊరేగింపును జరిపారు. సన్నిధివీధిలో వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వసంతోత్సవం,తీర్థ ప్రసాదాలు అందించారు. సాయంత్ర ఉత్సవం కన్నుల పండువగా తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి,జయరారామారావు వీధి,పాతవరదయ్యపాళెం రోడ్డుల మీదుగా ఆలయం వద్దకు చేర్చారు.

# నాటా సాహితీ పురస్కారం అందుకున్న డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి

**అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో** నార్త్ అమెరికా తెలుగు అసోషియేషన్ (నాటా) మహా సభలలో అనంతపురం నివాసి సాహితీ, సామాజిక రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి నాటా విశిష్ట సాహితీ పురస్కారం అందుకున్నారు. మహాసభలో అవార్డు ప్రధాన ప్రత్యేక కార్యక్రమం నాటా అధ్యక్షులు కొర్స పాటి శ్రీధర్‌రెడ్డి నిర్వహించారు. నాటా వ్యవస్థాపకులు డాక్టర్ ప్రేమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. నాటా సలహా మండలి చైర్మన్ డా.ఆదిశేషారెడ్డి, బోర్డు సభ్యులు ఆళ్ల రామిరెడ్డి, గోసాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరినాథరెడ్డి చేస్తున్న సాహిత్య కృషిని వివరించారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంత సాంస్కృతిక వికాసానికి చేస్తున్న ప్రయత్నానికి అభినందించారు. మహా సభలలో భాగంగా కొనసాగిన రాయలసీమ సదస్సులో డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి ముఖ్యవక్తగా పాల్గొని, రాయలసీమ చారిత్రక, సాంస్కృతిక వారసత్వం, సమకాలిన సమస్యలపై ప్రసంగిఇంచారు. సీమ జనజీవితం నీళ్లతో ముడిపడి ఉందని అందరూ నీళ్ల సాధనకు సిద్దదం కావాలన్నారు. రాయలసీమలో ప్రజా ఉద్యమాలకు, సాంస్కృతిక వికాసానికి, అభివృద్ధికి ప్రవాస సీమవాసులు మద్దతుగా నిలవాలన్నారు.

# అన్ని సమస్యలకు పరిష్కారం చదువే అందుకే విద్యకు అగ్రస్థానం

## - ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాటా) డల్లాస్‌లో ఆలూరు సాంబశివారెడ్డి

**అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో** ఇప్పటి తరానికి మంచి చదువు అందిస్తే భవిష్యత్తులో మన రాష్ట్రం అన్నింట్లోనూ అగ్రస్థానంలో ఉంటుంది. అనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి చెప్పారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాటా, డల్లాస్‌లో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. పేదరికం వల్ల ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదు అన్నదే జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం అని తెలిపారు. ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం బడుల రూపురేఖలు మారిపోయాయని, ఏ కార్పొరేట్ విద్యా సంస్థ అందించలేని అద్భుతమైన వసతుల మధ్య పేద పిల్లలు చదువుతున్నారని అన్నారు. విద్యారంగంపై పెట్టే ఖర్చు తక్షణమే ఫలితాలు ఇవ్వదని, ఇప్పటి విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకన్నాక ఆ ఫలాలు మనకు కనిపిస్తాయన్నారు. కొన్ని దశాబ్దాల నుంచి విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఈరో అమెరికా ఐరోపా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా సరిగ్గా అదే దూర దృష్టితో రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన మొదలగునవి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కసం ప్రవేశ పెట్టిన అన్ని పథకాల గురించి సాంబశివారెడ్డి ప్రవాసాంధ్రులకు వివరించారు.

# భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి

## - రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్




రైలు భద్రతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జులై 3 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో తిరిగే రైళ్ల నిర్వహణ, భద్రతా కార్యకలాపాలకు సంబంధించి నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులను సక్రమంగా నిర్వర్తించాలని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని జోన్ ప్రధాన కార్యాలయమైన రైల్ నిలయం నుంచి ఆయన సోమవారం భద్రతా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అదనపు జిఎం ధనుంజయులుతో కలిసి మాట్లాడుతూ.. రైళ్ల నిర్వహణ, భద్రతా రైళ్ల రాకపోకలపై ఎలాంటి ప్రభావాన్ని చూపకుండా విధుల నిర్వహణపై నిత్యం అప్రమత్తంగా ఉంటూ భద్రతా పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైళ్ల ఎసి, నాన్-ఎసి బోగీల్లో అగ్ని మాపకాలను గుర్తించే పరికరాలపై వివరణాత్మకంగా సమీక్షించారు. రైళ్లలో భద్రతా, సమయపాలనలను మెరుగు పరచడంతోపాటు, రైల్వే ఆస్తుల నిర్వహణ సవ్యంగా ఉండేలా విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. సమీక్ష సమావేంలో జోనల్ స్థాయి ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులు అమిత్ గోయల్, కెఎస్ జైన్,పిడి మిశ్రా, నాగ్యా జికె, ద్వివేదిలతోపాటు జోన్ పరిధిలోని డిఆర్‌ఎంలు ఏకె గుప్త, శరత్ చంద్రయాన్, కె.వెంకటరమణారెడ్డి, శివేంద్రమోహన్, రామకృష్ణణ్, నీతి సర్కార్ డివిజన్‌కు చెందిన అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, అక్కిరెడ్డి, శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, మంగాచార్యులు, శీతల్ బన్సల్, మనోజ్, వైపి సింగ్, చంద్రశేఖర్, కుందా ప్రదీప్‌బాబు, జయశంకర్ చౌహాన్, ఆయా విభాగల సంబంధిత అధికారులు సీనియర్ సబార్డినేట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రి సిఐ ఆత్మహత్యకు కారకులపై కేసు నమోదు చేయాలి

## - డిజిపికి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ



**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడిపత్రి సిఐ ఆత్మహత్యకు కారకులైన డిఎస్పీ గంగయ్య, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు రిజిస్టర్ చేసి చర్యలు తీసుకోవాలని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య రాష్ట్ర డిజిపికి లేఖ ద్వారా కోరారు. పలు ప్రాంతాల్లో విధులు నిర్వహించి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న సిఐ ఆనందరావు తాడిపత్రిలో పనిచేస్తూ పని ఒత్తిడికి ఎందుకు గురయ్యారని ప్రశ్నించారు.. 10 నెలల క్రితం తాడిపత్రికి బదిలీపై వచ్చిన ఆయన ఎమ్మెల్యే కేతిరెడ్డి చెప్పిన పనులు చేయలేక అడుగడుగునా తెదేపా వారిపై తప్పుడుకేసులు పెట్టలేక తీవ్ర ఒత్తిడికి గురయ్యారని అన్నారు. డిఎస్పీ గంగయ్య కూడ ఎమ్మెల్యే చెప్పినట్టు తూచాతప్పకుండా చేయమని సిఐ ఆనందరావు మీద తీవ్ర ఒత్తిడి పెట్టేవారని అన్నారు. తప్పులు కేసులు పెట్టలేక మనస్సాక్షిని సమాధానం చెప్పుకోలేక ఆనందరావు తీవ్ర ఆత్మక్షోభ అనుభవించారని అన్నారు. తానుసరిగా పనిచేయలేదని తీవ్ర ఒత్తిడికి గురవుతున్నానని పదేపదే తన కుటుంబ సభ్యులు, సన్నిహితుల వద్ద వాపోయారని అన్నారు. పలు దఫాలు ఎమ్మెల్యే కేతిరెడ్డి డిఎస్పీ గంగయ్య , అనందరావు కులాన్ని కించపరిచేరీతిలో మాట్లాడేవారట అని పేర్కొన్నారు. నిజాయితీ పరుడైన ఒక సీనియర్ అధికారిని ఆనందరావు అనుమానాస్పద మృతిపూఐ దర్యాప్తు చేయాలన్నారు. సిఐ ఆనందరావు ఆత్మహత్యకు కారకులైన ఎమ్మెల్యే కేతిరెడ్డి, డిఎస్పీ గంగయ్యపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టి వెంటనే అరెసున చేయలన్నారు.. రాష్ట్రంలో పలుచోట్ల ఎంతో మంది పోలీసు అధికారులు అధికారి పార్టీ నేతల అక్రమ ఆదేశాలు పాటించలేక తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని పోలీసు అధికారులకు రక్షణ కల్పించాలని డిజిపి, ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

# సమాచార కమిషన్ సభ్యుల భర్తీకి నోటిఫికేషన్


## చీఫ్ కమిషనర్, ఐదుగురు సభ్యుల నియమకం

## దరఖాస్తుకు ఆగస్టు 4 చివరి తేదీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర సమాచార కమిషన్‌లో ఖాళీగా ఉన్న సభ్యుల పోస్టులను భర్తీ చేసేందుకు ఎట్టకేలకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఒక చీఫ్ కమిషనర్‌తో పాటు, మరో ఐదుగురు సభ్యుల నియామకం చేయనుంది. సమాచార హక్కు చట్టం 2019 సవరణలకు అనుగుణంగా సెక్షన్ 15, 16 ప్రకారం అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ఇందు కోసం తుది గడువును అగస్టు 4వ తేదీగా పేర్కొంది. ఇందుకు నిర్థిష్ట ప్రొఫార్మా ప్రకారం దరఖాస్తును పూర్తి చేసి సమర్పించాలని సూచించింది. కాగా సమాచార కమిషన్‌లోని చీఫ్ కమిషనర్ పదవీ కాలం గత ఏడాది ఏప్రిల్ నెలలో ముగిసినా ఇంత వరకూ కొత్తవారిని ఎవరినీ రాష్ట్ర ప్రభుత్వం నియమించ లేదు. అలాగు ఈ కమిషన్‌లోని మిగిలిన ఐదుగురు సభ్యుల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసిపోయింది. దీంతో చీఫ్ కమిషనర్, ఇతర సభ్యులు లేకుండా మొత్తం రాష్ట్ర సమాచార కమిషన్ ఉత్సవ విగ్రహంలా మిగిలింది. దీనిపై రాష్ట్ర సమాచార కమిషన్‌కు సభ్యులను నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాసింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌పైనా ధర్మాసనం సంతృప్తి చెంద లేదు. వివరణ ఇవ్వాలని ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపధ్యంలో గత నెల చివరి వారంలో జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం తీరును హైకోర్టు తప్పుపట్టింది.

# ప్రముఖ పారిశ్రామికవేత్త సికె మెహతా కన్నుమూత

**అహ్మదాబాద్, జులై 3:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, దీపక్ గ్రూప్ ఛైర్మన్ ఎమిరిటస్ చిమన్‌లాల్ కె మెహతా సోమవారం కన్నుమూసారు. గుజరాత్‌లోని అమ్రేలి ప్రాంతానికి చెందిన మెహతా సామాన్య మానవులం దరికీ చిరపరి చితమైన వ్యక్తి. రసాయన ఉత్పత్తుల వ్యాపారంలోను, పారిశ్రామిక రంగంలోనూ మెహతా అందరికీ తెలుసు. మొదటితరం పారిశ్రామికవేత్తగా కార్పొరేట్‌రంగానికి చిరపరిచితమైన ప్రముఖులు. వాణిజ్యం, ఉత్పత్తిరంగంపరంగా పేరుప్రఖ్యాతులు పొందిన మెహతా 1971లో దీపక్ నైట్రేట్‌ను ఉత్పత్తిచేసారు. దీపక్ ఫౌండేషన్‌ను స్థాపించి 40 ఏళ్లపాటు కార్పొరేట్ సామాజిక సేవలందించారు. దేశవ్యాప్తంగా 20 లక్షలమంది ప్రజల



జీవనోపాధికి తోడ్పాటునిచ్చారు.ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, ప్రత్యేక అవసరాలు, వృత్తినైపుణ్య సామర్థ్యం వంటి వాటిలో అవిరళ కృషిచేసారు.

# ప్రగతిభవన్ వద్ద కెఎ పాల్ హల్‌చల్

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కే.ఏ పాల్ ప్రగతిభవన్ వద్ద హల్‌చల్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసేందుకు వచ్చానన్నారు. దీంతో అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. అకిలేష్ యాదవ్‌కు అపాయింట్‌మెంట్ ఇచ్చి తనకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అక్టోబర్2న నిర్వహించబోయే ప్రపంచ శాంతి మమాసభల్లో పాల్గొనేందుకు అహ్వానం ఇచ్చేందుకు వచ్చానని పాల్ అన్నారు. దానివల్ల తెలంగాణలో లక్షలమంది ఉద్యోగాలు వస్తాయని అందులో భాగంగానే సిఎం కెసిఆర్‌ను కలిసేందుక ప్రగతిభవన్‌కు వచ్చానని కెపి పాల్ తెలిపారు. అయినా పోలీసులు అనుమతించకపోవడంతో వెనుదిరిగి వెల్లిపోయాడు.

# రాష్ట్రంలో 15 మంది డిప్యూటీ కలెక్టర్ల బదలీ

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో తొలుత 15 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెవెన్యూ డివిజనల్ అధికార్లుగా పనిచేస్తున్న వారిని ఆయా జిల్లాలకు అదనపు కలెక్టర్లుగా బదిలీ చేశారు. అలాగే వీరితో పాటు, మరికొంత మంది రెవెన్యూ డివిజనల్ అధికారులను బదిలీ చేశారు. వీరే కాకుండా పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఇంకో ముగ్గురిని కూడా ఈ బదిలీల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా బదిలీ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రీ ఆడిట్‌తోనే పారదర్శకత

-రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీల్లో అమలు
-సత్ఫలితాలిస్తున్న ప్రీ ఆడిట్
-పొన్నూరులో లాంఛనంగా ప్రారంభం
-ఆడిట్‌శాఖ డైరెక్టర్ రామకృష్ణ హరి ప్రకాష్

**పొన్నూరు,జూలై 3,(ప్రభాతవార్త):** అన్ని శాఖల్లో ప్రీ ఆడిట్ విధానం ప్రారంభించడం వల్ల పారదర్శకత, జవాబుదారీ తనం, నిధులు వదిలం వంటి ప్రయోజనాలు చేకూరుతాయని రాష్ట్ర ఆడిట్‌శాఖ డైరెక్టర్ రామకృష్ణ హరిప్రకాష్ అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ కార్యాలయాల్లో ప్రీ ఆడిట్ విధానాన్ని ప్రవేశపెట్టామని, పొన్నూరు మునిసిపల్ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించామన్నారు. ప్రతి పనికి ముందస్తు ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో పనులు పూర్తయ్యాక బిల్లుల సమర్పించడం, అందుకు సంబంధించిన నగదు చెల్లింపులు జరిగేవన్నారు. ప్రీ ఆడిట్ విధానం వల్ల చేసే పనికి ముందుగానే ఆడిట్ నిర్వహించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల అవినీతికి తావు ఉండే అవకాశం లేదన్నారు. తొలుత దేవాదాయశాఖలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టామని, సరిగ్గా సంవత్సరం పూర్తి అయిందని, ప్రీ ఆడిట్ విధానం దేవాదాయశాఖలో సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ రోజు నుంచి రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో ప్రీ ఆడిట్ విధానం అమలు లోకి వచ్చిందన్నారు. అన్ని శాఖల్లో, సంస్థల్లో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం మునిసిపల్ కార్యాలయాల్లో ఆఫ్ లైన్ విధానంలో ప్రీ ఆడిట్ విధానాన్ని ప్రారంభించామన్నారు. త్వరలో ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొస్తామన్నారు. ఇప్పటికే మునిసిపల్ శాఖలో కొంత మందికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. సకాలంలో ఆడిట్ పూర్తయ్యే విధంగా చూడడం జరిగిందన్నారు. ఆర్థికశాఖ, మునిసిపల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రీ ఆడిట్ విధానాన్ని తెచ్చామన్నారు. అందుకు సంబంధించిన జీవో నెం.74 విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన విధంగా మే 15 నాటికే ఆడిట్ పూర్తి చేసి, సిటి ఫైనాన్స్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేశామన్నారు.



దేశంలోనే ప్రప్రథమంగా ఈ విధానాన్ని మన రాష్ట్రంలోనే ప్రవేశపెట్టి సత్ఫలితాలు సాధించినట్లు చెప్పారు. ఈ విధానం అమలు గురించి కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల సిబ్బంది కూడా అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ క్రమంలో ఈ విధానాన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు.

శాఖలకు, సంస్థలకు సంబంధించిన నిధులు దుర్వినియోగం కాకుండా ఉండడం, అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చూడడమే ప్రీ ఆడిట్ విధానం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, జిల్లా ఆడిట్ అధికారి బి.ధనలక్ష్మి, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్స్ వి.అశోక్‌కుమార్, రాజమల్లేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, వి.మనూజ తదితరులున్నారు.

# విద్యావైద్యం పనులను ఇతర రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నాయి

**మంగళగిరి, జూలై 3, (ప్రభాతవార్త) :** ఆంధ్రరాష్ట్రంలో విద్యావైద్యం పై జగనన్న చేస్తున్న పనులను ఇతర రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నాయని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పేర్కొన్నారు. సోమవారం 108(ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం జగన్‌తో కలసి గంజి చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆప్కో చైర్మన్ అండ్ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి పేదవాడికి అవసరమైన అందాల్సిన విద్యావైద్యం సక్రమంగా అందుతున్నాయని అన్నారు. వీటితోపాటు సంక్షేమ అభివృద్ధితో సుపరిపాలన సాగిస్తున్న జగనన్నకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ అండగా ఉంటారని అన్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న పలు అంశాలను ఇతర రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నాయని తండ్రికి తగ్గ తనయుడిలా పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు.



# పురపాలక సంఘాలలో ప్రీ ఆడిట్

**నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ఆడిట్‌ను సోమవారం ప్రారంభించారు. మున్సిపాల్టిల నందు ప్రతిష్ఠాత్మకంగా ప్రీ ఆడిట్‌ను నిర్వహిస్తున్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు ఈ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా ఆడిట్ అధికారి ధనలక్ష్మి, మున్సిపల్ జిల్లా నోడల్ అధికారి షేక్.మస్తాన్‌షరీఫ్, సహాయ ఆడిట్ అధికారులు భారతీ, శ్యామ్‌కిషోర్, మున్సిపల్ సిబ్బంది, ఆడిట్ సిబ్బంది ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ఆకాశానంటుతున్న కూరగాయల ధరలు

**సత్తెనపల్లి, జూలై 3 ప్రభాతవార్త :** నిత్యావసర వస్తువుల ధరలతో పాటు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఏం తినాలో ఏం కొనుగోలు చేయాలో అర్థం కావడం లేదు. మార్కెట్‌లో నాలుగు రోజుల క్రితం ఉన్న కూరగాయల ధరలకు, ప్రస్తుతం ఉన్న ధరలకు చాలా వెత్యాసం కనిపిస్తోంది. రూ.20ల నుండి రూ.49లకు పెరిగిన టమాటా ధర రూ.100లకు పైగా ప్రస్తుతం ఉంది. మిరపకాయలు రూ.120లు, సొరకాయ రూ.40లు, దొండకాయలు రూ.70లు, బెండకాయలు రూ.60లు, దోసకాయలు రూ.60లు, బీన్స్ రూ.80లు, కాకరకాయ రూ.70లు, బంగారదుంపలు రూ.50లు, మునగకాయలు రూ.50లు, వంకాయలు రూ.40లు, గోంగూర, తోటకూర రూ.15వేలు, కోడిగుడ్లు రూ.6లు ధర పలుకుతున్నాయి. చికెన్ కిలో రూ.240లకు చేరింది.



# పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ప్రధానం

**సత్తెనపల్లి, జూలై 3 ప్రభాతవార్త :** కన్నా రంగయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ప్రధాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ కార్యక్రమంలో పాల్గొని 50 మంది విద్యార్థులకు రూ.15 వేల చొప్పున పంపిణీ చేశారు. యూనివర్శిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.బాలమోహన్‌దాసు, రాష్ట్ర మొదటి ఎలక్షన్ కమీషనర్ డాక్టర్ ఎన్.రమేష్‌కుమార్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని గతంలో స్కాలర్‌షిప్‌లు పొందినవారు ఉన్నత స్థానాలలో ఉన్నారని ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.



# వంగవీటి మోహన్‌రంగా కాంస్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

**సత్తెనపల్లి, జూలై 3 ప్రభాతవార్త :** వంగవీటి మోహన్‌రంగా కాంస్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని మార్కెట్‌యార్డు ఛైర్మన్ పెండెం బాబూరావు సోమవారం కోరారు. ఈ నెల 4వతేదీ మంగళవారం సాయంత్రం పట్టణంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు హాజరౌతారన్నారు. అదే విధంగా దేవాదాయ, ధర్మదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరౌతారని మార్కెట్‌యార్డు ఛైర్మన్ పెండెం బాబూరావు ఈ సందర్భంగా తెలియజేశారు.

# అయోధ్యస్వామి ఆశ్రమంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**పెదకూరపాడు, జూలై 3 ప్రభాతవార్త :** శ్రీ అయోధ్యస్వామి ఆశ్రమంలో గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ దత్తాత్రేయస్వామి, శ్రీ షిర్డి సాయిబాబా, శ్రీ అయోధ్యస్వామి వారికి పంచామృత అభిషేక ములు, విశేష పూజలు చేశారు. గురుబందు శివప్రసాద్





భక్తుల చే సామూహికంగా శ్రీసాయి సత్యవ్రతం జరిపించారు. గురు పౌర్ణమి విశిష్టతను స్వతంత్రభారతి వివరించారు. ఆశ్రమ నిర్వా హకులు తాటి రామకృష్ణ కోటేశ్వరమ్మ పర్యవేక్షణలో గురు పౌర్ణమి వేడుకలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలి

**క్రోసూరు, జూలై 3 ప్రభాతవార్త :** విత్తనాల కొనుగోళ్ళలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. బిల్లులను తప్పక తీసుకోవాలన్నారు. పంటకాలం పూర్తయ్యేవరకు బిల్లులను భద్రపరచుకోవాలన్నారు. ఏవైనా అవకతవకలు జరిగితే 8331056937 కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. అదే విధంగా పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి అనుమతి పత్రాలు లేనందువలన శివసాయి సీడ్స్, లక్ష్మి నరసింహా ఎంటర్ ప్రైజెస్ షాపుల్లో 6ఎ కేసులు నమోదు చేశామన్నారు. రూ.4,81,092 ల విలువ చేసే విత్తనాల అమ్మకాలను నిలిపివేశామని ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు తెలియజేశారు.



# హోమ్ స్టూడియో అకాడమి రెండవ సీజన్

**విజయవాడ, జులై 3, ప్రభాత'వార్త' :**

లెజండరీ స్టూడియో స్పెషలిస్ట్ న్యూమన్ బెర్లిన్ భారతదేశంలో హోమ్ స్టూడియో అకాడమి రెండవ సీజన్‌ను ప్రారంభించింది. ఈ సీజన్ ప్రముఖ కళాకారుడు, సంగీత సృష్టికర్త, అరేంజర్ మేఘదీప్ బోస్తో కంపోజర్, మ్యూజిక్ ప్రొడ్యూసర్, గాయకుడు సౌండ్ ఇంజనీర్ కార్డ్ ఫాదర్ స్టూడియో వ్యవస్థాపకుడు సన్నీ ఎంఆర్ సంగీత నిర్మాత స్కోరింగ్ మిక్సింగ్ మాస్టరింగ్ ఇంజనీర్ సంగీతకారుడు మ్యూజిక్ కొలాబరేటర్ సాయి శ్రావణం, వైఆర్ఎఫ్ సంగీత నిర్మాత విజయ్ దయాల్, టిఎజి ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు (ది ఆడియో గై) ఓంకార్ తమన్ మార్గదర్శనం చేస్తున్నారు.

# అద్భుతమైన ఫీచర్స్‌తో సెల్టోస్

**విజయవాడ, జులై 3, ప్రభాత'వార్త' :**

కొత్త సెల్టోస్ నేడు విడుదల చేస్తున్నామని భారతదేశపు ప్రీమియం, అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న కారు తయారీదారు కియా ఇండియా ప్రకటించింది. కొత్త రూపంలో తాజా డిజైన్ శ్రేణిలోని మెరుగైన ఫీచర్స్‌తో 'సెల్టోస్' విడుదల కానున్నదని, జూన్ 30 కియా విడుదల చేసిన సెల్టోస్ టీజర్‌తో ఆటోమొబైల్ పరిశ్రమలోనే బ్రాండ్ కొత్త విప్లవాన్ని సృష్టించడానికి సెల్టోస్ సిద్ధంగా ఉంది.

# అజ్ఞానాన్ని తొలగించి,జ్ఞానజ్యోతిని వెలిగించిన గురువులందరికి వందనాలు

**విజయవాడ(గవర్నర్‌పేట),జులై 3,ప్రభాతవార్త**

అజ్ఞానాన్ని తొలగించి,జ్ఞాన జ్యోగిని వెలిగించే గురువులందరికీ వందనాలని సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా లెనిన్ సెంటర్ లోని ఓం శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగమానసాదేవి మందిరంలో సోమవారం గురుపూర్ణమి వేడుకలను ఘనంగా మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వర్యంలో నిర్వహించారు. ఆయన అధ్వర్యంలో కాగడా హారతి,పంచామృతాల అభిఆషేకం,మధ్నాహ్న హారతి,ధూప్ హారతి,శేజ్ హారతులను నిర్వహించారు. వివిధ రకాల పూలతో బావబాకు పూలాభిషేకాన్ని నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్ని సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు బాబాను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. విశేష పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాస్వామి ఆయనను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి సత్కరించి,జ్ఞాపికను ఆయనకు అందచేశారు. కార్యక్రమంలో బాబా భక్తులు తోట రామారావు-వెంకటలక్ష్మి దంపతులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బాబా పల్లకి సేవా ఊరేగింపులో మల్లాది పాల్గొని ఆయన స్వయంగా పల్లకీని మోశారు. మహాభారతం,భాగవతంతో పాటు అష్టాదశ పురాణాలను లోకానికి అందించిన వేదవ్యాసుని జన్మదినం రోజును గురుపౌర్ణమిగా జరుపుకుంటున్నామని సుధాస్వామి పేర్కొన్నారు.కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# సంతృప్తికరమైన పరిష్కారాలను అందించండి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,జులై 3,ప్రభాతవార్త**

అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 7 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం 1902,స్పందన,అవర్ విఎంసి పోర్టల్‌లను నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతి రోజు పరిశీలించుకోవాలని,ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. సచివాలయాల స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను సంబంధిత కార్యదర్శులు మాత్రమే పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులతంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు తమ విభాగాల పనితీరును మరుగుపరిచేందుకు ఆకస్మిక తనిఖీలను చేపట్టాతలని సూచించారు. విభాగాల ఉన్నతాధికారులు వారంలో తమకు కేటాయించిన సచివాలయాలను తప్పనిసరిగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని, నోటీసు బోర్డుల ద్దారా సమాచారం ప్రజలకు అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిష్కారాన్ని సూచించిన గడువు లోపు అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి,ఏడిహెచ్ శ్రీనివాసు,మేనేజర్ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తక్షణమే కౌన్సిల్‌లో పెట్టి ఈ పనుల కోసం నిధులు మంజూరు చేయించాం

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,జులై 3,ప్రభాతవార్త**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 21వ డివిజన్‌లో పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు పాతగుడ్డల బజార్,నిమ్మల బజార్,కొట్టు సుబ్బారావు వీధుల్లో రోడ్ల అవసరం గురించి తమ దృష్టికి తీసుకు రాగా తక్షణమే కౌన్సిల్‌లో పెట్టి నిధులు మంజూరు చేయించామని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు.సోమవారం ఆయన తూర్పు నియోజక వర్గ పరిధి,21వ డివిజన్ నందు దాదాపు రూ.80 లక్షల గడపగడపకు మన ప్రభుఏత్వం నిధులతో పాతగుడ్డల బజార్,నిమ్మల బజార్,కొట్టు సుబ్బారావు వీధులలో చేపట్టిన సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి డ్రైన్స్ నిర్మాణ పనులకు జరిగిన శంఖుస్థాపిన కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,మేయర్ రాయన భాగ్యలక్ష్మిలతో పాటు నియోజక వర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్‌లు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రణధీర్‌నగర్ కట్ట ప్రాంతవాసులు మంచినీటి మెయిన్‌లైన్ మోటర్ పాడై నీటి సరఫరాకు అంవాంతరాలు ఏర్పడినవని దృష్టికి తీసుకురాగా నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడి రూ.8లక్షల రూపాయాలతో కొత్త మోటరు వేయించి కొబ్బరికాయ కొట్టి స్విచ్ఆన్ చేశారు. ఈ సందర్భంగా తూర్పు నియోజక వర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కృష్ణలంక ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని సరైన రోడ్లు లేక ట్రాఫిక్ సమస్యలకు కారణం అయ్యారన్నారు. అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి వదిలేశారని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తి చేయడంతో పాటు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ఇది వైసిపి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి,నగరపాలక సంస్థ అధికారులు,డివిజన్ అధ్యక్షులు టిపి రెడ్డి,వైసిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**సత్తెనపల్లి, జూలై 3 ప్రభాతవార్త :** పట్టణంలోని రఘురాంనగర్‌లో ఉన్న సాయిబాబా గుడిలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలకు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. బాబా ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం ఆయన స్థానిక పెద్దలకు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, ఏడుకొండలరావు, రామస్వామి, శ్రీనివాసరావు, ప్రభాకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





**షిర్డిసాయినాధుని మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు...**

పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న శ్రీషిర్డిసాయినాధుని మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉషోదయ వేళ బాబాకు ఫల పుష్పాధి అభిషేకాలు జరిగాయి. విశేష సంఖ్యలో బాబా భక్తులు హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శరభయ్య ఉన్నత పాఠశాల వద్ద ఉన్న బాబా ఆలయంలోనూ ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజలకు రాష్ట్రమంత్రి అంబటి రాంబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ హాజరయ్యారు. వారికి కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాకాంబరి అవతారంలో దర్శనమిచ్చిన బాల చాముండిక దేవి

**పెదకూరపాడు, జూలై 3 ప్రభాతవార్త :** శాకాంబరి అలంకరణలో శ్రీ బాల చాముండేశ్వరి అమ్మవారు సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ శోభకృత నామ సంవత్సర ఆషాడ పౌర్ణమి సందర్భంగా శ్రీ అమరలింగేశ్వరస్వామి దేవస్థానం నందు బాల చాముండికా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# నేడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు షెడ్యూల్

**క్రోసూరు, జూలై 3 ప్రభాతవార్త :**

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మంగళవారం ఉదయం 10 గంటలకు క్రోసూరు మండలంలోని బయ్యవరంలో జరిగే జగనన్న సురక్ష క్యాంప్ శిబిరంలో పాల్గొంటారు. అలాగే 11 గంటలకు అచ్చంపేట మండలం గ్రంథసిరిలో జగనన్న సురక్ష క్యాంప్ శిబిరంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటలకు అచ్చంపేట మండలంలోని ఓర్వకల్లులోని అమ్మవారి ఆలయంలో వైకాపా నాయకులు కోరుట్ల శివారెడ్డి మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు క్రోసూరు మండలంలోని పీసపాడు శివారు పారుపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు మంత్రి అంబటి రాంబాబు తో కలిసి సత్తెనపల్లిలోని శ్రీ వంగవీటి మోహన్‌రంగా విగ్రహావిష్కరణలో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు అమరావతి మండలం అత్తలూరు శివారు నూతలపాటివారిపాలెంలో వైకాపా సోషల్ మీడియా కార్యకర్త మక్కెన ఉదయ్ చౌదరి కుమార్తె మోక్ష పుట్టినరోజు వేడుకల్లో పాల్గొంటారని పార్టీ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

# చుక్కల భూములకు జగనన్నతోనే చక్కని పరిష్కారం

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**అచ్చంపేట, జూలై 3 ప్రభాతవార్త :** ఎన్నో ఏళ్ళుగా రైతులను కష్టపెడుతున్న చుక్కల భూముల సమస్యకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిష్కారం చూపించారని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేటలో చుక్కల భూముల సమస్య పరిష్కారమైన 5 ఎకరాల భూమికి సంబంధించిన పట్టాలను రైతులకు అందజేశారు. మొత్తం 9 మంది రైతులకు పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ చుక్కల భూముల సమస్యను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. దాని వల్ల రైతులు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. కానీ జగనన్న రైతుల కష్టాలు తెలుసుకొని ఆ భూములపై రైతులకు సర్వహక్కులు కల్పించారన్నారు. సాగు చేసుకునే వారికి ఆ భూమిపై సర్వ హక్కులు కల్పించి ఆ కుటుంబాలకు మేలు జరిగేలా సిఎం జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. రెవిన్యూ కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఒక్క పైసా ఖర్చు కాకుండా దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రైతుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



# స్పందన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం

**- జిల్లా ఎస్పీ జాషువా**

**మచిలీపట్నం, జూలై3, ప్రభాత వార్త :** సమస్య ఏదైనా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి, పరిష్కారం అందించడానికి కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని, సమస్య గూర్చి దిగులు పడకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ జాషువా పేర్కొన్నారు. ఆయన సోమవారం తమ కార్యాలయం నందు స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, వారి ఫిర్యాదులను సానుకూలంగా విని, నిర్ణీత సమయంలోపు చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని వారికి హామి ఇచ్చారు. అదే విధంగా జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన మీటింగ్ హాలు నందు జిల్లా రెవిన్యూ అధికారి ఎమ్.వెంకటేశ్వర్లు, డి.ఆర్.ఓ రాజ్యలక్ష్మితో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వాటిని సకాలంలోనే పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కలిగించారు.

**సమస్య పరిష్కారానికై వినతుల వెల్లువ .....** కాగా సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఎలాగూ కలెక్టర్ లేరని సంబంధిత శాఖల అధికారులు కూడా మచిలీపట్నం కార్పొరేషన్ కమీషనర్‌తో సహా గైర్హాజరయ్యి, కిందిస్థాయి సిబ్బందిని పంపడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చిన వారికి జగనన్నకు చెబుదాం.. పేరున వాట్సాప్ మెసేజ్‌లు రావడంపై ప్రజలు దిగ్భ్రాంతి చెందుతున్నారు. ఇలా ప్రతి పథకానికి పేర్లు మార్చుకుంటూ పోతే చివరికి ఏయే పథకాలు ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతుందని, ఇది ఎటు పోతుందో అర్థం కావడం లేదని వారు వాపోతున్నారు.

# ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌లు వదులుకోండి

## రాష్ట్ర సంఘాలకు బిసిసిఐ జైషా లేఖలు



**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్ మ్యాచ్‌ల ఆతిథ్యం దక్కకపోవడంతో నిరాశలో ఉన్న రాష్ట్ర క్రికెట్‌సంఘాల్ని బిసిసిఐ ఓదార్చే పనిలో పడింది. సొంతగడ్డపై టీమిండియా పాల్గొనే ద్వైపాక్షిక సిరీస్‌ల మ్యాచ్‌లను వదులుకోవాలని ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న పది రాష్ట్ర సంఘాలకు సూచించింది. 2023 ప్రపంచకప్ మ్యాచ్‌ల న్యాయబద్ధమైన కేటాయింపు లకోసం బోర్డు సమావేశంలో ఒకపరిష్కారాన్ని సూచించా. వార్మప్ మ్యాచ్‌లకు ఆతిత్యం ఇస్తున్న అస్సాం కేరళలను కాకుండా మిగిలిన పది ప్రధాన వేదికలుప్రస్తుత సీజన్‌లో టీమిండియా ఆడే వన్డేలకు స్వచ్ఛదంగా వదులుకోవాలి. ప్రపంచ కప్ ఆతిథ్యానికి దూరమైన రాష్ట్ర సంఘాలకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈప్రతిపాదనచేస్తున్నామని, దీనికి ఏకగ్రీవ అంగీకారం మద్దతు లభించాయని రాష్ట్ర సంఘాలకు రాసిన లేఖలో బిసిసిఐ కార్యదర్శి జైషా పేర్కొన్నారు.

# చాహెల్‌పై ఓ కన్నేయండి!

## సెలక్టర్లకు గంగూలీ సూచనలు



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కోసం సీనియర్ స్పిన్నర్‌యుజ్వేంద్రచాహల్ కీలకంగా మారతాడని బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీ పేర్కొన్నాడు. మణికట్టు స్పిన్నర్లు రవి బిష్ణోయ్, కుల్‌దీప్ యాదవ్‌లు ఉన్నారని, చాహల్ ఇటీవలి టోర్నమెంట్లలో ఆడటంలేదు. కానీ టి20 ఫార్మాట్ అయినా, వన్డేలైనా ఆతడి నుంచి మంచి నిలకడైన ప్రదర్శన ఉంటుందని, అందువల్లప్రపంచకప్ టోర్నీకి ఆతడిపైనా దృష్టిసారించాలని గంగూలీ పేర్కొన్నాడు. స్వదేశంలో టోర్నీ జరుగుతున్నందున సేనా దేశాలు మణికట్టు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో ఇబ్బందిపడతాయని దాదా అన్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలతో ఇలాంటిపరిస్థితుల్లో ఆడేటపుడు మణికట్టు స్పిన్నర్లు బాగా రాణిస్తారని, 2011లో పియూష్ చావ్లా బాగా బౌలింగ్‌చేసాడని గంగూలీ గుర్తుచేసాడు. ఇక స్పిన్నర్లు చెలరేగిన సమయాల్లో భారత్ ఎక్కువ విజయాలను నమోదుచేసిందని దాదా విశ్లేషించాడు.

2007లో దక్షిణాఫ్రికాకువెళ్లినపుడు ఫాస్ట్‌బౌలర్లతోపాటు మణికట్టు స్పిన్నర్లు బాగారాణించారని, భారత్‌లోనిపరిస్థితులనుచూస్తే మణికట్టు స్పిన్నర్ జట్టులో ఉండటం ఎంతోకీలకమని అన్నాడు. ఇప్పటికేఐసిసి షెడ్యూలు విడుదలచేసింది. చెన్నైలో టీమిండియా అక్టోబరు 8వ తేదీ ఆస్ట్రేలియాతోమ్యాచ్‌తో తన ప్రపంచకప్ పోరును ప్రారంభించనున్నది.





# యాషెస్‌లో ఆసీస్‌కు నాథన్ షాక్!

**లండన్:** యాషెస్ రెండోటెస్టులో పీల్డింగ్‌చేస్తూ గాయపడిన ఆస్ట్రేలియా ప్రధాన స్పిన్నర్ నాథన్ లియాన్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. లార్డ్స్ వేదికగా జరిగిన రెండోటెస్టు రెండోరోజు పీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. బంతిని ఆపేక్రమంలో ఆతని కాలి పిక్క కండరాలు పట్టేశాయి. అప్పుడు ఫిజియోల సాయంతో మైదానాన్ని వీడిన లియాన్‌మరుసటిరోజు స్టాండ్స్ సాయంతో నడుస్తూకని పించాడు. కానీ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో కుంటుతూనే వచ్చాడు. బ్రాడ్ బౌలింగ్‌లో ఒక ఫోర్ కొట్టాడు. అనంతరం అదే స్కోరు వద్ద ఔట్ అయ్యాడు. తీవ్ర గాయంతో బ్యాటింగ్‌చేసి ప్రశంసలు కూడా అందుకున్నాడు. గాయంతీవ్రత వల్ల యాషెస్ సిరీస్‌లోని చివరి మూడు టెస్టులు ఆడటంలేదని ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ తెలిపాడు. గాయం నుంచి కోలుకునేందుకు కనీసం రెండునెలలు సమయం పడుతుందని వైద్యులు చెప్పడంతో క్రికెట్ ఆస్ట్రేలియా ఆతడికి రెస్ట్ ఇచ్చింది. పేస్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లపై కూడా ప్రభావవంతంగా బౌలింగ్‌చేయడం లైయాన్‌ప్రత్యేకత. అందుకే ఆస్ట్రేలియా 2013నుంచి ఆడిన ప్రతి టెస్టులోనూ లైయాన్ ఆడాడు. యాషెస్ రెండో టెస్టులో బరిలోకి దిగడంద్వారా టెస్టుల్లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఆటగాడిగా రికార్డుసాధించాడు. ఇప్పటికే ఐదుగురు ఇలా వంద టెస్టులు ఆడగా లైయాన్ ఆరో ఆటగాడిగానిలిచాడు. అంతా బ్యాటర్లే అయినా లైయాన్ ఒక్కడే బౌలర్. బౌలింగ్‌తోనేకాకుండా బ్యాటర్‌గా కూడా కీలకపాత్ర పోషించాడు. యాషెస్ తొలిటెస్టులో నాలుగు వికెట్లు తీసి కమిన్స్‌తో కలిసి 55 పరుగులు జోడించి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. ఇప్పటికే యాషెస్‌లో ఆస్ట్రేలియా రెండుటెస్టుల్లో గెలిచింది. 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. జులై ఆరవ తేదీనుంచి లీడ్స్‌లోని హెడింగ్లే వేదికగా మూడో టెస్టుప్రారంభం కానుంది.



# ఆసీస్‌క్రికెటర్లకు లార్డ్స్‌ఎంసిసి క్షమాపణ

**లండన్:** లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌ఆసీస్‌లమధ్య జరిగిన రెండో టెస్టులో విజయం కన్నా బెయిర్‌స్టో ఔట్ వివాదం ఎక్కువ హైలైట్ అయింది. ఆసీస్‌జట్టుకు నేరుగా గెలవడం చేతకాక ఇలా చీటింగ్‌చేసి గెలవాలని చూసిందంటూ ఇంగ్లండ్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. నిజానికి బెయిర్‌స్టో ఔట్ సరైనదే. బంతి డెడ్‌కాకముందే క్రీజులోనుంచి బయటికి వెళ్లి మాట్లాడటం తప్పు ఇదే అదనుగా భావించినఅలెక్స్ క్యారీ వికెట్లవైపు బంతిని వేసి తన కర్తవ్యాన్ని పూర్తిచేసారు. దీన్ని క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని ఆసీస్‌టీమ్‌పై ఎంసిసి సభ్యులుకూడా ఆసీస్ ప్లేయర్లను బూతులు తిట్టారు. వీరితో ఉస్మాన్‌ఖవాజా, డేవిడ్ వార్నర్ వాగ్వాదానికి దిగారు. సాధారణంగా ఇతర వేదికలకంటే లార్డ్స్‌లో లాంగ్‌రూమ్‌పేరుతో ఎంసిసి సభ్యులకోసం ఒక లాంగ్‌రూమ్ ఉంటుంది. ఇందులో మెర్లీబోన్‌క్రికెట్‌క్లబ్, మిడిల్‌సెక్స్ కౌంటీక్రికెట్‌క్లబ్ సభ్యులకు మాత్రమే ఎంట్రీ ఉంటుంది. వీళ్ల వివిఐపిల హోదాల లాంగ్‌రూమ్‌లో కూర్చుని మ్యాచ్ చూస్తారు. రెండుజట్లు సభ్యులు వీరిమీదుగానే డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లాలి. అక్కడే ఉన్న కొందరు ఉస్మాన్ ఖవాజాతో గొడవపడ్డారు. అక్కడే ఉన్న సెక్యూరిటీ ప్రతినిధులను వారించాల్సిందిపోయి ఉస్మాన్‌ఖవాజాను బలవంతంగాతోసేసారు. తర్వాత వార్నర్‌ను కూడా టార్గెట్‌చేయడంతో ఆతడుసైతం తగ్గకుండా వాదించాడు. దీనితో సెక్యూరిటీ వార్నర్‌ను కూడా బలవంతంగా అక్కడినుంచి పంపించేశారు. ఈసంఘటనను సీరియస్‌గా తీసుకున్న ఎంసిసి ఆస్ట్రేలియా జట్టుకు క్షమాపణలు కోరుతూ బహిరంగ లేఖ విడుదలచేసింది. ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఉస్మాన్‌కవాజా, వార్నర్‌లకు క్షమాపణలు అమర్యాదగా ప్రవర్తించిన సభ్యులపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే దురుసుగా ప్రవర్తించిన ముగ్గురిపై సస్పెన్షన్‌వేటు వేసామని, గ్రౌండ్‌లో జరిగిన అంశాన్ని నిలదీసే అధికారం బయటివారికి లేదని, అది వారికి సంబంధంలేని అంశమని లార్డ్స్ ఎంసిసి ప్రకటన విడుదలచేయడంతో వివాదం సద్దుమణిగింది.

# ఐసిసి ఆపోస్టు తొలగించాలి!

## యూనివర్సల్ బాస్ క్రిస్‌గేల్ డిమాండ్



**న్యూఢిల్లీ:** రెండుసార్లు ఛాంపియన్ ఆటతోక్రికెట్‌ప్రపంచాన్ని శాసించిన వెస్టిండీస్ టీమ్‌ప్రస్తుతం ప్రపంచకప్‌కు అర్హత సాధించలేదు. సరికదా పసికూన చేతిలో ఓడి ఇంటికి పోయింది. ఈ టోర్నీలో వెస్టిండీస్ లేకపోవడంపై అనేకమంది అభిమానులు ఆవేదన వ్యక్తంచేసారు. ఐసిసి కూడా వెస్టిండీస్ టీమ్ ఆటగాళ్ల ఆవేదనను తెలుపుతూ ఇన్‌స్టాలో ఓరీల్‌షేర్‌చేసింది. వెస్టిండీస్ టీమ్ ప్లేయర్లు, మాజీ ప్లేయర్లు తీవ్రబాధను వ్యక్తంచేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ విడియోపై స్పందించిన వెస్టిండీస్ దిగ్గజ ప్లేయర్ క్రిస్‌గేల్ ఈపోస్టును తొలగించాలని ఐసిసిని కోరాడు. వెస్టిండీస్‌పతనానికి ఆర్థిక సంక్షోభం కూడా కారణమని జట్టు దిగ్గజ క్రికెటర్ ఇయాన్‌బిషప్ అన్నాడు. ఆజట్టులోని ఆటగాళ్లు క్రికెట్‌లోకి రాకముందే పతనం ప్రారంభం అయిందన్నాడు. ప్రస్తుత జట్టుక్రికెట్‌ఆరంభించకముందే వెస్టిండీస్ పతనం మొదలైంది. దాదాపుపదేళ్లుగా మాజట్టు వన్డేల్లో పెద్దజట్లపై సరైన ప్రదర్శన చేయలేదని అన్నాడు. టి20ల్లో మాత్రమే రెండుసార్లుప్రపంచ ఛాంపియన్లు అయాం. తర్వాత ఇంకా మెరుపులు లేవు. పతనం వేగంగా సాగింది. ప్రస్తుత విండీస్‌కు ఇంతకుమించి ప్రదర్శనచేసే సత్తా ఉందని నమ్ముతున్నా. కోచ్‌లు, కెప్టెన్‌లు మారారు. వారికి కుదురుకునే సమయం ఇవ్వాలి. తక్కువ వనరులతోనే జింబాబ్వే అదరగొడుతుంటే వెస్టిండీస్‌ఎందుకు మెరుగవ్వదు అని బిషప్‌ప్రశ్నించాడు.

# కొత్తరూపంలో హాకీ ఇండియా లీగ్

HIL
HOCKEY INDIA LEAGUE

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్‌ను తిరిగి కొత్తరూపంలో తీసుకొచ్చేందుకు హాకీ ఇండియా కృషిచేస్తోంది. ఈసారి పురుషులతోపాటు మహిళలకు కూడా మ్యాచ్‌లునిర్వహించేందుకు సిద్ధం అవుతోంది. 2024 చివరిలో లేదా 2025 ఆరంభంలో ఈలీగ్‌ను ప్రారంబించే అవకాశం ఉంది. ఆర్థిక సమసనయలు, ఫ్రాంఛైజీ యజమానులనుంచి సహకారం లేకపోవడంతో 2017లో హెచ్‌ఐఎల్‌ను ఆపేసారు. ఇపడు దిలీప్ టిర్కీ సారథ్యంలోని హాకీ ఇండియా ద్వారాయువ ఆటగాళ్లకుప్రోత్సాహాన్ని అందించి దేశంలో హాకీ పునరుజ్జీవం దిశగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈక్రమంలోనే హాకి ఇండియా లీగ్‌నిర్వహించేందుకు వచ్చే ఏడాది కొంతసమయం కేటాయించాలని అంతర్జాతీయ హాకీ సమఖ్యను హెచ్‌ఐ కోరింది. హెచ్‌ఐఎల్‌నిర్వహణకోసం వచ్చే ఏడాది ఒలింపిక్స్ తర్వాత లేదా 2025 జనవరిలో కొంత కాలవ్యవధినివ్వాలని కోరామని దీనిపై ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీనుంచి అధికారిక వివరణకోసం చూస్తున్నట్లు దిలీప్ అన్నాడు. పురుషులతోపాటు మహిళలకు కూడా లీగ్‌నిర్వహించాలనుకుంటున్నట్లు పురుషుల్లో ఎనిమిది, మహిలల్లో నాలుగు జట్లు ఉంటాయని, దేశంలోని యువ హాకీ ప్లేయర్లకు కావాల్సిన ప్రోత్సాహాన్ని ఈ లీగ్‌అందిస్తుందని అన్నాడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు అందరూ ఈ లీగ్‌లో ఆడే అవకాశం ఉంది. 2013లో జరిగిన హాకీ ఇండియా లీగ్‌లో ఆరుజట్లు పోటీకి దిగాయి.

# మళ్లీ ధరలు పెంచిన టాటా మోటార్స్

**ముంబై, జులై 3:** కార్ల దిగ్గజం టాటామోటార్స్ మరోసారి కస్టమర్లకు షాకిచ్చింది. ఇప్పటికే పలుమార్లు తన వాహనాల ధరలను పెంచిన సంస్థ తాజాగా మరోసారి ధరల పెంపును ప్రకటించింది. అన్ని మోడళ్ల కార్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. అన్నిమోడళ్ల, వేరియంట్లపై సగటు 0.6 శాతం ధరల భారం ఉంటుందని టాటా



మోటార్స్ వెల్లడించింది. దీంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల ధరలు కూడా పెరగనున్నాయి. ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కార్లు, ఎస్‌యువిల ధరలు జులై 17 నుంచి వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. ధరల భారం లేకుండా ఉండాలంటే ఈ తేదీలోపు కొనుగోలు చేయవచ్చు. అలాగే జులై 16 లోపు చేసుకును బుకింగ్స్‌పై, 2023 జులై 31 వరకు అయ్యే డెలివరీలపై ధరల పెంపు భారం ఉండదని కూడా కంపెనీ స్పష్టం చేసింది. టాటా నెక్సాన్, టాటా పంచ్, టాటా హారియర్, టాటా సఫారీ, టాటా ఆల్ట్రోజ్ వంటి మోడల్స్ పాపులర్ మోడల్స్‌గా ఉన్నాయి. నెక్సాన్ ఈవీ, టియాగో ఈవీ, టిగోర్ ఈవీ అమ్మకాలతో ఈవీ సెగ్మెంట్‌లో టాప్‌లో ఉన్న విషయం విదితమే. కాగా 2022-23 మొదటి త్రైమాసికంలో టాటామోటార్స్ 2,31,248 యూనిట్లతో పోలిస్తే 2023-24 తొలి త్రైమాసికంలో 2,26,245 వాహన విక్రయాలను నమోదు చేసింది. జూన్ 2023 నెల దేశీయ అమ్మకాలపరంగా, టాటా మోటార్స్ 80,383 యూనిట్లను విక్రయించింది. ఇది గత యేడాది జూన్ అమ్మకాల కంటే 79,606 వద్ద స్వల్పంగా ఎక్కువ. దేశీయ విపణిలో పివిల పరంగా మొత్తం విక్రయాలపరంగా, జూన్ 2022లో 45,197 యూనిట్లతో పోలిస్తే జూన్ 2023లో టాటా మోటార్స్ 47,235 యూనిట్లను విక్రయించింది.

# పాక్‌లో జాక్‌మా ఆకస్మిక పర్యటన..

**ఇస్లామాబాద్,జులై 3:** చైనా పాలక వర్గాన్ని విమర్శించి ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అలీబాబా సంస్థల వ్యవస్థాపకుడు జాక్ మా పలు దేశాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. తాజాగా ఆయన పాకిస్థాన్‌లో ప్రత్యక్షమయ్యారు. ఈ మేరకు పాక్ కథనం వెల్లడించింది. అయితే పర్యటన వివరాలు గోప్యంగా ఉండడంతో అనేక ఊహాగానాలు వస్తున్నాయి. బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మాజీ చైర్మన్ మహమ్మద్ అజ్ఫర్ అహ్సన్ ఈ పర్యటనను ధ్రువీకరించినట్లు కూడా వెల్లడించాయి. జూన్ 29న జాక్‌మా లాహోర్ వచ్చారని, 23గంటల పాటు అక్కడ ఉన్నారని చెప్పారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ అధికారులు, మీడియాతో ఎటువంటి సంభాషణ జరపలేదు. ఒక ప్రైవేట్ ప్రాంతంలో బస చేసిన ఆయన, జూన్ 30న తిరిగి వెళ్లిపోయారు. ఆ పర్యటన వేళ జాక్ మా వెంట ఏడుగురు వ్యాపారవేత్తలు ఉన్నట్లు సమాచారం. ఆయన నేపాల్ నుంచి పాకిస్థాన్ చేరుకున్నారని సమాచారం. ఈ పర్యటనతో పలు ఊహాగానాలు మొదల య్యాయి.



వారు పాక్‌లో వ్యాపార అవకాశా లను అన్వేషించినట్లు తెలుస్తోంది. అలాగే ట్రేడ్‌సెంటర్‌లో సందర్శన, ప్రముఖ వ్యాపారవేత్తలో సమావేశాలు నిర్వహించారు. అయితే ఏమైనా ఒప్పందాలు జరిగాయా? అనే విష యం మాత్రం బయటకు రాలేదు. ఈ ఆక స్మిక రాక వివరాలు గోప్యంగా ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో పాకిస్థాన్‌కు ఇది సానుకూల ఫలితా లను ఇస్తుందని అహ్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన అని, దీని గురించి చైనా దౌత్యకార్యాలయాని కి కూడా సమాచారం లేనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ప్రభుత్వం జాక్‌మాతో సమావేశాలు జరిపి, ఆయనకున్న అనుభవాన్ని దేశ ప్రగతి కోసం ఉపయోగించుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తంఅయ్యాయి. అలీబాబాగ్రూప్‌ను స్థాపించి అపరకుబేరుడిగా ఎదిగినజాక్‌మా, 2020 లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమ ర్శించి చిక్కుల్లోపడ్డారు. తర్వాత ప్రభుత్వం యాంట్‌గ్రూప్‌పై చర్యలు చేపట్టింది. కొన్ని నెలల పాటు బాహ్య ప్రపంచానికి ఆయన కనిపించలేదు. దీంతో 2021 చివర్లో ఆయన చైనాకువీడారు. ఆతర్వాత జాక్‌మా బహిరంగంగా కనిపించిన సందర్భాలు అరుదు. జపాన్, ఆస్ట్రేలియా,థాయ్‌లాండ్ వంటి దేశా ల్లో ఉన్నట్లు ఫోటోలు మాత్రం దర్శన మిచ్చా యి. దాదాపు ఏడాదిన్న తర్వాత మార్చిలో జాక్‌మా గతనెలలో చైనాకు తిరిగి వచ్చారు.

# తయారీ రంగం మందగమనం!



**న్యూఢిల్లీ, జులై 3:** భారత తయారీ పరిశ్రమ ఈ యేడాది జూన్‌లో రెండో అత్యధిక వృద్ధి రేటును నమోదుచేసింది. అయితే అంతకుముందు మే నెల కంటే కొంచెం నెమ్మదించిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) తెలిపింది. గత నెల గ్లోబల్ మార్కెట్లలో అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉండడంతో పిఎంఐ సూచి 58.7 పాయింట్లకు పడిపోయింది. అయితే దేశీయ వస్తువులకు ఉన్న బలమైన డిమాండ్ కారణంగా పిఎంఐ సూచి అధికంగా ఉందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ వెల్లడించింది. దాంతో వరుస 24 నెలల నుంచి పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎగువన నమోదవుతూ వచ్చింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎగువన ఉంటే ఆ రంగంలో వృద్ధి గానూ దానికి దిగువన ఉంటే వృద్ధి క్షీణతగానూ పరిగణిస్తారు. జూన్‌లో పెరిగిన అమ్మకాలకు తగినట్లుగా కంపెనీలు ఉత్పత్తిని పెంచాయి. సరఫరా కూడా మెరుగ్గా ఉంది. దానివల్లే గత యేడాదిన్నర కాలంలో అత్యంత వేగవంతమైన వృద్ధిగా జూన్ నెల పిఎంఐ సూచి నమోదైందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియాన డి లిమా అన్నారు. సమీక్షించిన నెలలో కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి బాగా పెరిగింది. అంతేకాకుండా వరుసగా 15వ నెలలో విదేశీ డిమాండ్ పుంజుకుందని పొలియాన డి లిమా పేర్కొన్నారు.

# టాప్‌గేర్‌లో విద్యుత్ వాహన రంగం

**న్యూఢిల్లీ, జులై 3:** రానున్న సంవత్సరాల్లో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం అత్యంత వేగవంతంగా పెరుగుతుందని ఒక నివేదిక నివేదించింది. ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతుతో పాటు మెరుగైన ఛార్జింగ్ సదుపాయాలు, క్లీన్ అండ్ సస్టైనబుల్ మొబిలిటీ పరిష్కారాలకు మారడానికి వినియోగదారులు సానుకూలంగా ఉండడం ద్వారా ఈవీల వృద్ధి గణనీయంగా ఉంటుందని ప్రముఖ ఆటో పరికరాల తయారీ సంస్థ రానె బ్రేక్ లైనింగ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అంతేకాకుండా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన పాత వాహనాల స్క్రాప్ చేసే కార్యక్రమం మొత్తం వాహన పరిశ్రమ వృద్ధికి సహాయపడనుంది. ఇదే సమయంలో దిగుమతి చేసుకున్న పరికరాలపై ఆధారపడడాన్ని తగ్గించడం, దేశీయ సరఫరాను పటిష్టం చేయడంపై పరిశ్రమ దృష్టిసారించగలిగితే వృద్ధి ఊపందుకుంటుందని కంపెనీ అభిప్రాయపడింది. అలాగే భారత్‌ను గ్లోబల్ ఆటో కాంపోనెంట్ తయారీ హబ్‌గా మార్చేందుకు టెక్నాలజీపై పెట్టుబడులు పెట్టడం, తయారీ, తయారీయేతర కార్యకలాపాలను పూర్తిగా డిజిటలైజ్ చేసేందుకు కృషి చేయాలని కంపెనీ వివరించింది. ఇక ఇటీవల అమల్లోకి వచ్చిన బిఎస్6 ఉద్గార నిబంధనల రెండవ దశ వల్ల వాహనాల ధరలు పెరిగాయి. ప్రపంచ మాంద్యం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య పరిశ్రమపై ఈ పరిణామం కొత్త ఒత్తిడిని కలిగించినప్పటికీ, వృద్ధి కొనసాగుతుందని కూడా రానె బ్రేక్ లైనింగ్ పేర్కొంది.



# రష్యా క్రూడ్ దిగుమతులు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, జులై 3:** దేశంలోకి రష్యా ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. గడచిన కొన్ని నెలలుగా దిగుమతులను అంతకంతకూ పెంచుకుంటూ వస్తున్న భారత్ జూన్‌లోనూ ఆ ఒరవడిని కొనసాగించింది. ఏకంగా రోజుకు 2.2మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకున్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. యేళ్లుగా మధ్యప్రాచ్య దేశాల నుంచే భారత్ ఎక్కువగా చమురును దిగుమతి చేసుకునేది. ఉక్రెయిన్‌పై యుద్ధం అనంతరం చౌక ధరకే చమురును విక్రయించడం మొదలుపెట్టాక రష్యా నుంచి భారత్ తన దిగుమతులను పెంచుకుంటూ వస్తోంది. దేశంలోకి చమురు దిగుమతుల్లో ఒకప్పుడు 2శాతంగా ఉన్న రష్యా వాటా మే నెలలో 46శాతానికి చేరింది. తాజాగా జూన్‌నెలలో సౌదీ అరేబియా, ఇరాక్ దేశాలు భారత్‌కు చేసే ఎగుమతుల కంటే రష్యా క్రూడాయిల్ ఎగుమతులే అధికం కావడం విశేషం. ఇప్పటికే రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతులు పీక్‌కు చేరిన నేపథ్యంలో




ఇంతకుమించి పెరగకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్డంకులతో పాటు ఇతర చమురు సరఫరా దేశాలతోనూ మంచి సంబంధాలు కొనసాగించడమూ కారణమని అంటున్నారు. రష్యా చమురు సప్లయ్ తగ్గుముఖం పట్టడం వల్ల వచ్చే నెల దిగుమతులు తగ్గే అవకాశం ఉందనీ భావిస్తున్నారు. రష్యా క్రూడాయిల్ కొనుగోలు చేస్తున్న సంస్థల్లో ప్రభుత్వ రంగ సంస్థ ఇండియా ఆయిల్ కార్పొరేషన్ అగ్రస్థానంలోఉండగా, ఆ తర్వాత స్థానంలో రిలయన్స్ ఉందని తెలిపింది.

# వాణిజ్యం

## సరికొత్త గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్లతో దేశీయ స్టాక్ సూచీలు సరికొత్త రికార్డులను తిరగరాస్తున్నాయి. మరోసారి సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టాలను చేరాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ దూసుకెళ్లాయి. చివరికి సెన్సెక్స్ 486.49 పాయింట్లు పెరిగి 65,205.05 పాయింట్ల నిలిచింది. నిఫ్టీ కూడా 133.50 పాయింట్లు పెరిగి 19,322.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, మారుతి సుజుకీ, ఎల్‌అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.95 వద్ద నిలిచింది.

## 792 బిలియన్ డాలర్లకు యాప్ ఎకానమీ!

**న్యూఢిల్లీ, జులై 3:** దేశీయంగా యాప్ ఎకానమీ 2030 నాటికి 792 బిలియన్ డాలర్లకు చేరనుంది. తద్వారా స్థూల దేశీయోత్పత్తిలో 12శాతం వాటాను దక్కించుకోనుంది. బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం (బిఐఎఫ్) రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. బిఐఎఫ్ తరపున ఐసిఆర్ఐఇఆర్ సీనియర్ విజిటింగ్ ప్రొఫెసర్ రేఖా జైన్, ఐఐఎం అహ్మదాబాద్ ప్రొఫెసర్లు విశ్వనాథ్ పింగళి, అంకుర్ సిన్హా దీన్ని తయారు చేశారు. మొబైల్ అప్లికేషన్ల చుట్టూ తిరిగే యాప్‌ల అభివృద్ధి, ఇన్-యాప్ కొనుగోళ్లు, సబ్‌స్క్రిప్షన్లు, ప్రకటనలు మొదలైన వాటి వ్యవస్థను యాప్ ఎకానమీగా నివేదిక వివరించింది. దీని ప్రకారం ప్రస్తుతం జిడిపి 3,820 బిలియన్ డాలర్లుగా ఉండగా యాప్ ఎకానమీ 145 బిలియన్ డాలర్లుగా ఉంది. జిడిపి 6,590 బిలియన్ డాలర్లకు చేరినప్పుడు ఇది 791.98 బిలియన్ డాలర్లకు చేరనుంది. జిడిపి వృద్ధి కన్నా నాలుగు రెట్లు అధికంగా యాప్ ఎకానమీ 32శాతం స్థాయిలో వృద్ధి చెందనుందని జైన్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్ యూజర్ల పెరుగుదల, ఎకానమీ వృద్ధి ఇందుకు దోహదపడగలదని వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14